ఫ్యాన్ గుర్తుకే
మన ఓటు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

13-5-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 103 పేజీలు: 8+8 వెల: 6.50

ఫ్యాన్ గుర్తుకే
మన ఓటు



13-5pg-I-2exHMNWJQEBPRCK.qxdO/P:13-5pg-I-2exHMNWJQEBPRCK.qxd 1/1/02 7:33 AM Page 1



# మేం నమ్ముతాం... నిన్నే జగన్!



## అవ్వాతాతల ఆత్మీయ మనవడు

ఒకటో తేదీనే ఇంటి దగ్గరే ఠంచనుగా
పింఛను ఇచ్చి మమ్మల్ని ఆదుకున్నాడు,
ఇక పైనా మా మనవడే మాకు దిక్కు

మేం నమ్ముతాం నిన్నే జగన్

## రైతన్నలకు అన్నీ తానై...

రైతు భరోసా ఇచ్చి, ఆర్బీకేలు పెట్టి, ధాన్యం కొనుగోలుతో
కష్టాలు లేకుండా చేసి, ఇన్‌పుట్ సబ్సిడీ,
ఉచిత పంట బీమా, పంట రుణాలు... ఇలా మాకేం
కావాలన్నా అన్నీ ఇచ్చి వ్యవసాయాన్ని పండగ చేశాడు.

మేం నమ్ముతాం నిన్నే జగన్

## మైనార్టీల హితైషి

మా మైనార్టీలకు వెన్నుగా దన్నుగా నిలిచి, షాదీతోఫా
అందించి మా బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపి, హజ్
యాత్రకు తోడ్పాటునిచ్చాడు. ముస్లిం రిజర్వేషన్ల రక్షణ
కోసం నడుం బిగించిన ఏకైక నేత మా జగన్..

మేం నమ్ముతాం నిన్నే జగన్

## విద్యార్థులకు ప్రియమైన మేనమామ

మా జగన్ మామయ్య విద్యాదీవెన, విద్యా కానుక, వసతి దీవెన, విదేశీ
విద్యాదీవెనలిచ్చి, నాడు-నేడుతో మా బడి బాగు చేసి, ఇంగ్లీషు మీడియం
చదువులు చెప్పించి, ట్యాబులిచ్చి, IFPలతో డిజిటల్ బోధన చేసి,
గోరుముద్దతో మా కడుపు నింపినాడు. ఇక పైనా మాకు అన్నీ ఇస్తాడు.

మేం నమ్ముతాం నిన్నే జగన్

## వాలంటీర్లతో పాలన విప్లవం

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా మమ్మల్ని
తీర్చిదిద్ది, ఉన్న ఊర్లో మా గౌరవాన్ని పెంచి,
మా ఊరి ప్రజలకు సేవచేసే భాగ్యం కల్పించిన
మా జగనన్న.

మేం నమ్ముతాం నిన్నే జగన్

## అక్కచెల్లెమ్మలకు సోదరుడిగా...

అక్కచెల్లెమ్మలను అక్కున చేర్చుకున్న సోదరుడై... అమ్మ ఒడి, ఆసరా,
చేయూత, ఈబీసీ నేస్తం, కాపునేస్తం, సున్నావడ్డీ, ఇళ్ల పట్టాలు, ఇళ్లు,
నామినేటెడ్ పదవుల్లో 50% ఇలా ఎన్నో ఇచ్చి మా కాళ్ల పై మేం
నిలబడేలా చేసిన మా అన్న జగనన్న

మేం నమ్ముతాం నిన్నే జగన్

## బీసీలకు వెన్నుగా...

తోకలు కత్తిరిస్తామన్న పెత్తందారుల పీచమణిచి, వెనకబడిన
కులాలకు దన్నుగా నిలిచి, అధికారంలో సగభాగమిచ్చి
సమాజంలో మమ్మల్ని తలెత్తుకు తిరిగేలా మార్చిన
మా ఆత్మబంధువు మా జగన్.

మేం నమ్ముతాం నిన్నే జగన్

## దళితులకు దన్నుగా...

మాకు ఉపముఖ్యమంత్రి పదవులిచ్చి, మా ఆత్మ
గౌరవాన్ని ఘనంగా నిలిపి, విజయవాడ నడిబొడ్డున
అంబేద్కర్ ఆశయాన్ని ఆకాశమెత్తు నిలబెట్టి,
మా జీవితాలను మార్చిన మా బిడ్డ జగన్.

మేం నమ్ముతాం నిన్నే జగన్

## యువతకు ఆశాదీపం

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నడూ జరగని విధంగా
59 నెలల కాలంలోనే ఏకంగా 2.31 లక్షల ప్రభుత్వ
ఉద్యోగాలిచ్చి మా ఆశలకు ఊపిరిలూదినోడు..
మా ఉపాధికి ఆశాదీపకుడైనోడు.. మా జగనన్న.

మేం నమ్ముతాం నిన్నే జగన్

## కులవృత్తులకు వెన్నెముకగా...

నేతన్నలకు అండగా, మత్స్యకారులకు భరోసాగా, నాయీ
బ్రాహ్మణులకు చేయూతగా, రజకులకు వెన్నుదన్నుగా; కుమ్మరి,
కంసాలి, వడ్డెర, వడ్రంగి, గీత కార్మికులు వంటి సకల వృత్తులు,
సమస్త కులాలకు పెద్దదిక్కుగా నిలిచాడు మా జగన్

మేం నమ్ముతాం నిన్నే జగన్

## సంస్కరణల సారథి... సామాన్యుల పెన్నిధి

# మన జగనన్నను గెలిపించుకుందాం...

# ఫ్యాను గుర్తుకే మన ఓటు

ADVT ISSUED BY YSR CONGRESS PARTY

NO.1712/ELEC. A/A2/2024-76

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
13-5-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 103 పేజీలు: 8+8 వెల: 6.50

సూర్యగ్రహంపై భారీ విస్ఫోటాలు.. 5లో
రోడ్డు ప్రమాదంలో నటి దుర్మరణం

శాసనసభ మరియు లోక్‌సభ ఎన్నికలు 2024
ప్రజాస్వామ్యపు పండుగ
ప్రియమైన ఓటరులారా..!
ఈ రోజు మీరు ఓటింగ్ లో పాల్గొంటున్నారు కదా?
మీ వేలిపై ఉన్న సిరా, మీకు గర్వకారణం!
ప్రజాస్వామ్యానికి మీరు ఇచ్చిన సహకారానికి గుర్తు.
ఓటు వేసి కోట్లాది మంది ఓటర్లలో చేరండి.. #ivoteforsure మరియు #inkwaliselfie
అనే హాష్ టాగ్స్ ను ఉపయోగించి మీ ఓటింగ్ సెల్ఫీని సోషల్ మీడియాలో పంచుకోండి..
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఎన్నికల పర్వం దేశానికి గర్వం
ఎన్నికల తేది : 13 మే, 2024
యాప్ ను డౌన్‌లోడ్ చేయడానికి QR కోడ్ ను స్కాన్ చేయండి
VOTE AP
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్



ఆదివారం చౌటుప్పల్ దగ్గర జాతీయ రహదారిపై పెద్దసంఖ్యలో బారులుతీరిన కార్లు

## హైదరాబాద్ నుంచి ఎపి ఓటర్లు భారీగా రాక

విజయవాడ జాతీయ రహదారిపై పెద్ద సంఖ్యలో బారులుతీరిన వాహనాలు

కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్‌లు

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త :** ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆ రాష్ట్ర ఓటర్లు స్వస్థలాలకు తరలివెళుతున్నారు. సోమవారం ఏపీలో అసెంబ్లీతో పాటు పార్లమెంటు ఎన్నికలు సైతం జరుగనున్నాయి. వరుసగా మూడు రోజులు సెలవులు కావడంతో హైదరాబాద్‌లో స్థిరపడిన అక్కడి ఓటర్లంతా బయల్దేరడంతో రోడ్లన్నీ రద్దీగామారాయి. ముఖ్యంగా విజయవాడ, విశాఖ పట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలకు వెళ్లిన ప్రయాణికులతో ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి, సాగర్ రింగు >>5

# ఓటుకు అంతా రెడీ

## అసెంబ్లీ, లోక్‌సభ సీట్లకు నేడే పోలింగ్

రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాలు

సమస్యాత్మక కేంద్రాల వద్ద భారీ భద్రత

మాచర్ల సహా 14 సెగ్మెంట్లలో నూరుశాతం వెబ్ కాస్టింగ్

24 లోక్‌సభ సీట్లకు 454 మంది, 175 అసెంబ్లీ సీట్లకు 2,387 మంది పోటీ, మొత్తం ఓటర్లు: 4.41 కోట్లు

**విజయవాడ, మే12,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో నాలుగవ విడత పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎపిలో లోక్‌సభ,అసెంబ్లీ ఎలక్షన్లు జరుగుతున్నాయి. 25 లోక్‌సభ,175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ నెల 13న పోలింగ్ జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ నిర్వహణకు ఎన్నికల కమీషన్ ఏర్పాట్లు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఈ ఎన్నికల్లో 4కోట్ల14లక్షల మందికిపైగా ఓటర్లు తమ హక్కును వినియోగించుకుంటున్నారు. ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు మొత్తం 46వేల389 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. సున్నిత, అతి సున్నిత ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారు. సోమవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు పోలింగ్ జరుగుతుంది.169 నియోజకవర్గాల్లో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు, అరకు,పాడేరు,రంపచోడవరం నియోజకవర్గాల్లో సాయంత్రం 4గంటల వరకు, పాలకొండ, కురుపాం,సాలూరరు నియోజకవర్గాల్లో సాయంత్రం 5గంటల పోలింగ్ నిర్వహిస్తాచు. ఇసి,నిర్ణీత సమయంలోపు క్యూలో ఉన్న వారందరికి ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 4కోట్ల 14లక్షల 1,887 మంది ఓటర్లు ఉన్నారు. 2కోట్లు 3లక్షల,39వేల 851 మంది పురుషులు,2 కోట్ల10లక్షల 58వేల 615 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వీరిలో థర్డ్ జెండర్ ఓటర్లు 3,421 మంది,సర్వీసు ఓటర్లు 68వేల185 మంది ఓటు హక్కు >>5



ఆదివారం విజయవాడలో పోలింగ్ సామాగ్రితో సిద్ధంగా ఉన్న ఎన్నికల సిబ్బంది

# 100% ఓటింగ్ లక్ష్యం

బందోబస్తు కోసం కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా బలగాలు రాక

ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు అంచనా

హింసాకాండ లేకుండా ముందస్తు ఏర్పాట్లు

పూర్తి స్థాయిలో వెబ్ కాస్టింగ్ అమలు: మీడియాతో సిఇఒ ఎంకె మీనా

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సోమవారం సార్వత్రిక ఎన్నికల పూర్తి ప్రశాంత వాతావరణం నిర్వహించే దిశలో ఏర్పాటుచేసామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలకు సంబంధించి పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు వివరించారు. అన్ని ప్రాంతాలకు సిబ్బందిని పంపించినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్లుకు వెళ్లే సిబ్బంది ముందుగా ఇవిఎంలను చెక్ చేసుకుంటున్నారని తెలిపారు. వీరికి అవసరమై స్టేషనరీ డిస్ట్రిబ్యూషన్ పాయింట్లులో ఇస్తామన్నారు. ఆదివారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడిన ముఖేష్ కుమార్ మీనా రాత్రి 7గంటల కల్లా పోలింగ్ సిబ్బంది ఆయా కేంద్రాలకు చేరుకుంటారని తెలిపారు. బందోబస్తు కోసం తమిళనాడు,కర్ణాటక నుంచి పోలీసు బలగాలతో పాటు కేంద్రబలగాలను రప్పించామన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితిని తెలుసుకునేలా ఏర్పాట్లు చేసామన్నారు.

ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ప్రత్యేక అప్లికేషన్లు తీసుకొచ్చామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఓటర్లను అడ్డుకుంటే చర్యలు తప్పవన్నారు. సీ-విజిల్‌లో వచ్చే ఫిర్యాదుల ద్వారా ప్రలోభాలకు అడ్డుకట్ట



వేసామన్నారు. అర్బన్‌ఓటర్లును పోలింగ్ కేంద్రాలకు రప్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. వంద శాతం పోల్ అయ్యేలా కృషి చేస్తున్నామన్నారు. పోల్ వయెలెన్స్ జరగకూడదని జిల్లాఎస్పీలకు వార్నింగ్ ఇచ్చామన్నారు. జీరో వయోలెన్స్, నో రీపోలింగ్ లక్ష్యంగా ఎన్నికల నిర్వహణ చేపడుతున్నామన్నారు. 74శాతం మేర పోలింగ్ స్టేషన్‌ల్లో వెబ్‌కామ్ పెట్టామన్నారు. ఓటింగ్ విధానం గురించి దుష్ప్రచారాలు చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామన్నారు. ఇతర సిరాద్వారా ఓటర్లు వేళ్లపై మార్కు చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

ఓటర్లు వేళ్లపై చెరగని సిరాతో మార్కు >>5

## నంద్యాల ఎస్పీ సహా ముగ్గురు పోలీసు అధికారులపై ఇసి చర్యలు

**విజయవాడ,మే12.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మరి కొద్దిగంటల్లో పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో నంద్యాల ఎస్పి సహా మరో ముగ్గురు పోలీసు అధికారులపై ఎలక్షన్ కమీషన్ చర్యలు తీసుకుంది. ఎన్నికల కోడ్ అమలు చేయడంలో విఫలమయ్యారంటూ నంద్యాల ఎస్పీ రఘు వీరారెడ్డిపై ఎన్నికల సంఘం అభియోగాలను మోపాలని ఆదేశించింది. ఆయనతో పాటు నంద్యాల రెండవ పట్టణ సిఐ రాజారెడ్డిపైనా చర్యలకు ఆదేశించింది. 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికి అనుమతి లేకుండా జనం పోగవ్వటం, సరిగా బందోబస్తు ఏర్పాట్లు చేయకపోవటంపై ఇసి ఆగ్రహం వ్యక్తం చేసింది. వీరందరిపైనా శాఖా పరమైన విచారణ జరుపవల్సిందిగా ఎన్నికల సంఘం డిజిపి హరీష్‌కుమార్ గుప్తాను ఆదేశించింది. ఇవాళ రాత్రి 7గంటల లోపు వారిపై చర్యలు తీసుకుని నివేదికను పంపాలని ఆదేశించారు.

చలనచిత్ర నటుడు అల్లు అర్జున్ నంద్యాల పర్యటనకు సంబంధించి ఎలాంటి అనుమతి తీసుకోలేదని తెలిపింది. ఆయన్ను చూసేందుకు భారీగా అభిమానుల గుమికూడారని. 144 సెక్షన్ అమలులో ఉన్నా జనాలకు నియంత్రించటంతో పోలీసులు విఫలయ్యాయరని ఇసి ఆగ్రహం వ్యక్తం చేసింది. అల్లు అర్జున్‌పై ఇప్పటికే కేసు నమోదైంది.



## ఐదుగురు సిఐలపై వేటు

తిరుపతి జిల్లానుంచి అనంతపురం రేంజ్‌కు బదలీ

అధికారపార్టీలో అంటకాగుతున్నారని ఆరోపణలు

**తిరుపతి,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసు శాఖలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాల్సి న కొందరు పోలీసు అధికారులు ఏకంగా ఒంటిపై ఖాకీదుస్తులు వేసుకున్నామని మరచి అధికార వైఎస్సార్సీ నేతల్లా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ గీత దాటుతున్నారని ఇప్పటికే ఎన్నికల కమిషన్ పోలీసుశాఖలో డిజిపి నుండి డిఐజిలను రాయలసీమ జిల్లాల్లో పలువురు ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలను ఎన్నికల విధులకు దూరంగా ఉంచిన విషయం విదితమే. ఇప్పుడు పోలింగ్‌కు ఒకరోజు ముందు తిరుపతి జిల్లాలో ఏకంగా ఐదుగురు సిఐలను వారివారి ప్రత్యామ్నాయ పోస్టింగ్‌ల నుండి కూడా తప్పించి దూరంగా బదిలీ చేయడం పోలీసుశాఖలోనే చర్చనీయాంశంగా మారింది. ఉన్న ఫళంగా ఐదుమంది సిఐలు తిరుపతి జిల్లావారే కావడం, వీరంతా తొలినుండి అధికార వైఎస్సార్సీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే తిరుమలలో 2019 నుండి 2024 వరకు 1టౌన్ సిఐగా బాధ్యతలు నిర్వహించిన పి.జగన్మోహన్‌రెడ్డిని ఎన్నికల కమిషన్ ఆదేశాలతో తిరుపతి పోలీసు జిల్లాలోనే డిటిసి సిఐగా నియమించారు. అలాగే వైఎస్సార్సీకి వంతపాడుతున్నారని శ్రీకాళహస్తి టౌన్ సిఐ అంజూయాదవ్‌ను పోలీసు జిల్లా కార్యాలయంకు బదిలీ చేశారు.

ఇంకా సిఐలు అమరనాథరెడ్డి, శ్రీనివాసులు, వినోద్‌కుమార్‌లు వీరంతా ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో అధికార వైఎస్సార్సీకి సర్వంతామై వ్యవహరిస్తున్నారని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సిఐలు వైఎస్సార్సీకి అనుకూలంగా మారి ఎన్నికల్లో ఓటర్లు ప్రభావితం చేస్తున్నారని ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదులతో ఎన్నికల కమిషన్ ఒకేసారి తిరుపతి జిల్లాలో ఉన్న ఐదుమంది సిఐలును అనంతపురం రేంజ్ డిఐజి కార్యాలయంలో రిపోర్టుచేయాలని ఆదేశించింది. అనంతపురం జిల్లాలోనే విధులు నిర్వర్తించాలని ఆదేశాలిచ్చింది. దీంతో ఇపుడు ఏకంగా వీరిని నమ్ముకున్న వైసిపి నేతలకు ముందు నుయ్యివెనుకగొయ్యిలా పరిస్థితి తయారైందని పోలీసుశాఖలోనే చర్చమొదలైంది.

## కూటమి వస్తే పది గ్యారంటీలు: కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మే 12:** కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పది గ్యారంటీలు అమలు చేస్తామని ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఆదివారంఢిల్లీలో ఆయన మాట్లాడుతూ ఉచిత కరెంట్ దేశవ్యాప్తంగా అమలుచేస్తామన్నారు. పొరుగు దాయాదిదేశం చైనా ఆక్రమించిన భారత సరిహద్దుప్రాంతానికి విముక్తి కలిగిస్తామని తెలిపారు. అయితే ఈ పది గ్యారంటీలపై ఇండియా కూటమిలోని తర భాగస్వామ్య పక్షాలతో తాను చర్చించలేదని ఈసందర్భంగా ఆయన స్పష్టంచేసారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ఈ గ్యారంటీలను పక్కాగా అమలుచేస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఇక తాను జైలునుంచి విడుదలకావడం ఆలస్యమైందని దీనితో పలు దశల పోలింగ్ జరిగిపోయిందని ఈసందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. ఢిల్లీ లిక్కర్‌స్కామ్ మనీలాండరిగ్‌కేసులో ఈ ఏడాది మార్చి 21వ తేదీన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఇడి అరెస్టుచేసింది. దీనితో నాటినుంచి ఆయన తీహార్‌జైలులోనే ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తనకు బెయిల్‌మంజూరు కావడంతో ఆయన విడుదలయ్యారు. జూన్ రెండవ తేదీ తిరిగి లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా విద్యుత్‌కోతలు లేకుండా నిరంతర విద్యుత్ అందిస్తామన్నారు. 200 యూనిట్లు వరకూ ఉచిత విద్యుత్, ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా మరింత మెరుగైన విద్యనందిస్తామని,ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలతో పాటు సౌకర్యాలు మరింతపెంచుతామని చైనా అధీనంలో ఉన్నభారత భూభాగానికి విముక్తి కల్పిస్తామని, అందుకోసం ఆర్మీకి పూర్తిస్వేఛ్ఛనిస్తామన్నారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన అగ్నివీర్ పథకం రద్దుచేస్తామన్నారు.

# కాయ్ రాజా.. కాయ్



కోడిపందాలను మించి ఎన్నికల బెట్టింగ్‌లు

పల్లెలకు సైతం పాకిన కొత్త 'జూదం'

మంత్రులు, ప్రధానమంత్రిపైనా భారీగా పందాలు

**హైదరాబాద్, మే 12,ప్రభాతవార్త :** లోక్‌సభ నాల్గవదశ ఎన్నికలు తెలుగు రాష్ట్రాలలో సోమవారం జరుగుతున్న నేపథ్యంలో బెట్టింగ్ జూదం పెద్ద ఎత్తున కొనసాగుతోన్నది. ఆంధ్రప్రదేశ్‌లో బెట్టింగ్ జూదం కోడి పందెలా నుంచి మొదలు కొని ఎన్నికలు ఇతర ప్రతి సందర్భంలో కొనసాగడం రివాజు. తెలంగాణలో కొత్తగా లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పల్లెలలోకి బెట్టింగ్ జూదం విస్తరిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ మిషన్ 14తో లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ ఎత్తుగడలు వ్యూహప్రతివ్యూహాలు అమలు చేస్తూ ప్రజలందరి దృష్టిని తనపై కేంద్రీకృతం చేసుకొనేందుకు విన్యాసాలు చేస్తున్నది. మరోవైపు ఉట్టికేగనమ్మ స్వర్గానికి ఏగుతుందా అన్నట్లు ఉన్న బిఆర్ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర్‌రావు నాకు 14 సీట్లు వస్తాయి నేనే ఢిల్లీకి రాజును నామానాగేశ్వరావు మంత్రి అంటూ ఊదరగొడుతున్నారు.

బిజెపి హైదరాబాద్‌లో ఎంఐఎంకు పోటీగా మహిళా అభ్యర్థిని బరిలోదింపి తెలంగాణ వ్యాప్తంగా మోడీ, అమిత్‌షా,జెపి నడ్డాలు వచ్చి ప్రచారం చేయడంతో త్రిముఖపోటీ వాతావర్ణం తెలంగాణ లోని 16 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఏర్పడింది. హైదరాబాద్‌లో ఏఐఎంఐఎం సిట్టింగ్ ఎంపి అసదుద్దీన్ ఓవైసి, బిజెపి అభ్యర్థి మాధవి లత మధ్య ముఖాముఖి పోటీ జరుగుతోన్నది. దీనితో పోలింగ్ కొనసాగడం కంటే ముందే రాజకీయాలపై పందెంరాయుళ్లు పెద్ద ఎత్తున వేలు లక్షలలతో పందెం కాస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పోలింగ్‌డ్యూటీ పడని కేంద్ర, రాష్ట్రప్రభుత్వఉద్యోగులు శని,ఆది, సోమ >>5

## నేడు విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు ఎన్నికల ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వే, మే 12 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సహా ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభల ఎన్నికల నేపథ్యంలో, తమ తమ సొంత ప్రాంతాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకునే నిమిత్తం రాష్ట్రానికి విచ్చేసిన ప్రజల సౌకర్యార్థం రైల్వే శాఖ విశాఖపట్నం-సికింద్రాబాద్‌ల మధ్య ఎన్నికల ప్రత్యేక సూపర్ ఫాస్ట్ రైలు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07098 సూపర్ ఫాస్ట్ ప్రత్యేకరైలు నేడు (13న సోమవారం) సాయంత్రం 7:50 గంటలకు విశాఖనుంచి బయల్దేరి, మంగళ వారం ఉదయం 8:15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు నల్గొండ, మిర్యాల గూడ, సత్తెనపల్లి, గుటూరు, క్రిష్ణకెనాల్, విజయ వాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం,యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, స్టేషన్‌లలో నిలుస్తాయి.

వార్త

అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యం కాదు.

- ఆస్కార్‌వైల్డ్

# ఎన్నికల్లో పెద్దన్న జోక్యం?

దేశంలో జరుగుతున్న ఏడు విడతల సార్వత్రిక ఎన్నికలపై ఇప్పుడు ప్రపంచదేశాలన్నీ ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నాయి. ప్రస్తుతప్రధాని నరేంద్రమోడీ మరోసారి పాలన పగ్గాలు చేపడతారా అన్న అంశానికి సంబంధించే కొన్ని దేశాలు ఎంతో ఉత్కంఠతతో ఎన్నికలను గమనిస్తున్నాయి. ప్రపంచంలోని 14 దేశాలకు సంబంధించిన ప్రతినిధి బృందం భారత్‌లోని వివిధప్రాంతాలను కూడా పర్యటించి ఎన్నికల సరళిని పరిశీలించింది. ప్రజాస్వామ్య వ్యవస్థకు పుట్టినిల్లుగా ఉన్న భారత్‌లాంటి అతిపెద్ద దేశంలో 96 కోట్లమందికి పైగా ప్రజలు తమకు నచ్చినవారిని ఎన్నుకునేందుకు పోలింగ్‌లో పాల్గొంటున్నారు. దేశం మొత్తం ఎన్నికల కోలాహలంలో మునిగి ఉంటే ఇప్పుడు మరొక వార్త ఓటర్లను కలవరపాటుకు గురిచేసింది. భారత్ ఎన్ని కల్లో అమెరికా జోక్యం చేసుకుంటున్నదన్న రష్యా గూఢచార సంస్థ చేసిన ఆరోపణలు భారత్‌లో వెల్లువలా వ్యాపించాయి. వాస్తవానికి మన పొరుగుదేశం పాకిస్థాన్‌లో జరిగిన ఎన్నికల్లో కూడా అమెరికా జోక్యం ఉందని, తన పదవీచ్యుతి వెనుక పాశ్చాత్య దేశాల ప్రభావం ఉందని అమెరికా ప్రభుత్వ పరోక్ష మద్దతు వల్లనే పదవీచ్యుతి జరిగిందని అప్పటి ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ చేసిన ఆరోపణలు ఇప్పటికీ గుర్తుండే ఉంటాయి. మన అంతర్గత వ్యవహారాలు, ఎన్నికల్లో అమెరికా దురుద్దేశ్యంతో జోక్యం చేసుకుంటున్నదని రష్యా సంచలన ఆరోపణలుచేసింది. ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూను అమెరికాలో చంపేందుకు భారతీయ పౌరులు కుట్రలు పన్నారని అమెరికా ఆరోపణలు చేసిందేకానీ నమ్మదగిన సాక్ష్యాలను వెల్లడించలేకపోయిందని కూడా రష్యా చేసిన ఆరోపణలు ఇప్పుడు భారత్ ఎన్నికలను ప్రభావితం చేస్తాయన్న భావన వ్యక్తంఅవుతోంది. ఇప్పటికే సగానికి పైగా నియోజకవర్గాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. మిగిలి ఉన్న నియోజకవర్గాల్లో కూడా విడతల వారీగా జూన్ రెండో తేదీతో ఎన్నికలు పూర్తవుతాయి. ఈ ఎన్నికల్లో అమెరికా జోక్యం ఉందంటే ఎలా ఉంటుంది? ఎవరిని ఎన్నుకోవాలి? ఏ పార్టీకి ఎక్కువ నిధులు సమకూరుస్తుంది? ఎవరికైనా పరోక్ష మద్దతు ఇస్తున్నదా? లేక విపక్ష కూటమి ఎన్నిక కాకుండా తాను భారత్ ఎన్నికలను ప్రభావితం చేస్తుందా అన్నదే ఇప్పుడు సర్వత్రా జరుగుతున్న చర్చ. రష్యా, సౌదీ అరేబియా తరహా పాలనా విధానాలను దేశంలో అమలు చేయాలని మోడీ సర్కారు యోచన చేస్తోందని అమెరికా నివేదిక వెల్లడించిందని, రష్యా విదేశాంగ ప్రతినిధి బహిరంగంగానే వ్యాఖ్యలు చేసింది. భారత్‌తో సత్సంబంధాలు కోరుకుంటూనే అప్పుడప్పుడూ తన పెద్దన్న వైఖరిని అగ్రరాజ్యం వీడలేకపోతోంది. రష్యాచేస్తున్న ఆరోపణలను పరిగణనలోనికి తీసుకుంటే పొరుగుననే ఉన్న పాకిస్థాన్, అటుగా ఉన్న చైనా దేశాల జోక్యం ఉంటుందన్న అనుమానాలు కూడా పెరుగుతున్నాయి. దౌత్యపరంగాను, ఆర్థికవాణిజ్య సంబంధాలపరంగా సజావుగానే సాగుతున్నా ఈ దేశాలు భారత్ ఎన్నికలను ప్రభావితం చేయాలన్న కుట్రలుచేస్తూనేఉంటాయన్నది జగమెరిగిన సత్యం.ఇప్పుడు కొత్తగా తనకు బద్ధ విరోధి అయిన అమెరికా భారత్‌ఎన్నికల్లో జోక్యంచేసుకుంటున్నదని రష్యా చేసిన ఆరోపణలు పరిగణనలోనికి తీసుకోవాల్సిన అవసరంకూడా ఎంతోఉంది. నిజానికి బైడెన్ పాలన ప్రారంభం నుంచి భారత్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తోంది. డెమొక్రాట్లపరంగా భారత్ అంటే ప్రేమాభిమానాలతోనే ఉన్నారు. అయితే దౌత్యపరంగాను, రాజకీయంగా మాత్రంచూస్తే అమెరికా ఒక్కోసారి భారత్‌ను ఇరుకునపెట్టాలనే చూస్తోంది.వాటిలో ముఖ్యంగా ఇటీవల గురుపత్వంత్‌సింగ్ పన్నూను అంతం చేసేందుకు భారత నిఘాసంస్థ రా అధికారి మరోభారతీయుడితో కలిసి కుట్రలు చేసారని ఆరోపించింది. అయితే అందుకు నిర్దిష్టమైన ఆధారాలను మాత్రం వెల్లడించలేకపోయింది. భారత దేశ చరిత్ర,రాజకీయ పుట్టుపూర్వోత్తరాలపై అమెరికాకు ఎంత మాత్రం అవగాహన లేదనే చెప్పాలి. అందుకే తరచూ భారత్‌లో మతస్వేచ్ఛపై ఆరోపణలు గుప్పిస్తుంటుంది. అప్పట్లో బరాక్ ఒబామానుంచి, ట్రంప్ ఇప్పుడు బైడెన్ యంత్రాంగంకూడా మతస్వేచ్ఛపై అప్పుడప్పుడూ విమర్శలు చేస్తుండటం మనంచూస్తూనే ఉన్నాం.ఇప్పటికే విపక్ష కూటమి భారత్‌లో మతపరమైన రాజ్యంఏర్పాటుకుబిజెపి కృషిచేస్తోందని,అందుకోసమే మతస్వేచ్ఛను అణగ దొక్కుతోందని ఆరోపణలు చేస్తున్నసంగతి తెలిసిందే. అందుకు తగినట్లుగానే తరచూఅగ్రరాజ్యం చేస్తున్నఈ ఆరోపణలు ఇప్పుడు ఎన్నికల్లో కీలక అంశంగా మారుతున్నాయి.మత స్వేచ్ఛతోపాటు తరచూ మానవహక్కుల ఉల్లంఘనఅంశాలు కూడా ప్రస్తావనకు తెస్తుంది.తమ దేశంలో నల్ల జాతీయులపై కొనసాగుతున్న వివక్షను కట్టడిచేయలేని అగ్ర రాజ్యం పొరుగుదేశాల మానవహక్కుల గురించి ప్రస్తావించడం విచిత్రంగా ఉంది. నిజానికి తమకు కొరకరాని కొయ్యగా ఉన్న దేశాల్లో అమెరికా చిచ్చుపెడుతుందన్నది కొట్టిపారేయలేం.తమకు అనుకూలంగా అణిగిమణిగిఉండే పాలక ప్రభుత్వాలను తీసుకువచ్చేందుకు నిధులు,విధులు బలగాలను సైతం అమెరికా అందచేస్తుంది.అయితేభారత్ పరంగా అమెరికా అంతటి సాహసానికి ఒడిగట్టలేదు. సరికదా భారత్‌సైతం అందుకుసమేమిరా అంగీకరించదు. దేశ సార్వభౌమత్వం,అంతర్గత వ్యవహారాల్లో విదేశీశక్తులజోక్యాన్ని మోడీప్రభుత్వం ముందునుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తూనే వచ్చింది.అలాంటిది ఎన్నికల్లో జోక్యం చేసుకుంటే ఇప్పుడు ఎన్డీయేకూటమి అధికారంలోకి వచ్చేవిధంగాఅమెరికా జోక్యంఉందా? పన్నూ సంఘటనను సాకుగా తీసుకుని భారత్‌పై ఆధిపత్యధోరణి ప్రదర్శించేందుకుఈతరహా ప్రయత్నాలకు ఒడిగడుతుందా అన్నది అంతుబట్టనిప్రశ్న.

నీ శత్రువు కన్నా, నీ నిర్లక్ష్యమే నీకు ఎక్కువగా కీడు చేస్తుంది.



బెర్నార్డ్ షా

మనం స్వీకరించే ఆనందం కన్నా మరొకరికి ఆనందం పంచడం వల్ల మనకు మరింత ఆనందం లభిస్తుంది.



షేక్స్పియర్

## ప్రజావాక్కు



### పెరుగుతున్న వైద్యం ఖర్చులు

దేశంలో నానాటికీ పెరుగుతున్న వైద్యం ఖర్చులపట్ల సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ వైద్యం పేరిట జరిగే వ్యాపారానికి కళ్లెం వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది.ఈనేపథ్యంలో ఆస్పత్రి ఫీజులు అందుబాటులో ఉండే విధంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిందిగా సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం శుభపరిణామం. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకంలో పేర్కొన్న ప్రామాణిక ఫీజులను అమలు చేసేందుకు తగు నియమ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం 14యేళ్ల క్రితం రూపొందించింది. వివిధ వైద్య చికిత్సలు, పద్ధతులు, ప్రక్రియలకు నిర్దిష్ట ఫీజులను నిర్ధారించాలని, ఫీజులను నిర్ణయించే ముందు ప్రజల జీవన ప్రమాణాలను, ఇతర స్థితిగతులను దృష్టిలో ఉంచుకోవాలని కేంద్రం అప్పట్లో ఈ నిబంధనలను రూపొందించడం జరిగింది. అయితే దేశంలోని కార్పొరేట్ ఆస్పత్రులేవీ ఈ నిబంధనలను పాటించడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వైద్యులపై దాడి

గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైద్యంలో నాణ్యత ఉన్న కె.జి.హెచ్ విశాఖపట్నంలో జరిగిన వైద్యులపై దాడి అనంతరం ప్రభుత్వంపోలీసుల నిరంతర రక్షణకు శాశ్వత క్యాంప్‌ను ఏర్పాటు చేస్తూ వైద్యులపై భౌతిక దాడికి చట్టపరంగా జరిగే పర్యవసానాలను హెచ్చరిస్తూ వివిధ శాఖలలో నోటీసునీ ఏర్పరిచారు. ఆర్.ఎం.ఓ నిఘాను పెంచారు. దీనిని ఎప్పటికీ కొనసాగించాలి.

-బొల్లోజు మేఘనాథామ్, విశాఖపట్నం

### రాష్ట్రాలపై ఆంక్షలు సరికాదు

రాష్ట్రాలపైనఆంక్షలు పెట్టడంవల్లనే పశ్చిమబెంగాల్, కర్ణాటక, కేరళ,ఢిల్లీ లాంటిరాష్ట్రాలతో ఒక తగవులాట లాంటి పరిస్థితి గోచరించింది. ఇది రాష్ట్రాలు, కేంద్రం మధ్య ఒక గందరగోళ పరిస్థితి ఫామ్ అయ్యేలా చేస్తుంది. కేంద్రం తెచ్చిన విద్యుత్ సంస్కరణలతో చేరితో రుణసదుపాయం 0.5 శాతం పెంచుతామనడం రాష్ట్రాల గొంతుకపైన కత్తి వేలాడదీయడమే. అంత మాత్రమే కాదు రాష్ట్రాల మధ్య నది సమస్యలు తీర్చవలసిన ప్రభుత్వం అసలు నదులు అన్నితమఆధీనంలోకితీసుకుంటామనిచెప్పడం విడ్డూరం.

-భారత అవినాష్, జనగామ

### తగు చర్యలు తీసుకోవాలి

పురాణాల్లో సతీ అనసూయ, సావిత్రి సక్కుబాయి, సమాజంలో సరోజినీదేవి, ఇందిరాగాంధీ వంటి వారెందరో జాతికి దిశానిర్దేశం చేసిన మహిళామణులు.అటువంటి మహోన్నతులు పుట్టిన నేలపై రాజకీయాల్లో, ఉద్యోగాల్లో, బస్సుల్లో ప్రభుత్వాలు వీరికి ప్రత్యేక స్థానాలు ఏర్పరిచాయి. ఇటీవల టెలివిజన్లో ప్రచారం అవుతున్న సీరియల్స్‌లో సంఘవిద్రోహశక్తులుగా, కుటుంబాలను విచ్ఛిన్నం, అరాచకాలకు మూల బిందువులుగా చూపడంఎంతవరకు సబబు?భావితరాలకు ఏవిధమైన సందేశం ఇస్తున్నామో తీసే నిర్మాతలు, ప్రసారం చేసే ఛానళ్లు, ప్రాయోజిత సంస్థలు, పునరాలోచించుకోవాలి. ఇప్పటికే అనేక మందిమహిళలు,అత్తమామలు,ఆడపడుచులపై పోలీసు స్టేషన్, న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న సంఘటనలు కోకొల్లలు.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### అనుమతిలేని లేఅవుట్లు

రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల పరిధిలో అనుమతిలేని లేఅవుట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. రియల్‌ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతున్న ప్రాంతాల్లో లే అవుట్లు లెక్కకు మిక్కిలి ఏర్పాటు చేస్తున్నారు. డిటిసిపి అనుమతికి చేసుకున్న దరఖాస్తును చూపుతూ ప్లాట్ల విక్రయాలు చేపడుతున్నారు అనే విమర్శలు వస్తూ ఉన్నాయి. అనుమతి లేకుండా ప్లాట్లు విక్రయిస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించకపోయినా చిన్న చిన్న కుంటలు, గ్రామాలను కలిపే బాటలను ఆక్రమిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తూ ఉన్నాయి. అనేక జిల్లాల్లో వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో దాదాపు వేల ఎకరాల్లో లే అవుట్లు ఏర్పాటుచేశారు. వీటిలో అనుమతి లేనివే అధికంగా ఉన్నాయని చెబుతూ ఉన్నారు. ప్రభుత్వం ఈ అనుమతులు లేని వెంచర్ల మీద చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఇవిఎంల తనిఖీ అవసరం

ఓటు వేయడం పౌరుల కనీసకర్తవ్యం అంటూ ప్రకటనల జోరుతో ఎన్నికల కమిషన్ ఊదరగొట్టడం చెప్పుకోవడానికి బాగానే ఉంది. యాంత్రిక లోపాల వలన ఇవిఎంలలో కొన్ని పనిచేయక పోవడం, ఒక గుర్తుకుఓటు వేస్తే రశీదుయం త్రంలో మరొక గుర్తు ప్రత్యక్షం కావడం, దీంతో పోలింగ్ ఆలస్యం కావడం ఓట్లు గల్లంతు జరగడం కోకొల్లలు. ఓటర్లకు ఇబ్బంది కలిగించకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దే.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# గెలుపు ఎవరికైనా అంత తేలికేం కాదు!

**తెలంగాణతోపాటు ఎన్డీయేలో చేరిన టిడిపి, జనసేన కూటమి ఎపిలో పాగా వేయాలనే గట్టిపట్టును ప్రదర్శిస్తున్న ఈ తరుణంలో భారతదేశంలో ఎన్నికలు రసవత్తరంగా మారాయి. జూన్ 4 భారత దేశపు రాజకీయ భవితవ్యం తేలబోతున్నది. బలహీనంగా మొదట్లో కనపడ్డ ఇండియా కూటమి సమస్థాయిలో పోరాడుతున్నదా అన్న అనుమానాన్ని ఇప్పటివరకూ జరిగిన ఎన్నికలలో రాజకీయ పండితులకు కలిగిస్తున్న మాట నిజం. హ్యాట్రిక్ మోడీ తప్పక సాధిస్తాడని, అవి 300 లేక 400లా లేక గెలుపు సాధించే సీట్లతో ప్రధానమంత్రిగా మరోసారి భారత దేశాన్ని ఏలబోతున్నారని ఇప్పటి పరిస్థితులలో చెప్పే అవకాశమే ఎక్కువగా ఉంది. క్రికెట్‌లోనూ, రాజకీయాలలోనూ ఊహలకందని ఫలితాలు రావటం సహజమే కదా!**



రావులపాటి సీతారాంరావు

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రెండు,మూడు అంశాలు ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆ విషయాల చర్చ ఎంతవరకు సమంజసం అన్నది ప్రక్కన పెడితే, రాజకీయ పార్టీలు, తెగేదాకా ప్రజలను ఎన్నికల సందర్భంగా తమవైపు తిప్పుకోటానికి సమస్యలను లాగుతాయన్నది స్పష్ట పర్చడానికి ఈ విషయాల ప్రస్తావన చేయాల్సి వస్తున్నది. రాహుల్‌గాంధీ, రాయ్‌బారెలీ నియోజకవర్గంలోపోటీకి దిగటాన్ని కొన్ని మీడియా సంస్థలూ,కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే తప్పుపట్టడానికి శతవిధాలా ప్రయత్నించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లో కొన్ని దశాబ్దాల వరకూ కాంగ్రెస్ పార్టీ ఎదురులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించి, బలమైన నెహ్రూ, ఇందిరాగాంధీ సంతతి వారు క్రమేపీ కనుమరుగవటంతో ఈ మధ్యకాలంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పార్టీపరంగా పేలవమైన ప్రదర్శన ఇచ్చింది. అయితే కొన్ని ప్రతిపక్షాలు ఇండియా కూటమిగా ఏర్పడి 2024 ఎన్నికలలో బిజెపినీ, ఎన్డీయేను ఎదుర్కోటానికి దీటుగా పోరాడటానికి సిద్ధమవటంతో, విమర్శల బాణాలకు ఎన్డీయే పదునుపెట్టి కాంగ్రెసు నాయకులను మానసికంగా ఇరుకునపెట్టే ప్రయత్నంలో పడింది. రాహుల్ గాంధీ ఓడిపోయిన అమేథీని ఈసారి పోటీచేయడానికి ఎందుకు ఎన్నుకోలేదు?అని అడగటం స్మృతిఇరానీ, గెలిచిన అభ్యర్థి, కేంద్రమంత్రి తనను చూసి ఎన్నికల గోదాలో అక్కడ నిలబడకుండా రాయ్‌బరేలీ పారిపోయాడని ఎద్దేవా మీడియా సాక్షిగా చేయడం కరెక్టుకాదేమో! గుజరాత్‌లో పోటీ చేయకుండా అయోధ్యలో మోడీ కంటెస్టు చేయటాన్ని ఏదో కారణంగా చెప్పి ప్రతిపక్షాలు విమర్శించిన జాడలేదే? కేరళ రాష్ట్రంలో తనకు అనుకూలమైన స్థానాన్ని ఎన్నుకొని రాహుల్ పోటీ చేస్తున్నారని, అమేథీలో ఓడిపోయిన తర్వాత రాయ్‌బరేలీలో సోనియా గాంధీ వరుస విజయాల కారణంగా దాన్ని ఎంపిక చేసుకొని పోటీకి, అదీ వయనాడ్‌లో ఎన్నిక తతంగం ముగిసిన తర్వాత దిగుతున్నారని బలహీనమైన విమర్శలు సంధించడం, అధికార పార్టీ స్థాయికి తగదేమో! ప్రజాస్వామ్యంలో లోక్‌సభ అభ్యర్థిగా ఈ సువిశాలమైన దేశంలో ఎవరైనా, ఎన్నికల నియమావళి ప్రకారం అర్హత వుంటే ఎక్కడి నుంచైనా పోటీకి దిగవచ్చు. రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక దిగుతే బాగుండేదని ఉచిత సలహాలు ఎవరిచ్చినా, ఎబ్బెట్టుగానే ఉంటుంది. ఇంకా నయం రాహుల్ కాకుండా ఈ రెండు స్థానాల్లో ప్రియాంకాగాంధీ, ఆమె భర్త (నిజానికి అతడు పోటీకి దిగుతానన్న కోరికను బహిర్గతం చేశాడు కూడా) రాబర్ట్ వాద్రా పోటీకి దిగుతే బాగుండేదని కొందరు అభిప్రాయపడటం కూడా అసమంజసమే! రాబర్ట్ వాద్రాకు టికెట్ ఇవ్వకపోవటాన్ని కాంగ్రెస్ పార్టీ దూరదృష్టితో రాజకీయంగా తీసుకున్న నిర్ణయంగా భావించాలి. అదేవిధంగా ప్రియాంకా గాంధీ స్టార్ కాంపెయనర్‌గా కాంగ్రెసు పార్టీకి ఉండటం కోసం పోటీలో లేదని కాంగ్రెసు వారు చెప్పటాన్ని ఎవరూ తప్పుపట్టాల్సిన అవసరం లేదు. హిందీ బెల్ట్ నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తేనే ఏదో తెలియని అర్హత వస్తుందని భావించడం కూడా హేతుబద్ధంగా లేదు. రాహుల్ గాంధీ రాజకీయాలను అమితంగా ఇష్టపడుతూ పోటీలో ఉంటున్నారని, కాంగ్రెస్ వారు కూడా ఆయన రాజకీయాల్లోకి వచ్చిన రోజుల్లో చెప్పలేకపోయారు. మొదటి నుంచీ ఇష్టంలేని పెళ్లికొడుకుగా విమర్శించబడ్డ రాహుల్ క్రమేపీ రాజకీయాలను సొంతం చేసుకుంటూ మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలనే కాంక్షను పెంచుకుంటూ ఈ మధ్యకాలంలో ముఖ్యంగా 2024 ఎన్నికల సందర్భంగా ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఎవరు ఏ కారణం వెతికినా, కాంగ్రెసు పార్టీ వారసత్వ నాయకత్వాన్ని వదులుకొని, బలమైన నాయకుడైన మోడీని ఎదుర్కొనటానికి



సిద్ధంగా లేదు.రాజీవ్ దుర్మరణం పాలైనప్పుడు కొందరు అనుభవజ్ఞులైన నాయకులు పివి,ప్రణబ్‌ముఖర్జీ లాంటివారు పార్టీకి అందుబాటులో ఉన్నారు. పివిని రాజీవ్‌కు రాజకీయ వారసుడిగా కాంగ్రెసు నిలబెట్టి అయిదేళ్లపాటు మైనార్టీ గవర్నమెంటును నడిపి పివి దక్షతవల్ల భారతదేశాన్ని ఆర్థిక ఒడిదుడుకులలోంచి బయటకులాగిన మాట ప్రతిపక్షాలు ముఖ్యంగా బజెపి ఒప్పుకోవటం వల్లనే పివిని 'భారతరత్న'తో ఈ మధ్యనే సత్కరించడం జరిగింది. కొన్ని సంవత్సరాలు దేవెగౌడ, గుజ్రాల్ లాంటి వారు నామమాత్రంగా ప్రధానమంత్రులుగా ఉన్నారు. బిజెపి నుంచి వాజ్‌పేయి ప్రధానమంత్రిగా 2004వరకు కొన్ని సంవత్సరాలు చెప్పుకోదగ్గ పాలనను అందించటమేకాకుండా అన్ని రాజకీయ పార్టీలను సమదృష్టితో పారదర్శకంగా పాలన సాగించి మంచి పేరుతో పదవిని ఎన్నికలలో బిజెపి ఓడిన తర్వాత కోల్పోయారు. 2004 నుంచి సోనియాగాంధీ నేతృత్వంలో 2004వరకు మన్మోహన్‌సింగ్ ప్రధాన మంత్రిగా కేంద్రంలో కాంగ్రెసు పాలన సాగించింది. అటు తర్వాత మోడీ ప్రధాన మంత్రిగా గణనీయంగాపేరును సంపాదించుకోవటమే కాకుండా ప్రతిపక్షాల పట్ల సాంప్రదాయ పద్ధతులను వదిలేసి తనదైన శైలితో వ్యతిరేకించే పార్టీలను సామదానభేద దండోపాయాలతో విభజించి మంచిపట్టును అధికార యంత్రాంగంపై, పార్టీపై సాధించటమే కాకుండా సిబిఐ,ఇడి లాంటి సంస్థలను సమయానుకూలంగా అవినీతి నిర్మూలన పేరుతో వినియోగించుకున్నారనే ప్రతిపక్షాల విమర్శలను కూడా ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో హిందీ రాష్ట్రాలలో దక్షిణాది పట్టు సడలుతున్నదా, అన్న శంకతో అయోధ్యలోని బాలరాముని దేవాలయ ప్రతిష్టాపనతోపాటు ప్రతిపక్షాలలోని బలమైన నాయకులను కటకటాల వెనుక అనేక కేసుల ద్వారా ఉంచటంలో పైచేయి సాధించారు. అంతేగాదు 400 సీట్లకుపైగా ఎన్డీయే లోక్‌సభ ఎన్నికలలో సాధిస్తుందనే నినాదంతో బిజెపీనీ స్నేహపక్షాలను ఉత్సాహపరుస్తూ సానుకూలవైఖరిని ప్రజలలో,ఓటర్లలో కలిగించుకోగలిగారు.వచ్చే ప్రభుత్వం బిజెపి సారథ్యంలోనే ఉంటుందనే విషయంలో ఎవరికీ అనుమానం లేదుకానీ కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ఆశ్చర్యకరంగా కాంగ్రెసు ప్రభుత్వాలు అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏర్పడటం క్రమేపీ రాహుల్‌గాంధీ పార్టీపై పట్టు సాధిస్తున్నారనే వార్తలతోపాటు మమతాబెనర్జీ, కమ్యూనిస్టు నాయకులు స్టాలిన్,లాలూప్రసాద్ లాంటి వారి చేయూతతో బిజెపిని గట్టిగా సార్వత్రిక ఎన్నికలలో ఎదురించడానికి సిద్ధమయ్యారనే ప్రచారం వల్ల కాస్త కలవరపాటు ప్రస్తుత అధికార పార్టీకి కలిగిన మాట వాస్తవం. అందుకనే రాహుల్‌గాంధీని చిన్నచూపు చూసేప్రయత్నంలో పడిందేమో అన్న అనుమానం విశ్లేషకులలో బలపడుతున్నది. ఏదిఏమైతేనేం ప్రతిపక్ష కూటమి, బిజెపి గెలవటం అంత తేలిక కాదు అన్న అభిప్రాయాన్ని కలిగించటం ప్రజాస్వామ్యంలో ఆహ్వానించదగ్గ పరిణామమే. మొత్తానికి 2024 సార్వత్రిక ఎన్నికలు జూన్ 1న సమాప్తమవుతాయి. జూన్ 4 నాడు గెలిచేవారి,ఓడేవారి భవితవ్యం బయటపడుతుంది. అంచెలంచెలుగా జరుగుతున్న ఈఎన్నికల ఓటింగ్‌శాతం 2019తో పోల్చుకుంటేతగ్గింది.బహుశా తీవ్రమైన ఎండలప్రభావం వల్లనో లేక, ఉత్సాహలేమి (ఓటర్లలో)వల్లన ఓటర్లు అనుకున్నట్లు ఓటింగ్ హక్కును హెచ్చుగా వినియోగించుకున్నట్లు లేదు.అయితే బిజెపికి రేవంత్‌రెడ్డి బలంగా జనబాహుళ్యంలోకి తీసుకొనిపోయిన రిజర్వేషన్ల అంశం తీవ్రమైన సమస్యగా మారినమాట నిజం. మూడవసారి బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ, ఒబిసి రిజర్వేషన్లు రద్దుచేస్తారన్న కాంగ్రెసు వాదన బలాన్ని క్రమంగా దేశమంతటా పుంజుకొనే విధంగా ఎన్నికలలో అదే ప్రాథమిక విమర్శగా విపక్షాలు ముఖ్యంగా కాంగ్రెసు వినియోగించుకోవటం జరుగుతున్నది. రేవంత్‌రెడ్డి తెలంగాణలో ఎక్కువసీట్లు లోక్‌సభ ఎన్నికలలో గెలిచేందుకు గట్టి పోరాటాన్నే చేస్తున్నారు. కెసిఆర్ కూడా తనవంతు ప్రయత్నాలలో వెనకడుగు వేయడం లేదు. తెలంగాణలో బిజెపి ఈసారి ఎక్కువసీట్లు సాధించాలనే మోడీని అమిత్‌షాతో పాటు రాజకీయ యుద్ధవీరులను ఎంతో మందిని రంగంలోకి దింపింది. తెలంగాణతోపాటు ఎన్డీయేలో చేరిన టిడిపి, జనసేన కూటమి ఎపిలో పాగా వేయాలనే గట్టిపట్టును ప్రదర్శిస్తున్న ఈ తరుణంలో భారతదేశంలో ఎన్నికలు రసవత్తరంగా మారాయి.జూన్ 4 భారతదేశపు రాజకీయ భవితవ్యం తేలబోతున్నది. బలహీనంగా మొదట్లో కనపడ్డ ఇండియా కూటమి సమస్థాయిలో పోరాడుతున్నదా అన్న అనుమానాన్ని ఇప్పటివరకూ జరిగిన ఎన్నికలలో రాజకీయ పండితులకు కలిగిస్తున్న మాట నిజం.హ్యాట్రిక్ మోడీ తప్పక సాధిస్తాడని, అవి 300 లేక 400లా లేక గెలుపు సాధించే సీట్లతో ప్రధానమంత్రిగా మరోసారి భారత దేశాన్ని ఏలబోతున్నారని ఇప్పటి పరిస్థితులలో చెప్పే అవకాశమే ఎక్కువగా ఉంది. క్రికెట్‌లోనూ, రాజకీయాలలోనూ ఊహలకందని ఫలితాలు రావటం సహజమే కదా!●

# వృద్ధాశ్రమాలు పెరగడానికి కారకులెవరు?

మోటె చిరంజీవి

వృద్ధాశ్రమాలు పెరగడానికి కారణం కొంత మంది తల్లిదండ్రులు తమ ముసలి తల్లిదండ్రులకు సేవ చేయడం ఇష్టం లేక కొంతమంది, మరికొందరు సమయం సరిపోక, వృద్ధ తల్లిదండ్రులను ఆశ్రమాలలో చేరుస్తున్నారు. అక్కడ చెల్లింపుల ఆధారంగా సేవకులు పేషెంట్లను చూసుకుంటారు. వృద్ధాశ్రమాల సంఖ్య పెరగడానికి మొదటి ప్రధాన కారణం మారుతున్న ప్రజల జీవనశైలి. పూర్వం కుటుంబాలు ఉమ్మడి కుటుంబాలుగా ఉండేవి. అక్కడ పెద్దలను గౌరవించేవారు. వారి పిల్లలు, మనుమలు చూసుకునేవారు. పిల్లలు మంచి ఉద్యోగవకాశాల కోసం తల్లిదండ్రులకు దూరమవుతారు.దీంతో వృద్ధులు ఒంటరిగా నిర్లక్ష్యానికి గురవుతున్నారు. దీనికి తోడు చాలా మంది యువతీయువకులు ఉద్యోగాల కోసం తల్లిదండ్రులను ఒంటరిగా వదిలేసి విదేశాలకు వలస వెళ్లవలసి వస్తున్న పరిస్థితి.దీని ఫలితంగా వృద్ధులకు సంరక్షణ లభించే నర్సింగ్ హోమ్‌లు పెరిగాయి. పిల్లలు, ఉద్యోగం కోసం లేదా చదువు కోసం వలసలు వెళ్లడం వల్ల సాంప్రదాయ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై వృద్ధులను ఒంటరిగా చేస్తోంది. స్వార్థ కారణాల కోసం పిల్లలు తమపెద్దలను విడిచిపెట్టడం కూడా నిత్యం కనిపిస్తుంది. వృద్ధులలో పెరుగుతున్న దీర్ఘకాలిక వ్యాధుల కేసులు కూడా వృద్ధాశ్రమాల పెరుగుదలను పెంచుతాయని భావిస్తున్నారు. పెద్దలు ఇంటిపని చేసుకోలేరు. వారి అవసరాల కోసం సంపాదించుకోలేరు. కాబట్టి వారు తరచుగా బాధ్యతగా పరిగణించబడతారు. తత్ఫలితంగా వారు నిర్లక్ష్యానికి గురవుతున్నారు. చివరికి కొన్ని దారుణమైన సందర్భాల్లో ఆస్తుల కోసం డబ్బుల కోసం కొంతమంది వ్యక్తులు తల్లిదండ్రులను చంపడానికి కూడా వెనుకాడటంలేదు. కొన్ని కుటుంబాలలో ఇతరుల మాటలు విని కూడా తల్లిదండ్రులను వారి నుండి దూరం చేసుకుంటున్నారు. డబ్బు ప్రధాన కారకంగా మారినందున ఇది వెనుకబడిన వర్గాలలో ఎక్కువగా కనిపిస్తుంది. 2021లో భారతదేశంలో దాదాపు 138 మిలియన్ల మంది వృద్ధులున్నారు. 2031లో దాదాపు 56 మిలియన్ల మంది వృద్ధులు పెరుగుతారని అంచనా. లాంగిట్యూడినల్ ఏజింగ్ సర్వేఆఫ్ ఇండియా 2020 ఆధారంగా భారతదేశంలో నిరాశ్రయులైన వృద్ధులు కొన్ని మిలియన్ల సంఖ్యలో ఉన్నారు. ప్రస్తుతం భారతదేశంలో 728 వృద్ధాశ్రమాలున్నాయి. భారత దేశంలోని వృద్ధాశ్రమాలు ప్రభుత్వ, ప్రైవేట్ గృహాలు కావచ్చు. వారు భారతదేశంలో వివిధ వృద్ధాప్య సేవలను అందిస్తారు. వీటిలో ఇంటిలో సంరక్షణ, వయోజన సంరక్షణ, ధర్మశాలసంరక్షణ, పాలియేటివ్ కేర్, సహాయ జీవనం, నర్సింగ్‌హోమ్‌లు ఉన్నాయి. ఈ సేవలుకూడా వారి అవసరాల ఆధారంగా ఉన్నాయి.కొన్ని వృద్ధాశ్రమాలలో సేవాపరంగా వారికి సాయం చేసేటువంటి స్వచ్ఛంద సంస్థలాగా పనిచేస్తే, మరికొన్ని వృద్ధాశ్రమాలు నెలకుకొన్ని డబ్బులు తీసుకునివారికి సేవలుచేస్తున్నారు. చేతకాని వయసులో పెంచినటువంటి పిల్లలు అందుబాటులో లేకపోవడంవల్ల ఈదుస్థితి దాపురించిందని వాపోతున్నారు వృద్ధులు. మన జీవితంలో వృద్ధులను ఆస్తులుగా పరిగణించాలి. వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించాలి. సీనియర్ సిటిజన్ల సేవకోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నసంస్థలకు మద్దతు ఇవ్వాలి. వృద్ధుల వయస్సు పెరిగేకొద్దీ, రోజువారీ కార్యకలా పాలలో వారికి మరింత శ్రద్ధ, సహాయం అవసరం కావచ్చు. ఏదిఏమైనా మనకునడక నేర్పినటువంటి తల్లిదండ్రులు వారు నడవలేనటువంటి స్థితిలో ఉన్నప్పుడు వారికి బాసటగా నిలవాలి. వారు లేనిదే మనకు జీవితం లేదనే ఉద్దేశంతో మాత్రమే బతకాలి. ప్రాణమిచ్చిన ప్రాణదాతలు కాబట్టి ప్రాణం ఉన్నంత వరకు నేటి సమాజంలోని ప్రతి ఒక్కరు వారి తల్లిదండ్రులకు సేవ చేసే భ్యాగం పొందాలి. ●

# ఇండియా కూటమి మరింత బలపడాలి!


డా.యం.సురేష్‌బాబు


మణిపూర్ మహిళలను వివస్త్రలను చేసి అత్యాచారం చేసిన బిజెపి ప్రభుత్వం, దేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టిన క్రీడాకారులపై బిజెపి ఎంపీ లైంగిక వేధింపులు గురిచేస్తే పట్టించుకోలేని కేంద్రప్రభుత్వం, హత్రాస్, ఉన్నవ్, లఖింపూర్ ఖేరీలో కేంద్రమంత్రి అజేయ్ మిశ్రా రైతుల మీదకు వాహనాలు నడిపి క్రూరంగా హత్యచేసి మూడేళ్లు గడుస్తున్నా పట్టించుకోలేని ప్రభుత్వం. ఈసారి నాలుగువందల సీట్లు కావాలని ఉవ్విళ్లూరుతున్నారు. నాలుగు వందల సీట్లేమో కానీ నాలుగువందల రేపులు చేసిన ప్రజ్వల్ రేవణ్ణ గ్యారంటీ ఇస్తున్నారు. ప్రజావ్యతిరేక విధానాల వల్ల ప్రజల బ్రతుకులు చిన్నాభిన్నమైపోయాయి. క్లిష్టపరిస్థితుల్లో దేశ ప్రజల భద్రతకు భరోసా లేకుండా పోయింది. నిరుద్యోగం, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి,ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం, రాజకీయ నాయకులపై ఇడి,సీబీఐ కేసులు పెట్టడం,ఉపాధి అవకాశాలు నీరు గార్చడం, కవులు కళాకారులు మేధావులపై దేశద్రోహ కేసులు బనాయించడం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, విద్య,వైద్యం వ్యవసాయం నైతికత మానవ విలువలు మహిళా సాధికారిత దళితులు, మైనార్టీలు అన్ని రంగాలు పతనావస్థకు చేరాయి. ఇలాంటి సందర్భంలో దేశంలో ఏక ధృవసామాజిక పోకడ, దేశంలో నెలకొన్న ఆర్థిక అసమాతలు, విద్వేషాలను రూపుమాపేందుకు దేశ ప్రజలు నడుం బిగించాలి. కులమతాలకతీతంగా దేశ ప్రజానీకం భారత్ జోడోయాత్ర, న్యాయ యాత్రలో కదం తొక్కారు. అన్ని సామాజిక, రాజకీయ శక్తులు, సార్వత్రిక ఎన్నికల్లో, బిజెపి అధికారంలో రాకుండా నిరోధించడానికి తీవ్రంగా కృషి చేయాలి. భారతదేశాన్ని ఒక మతతత్వ రాజ్యంగా మార్చే ఎజెండాను తిప్పి కొట్టేందుకు లౌకిక ప్రజాతంత్ర శక్తులు చర్యలు తీసుకోవాలి. ఫాసిజం, నియంతృత్వం మధ్య గుణాత్మక వ్యత్యాసం మసకబారుతోంది. ఫాసిజం కూడా నియంతృత్వమే, కానీ ప్రతి నియంతృత్వం ఫాసిజం కాదు. సమాజంలో ఒకటి లేదా కొన్ని విభాగాలను (మైనారిటీ వర్గాలు) 'ఇతరులు'గా ప్రదర్శిస్తుంది. ఇది మైనారిటీలను 'మెజారిటీ ప్రజలకు' శత్రువులుగా చిత్రీకరిస్తుంది. ఇది దేశ అభివృద్ధికి అవరోధాలుగా, దేశ భద్రతకు ముప్పుగా చూపుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మైనారిటీలకు వ్యతిరేకంగా మెజారిటీ వర్గాలను ప్రేరేపించలేదు. రాజ్యహింస సర్వసాధారణమైపోయింది. బిజెపి ,ఇతర పార్టీ పాలనలో ఉన్న అన్ని ప్రభుత్వాలు ప్రజల, రాజకీయ ప్రతిపక్షాల ప్రాథమిక హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయి. అయితే, బిజెపి తప్ప మరే పార్టీకూడా ఒక మతానికి చెందిన వారిని మరోమతానికి చెందిన వారిపై రెచ్చగొట్టడం లేదు. బిజెపి తప్ప మరెవ్వరూ సమాజంలో ఒక వర్గాన్ని 'ఇతరులు' బయటి వ్యక్తులుగా ప్రదర్శించరు. ప్రజలు శ్రమ లేకుండా తమ హక్కులను పొందలేరు. ప్రజలు తమసొంత పోరాటాల ద్వారా తమ హక్కులను సాధించుకోవాలి. నేడు, అన్ని రాజకీయ నిర్మాణాలు నియంతృత్వ పాలనను పాటిస్తున్నాయి. ప్రజలు కొంతకాలంగా నియంతృత్వ పాలనతో జీవిస్తున్నారు. కానీ ఇప్పుడు మన ముందు జడలు విప్పిన ఫాసిజం, గుణాత్మకంగా భిన్నమైన పాలన, దాని బీజాలు వంద సంవత్సరాల క్రితం నాటబడ్డాయి. కార్పొరేట్ క్యాపిటల్ లూటీ ఎజెండాను ముందుకు నెట్టడం ద్వారామాత్రమే సంఘ్ పరివార్ శక్తులు తమ 'హిందూ రాష్ట్ర' ఎజెండాకు మద్దతు పొందగలవు.అందుకే, తమ హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు, కార్పొరేట్ల సాధారణ ప్రయోజనాలను పరిరక్షిస్తున్నారు. మరీ ముఖ్యంగా ఎంపిక చేసినకొన్ని కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వారు ఎంచుకున్న కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం చూపుతున్న పక్షపాతం అన్ని పరిమితులను అధికమించింది. సంఘ్ పరివార్ మతోన్మాద కార్యకాలాపాలు కార్పొరేట్ దోపిడిని పెంచి పోషిస్తూ వాస్తవ సమస్యలనుండి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయన్నది నిజం.అయితే, అంతకు మించి ఇలాంటి కార్యకలాపాలు దేశాన్ని మతతత్వ రాజ్యం వైపు నడిపిస్తున్నాయి. కొందరు సంఘ్ పరివార్ చర్యలను 'అసలు సమస్యల నుండి పరధ్యానంగా మాత్రమే కొట్టిపారేశారు. ఇది చాలా ప్రమాదకరమైన ధోరణి. అయితే వారు హిందూ రాష్ట్రం అంతిమ లక్ష్యంగా బాటలు వేయడానికి నిర్దేశించబడ్డారని అర్థం చేసుకోవాలి. భారతీయ ప్రజలు ఇంకా మతోన్మాదులుగా మారలేదు. అందుకే చాలా రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి ఓడిపోయింది. బెంగాల్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో బిజెపి వరుసగా ఓడిపోయింది. మీడియా పాత్ర నిష్పక్షపాతంగా ఉంటే వారు మరిన్ని పరాజయాలను ఎదుర్కొనేవారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బిజెపి, దాని మిత్రపక్షాలు అధికారంలోకి రాకుండా నిరోధించడానికి వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక, ప్రతిపక్ష శక్తులు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. అవకాశవాద పార్టీలను, మతతత్వ పార్టీలను ఇంటికి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశంలో మనువాద మతోన్మాద ఫాసిస్ట్ ధోరణి పేట్రేగిపోతున్నది. హిందుతత్వ కార్డును ముందుకు తీసుకెళ్లడం మతోన్మాద శక్తులు సఫలీకృతం అయ్యారు. మత సామరస్యం,శాంతి, సౌభ్రాతృత్వం ప్రతి మనిషి జీవన విధానం కావాలని ప్రజలు గ్రహించినపుడే పరిస్థితి మారుతుంది. మత విద్వేషాలను ప్రేరేపించే విధానాలు దేశ సార్వభౌమత్వానికి ప్రమాదమని ప్రజలు గ్రహించాలి. మెరుగైన సమాజానికి మూల స్తంభాలైన విద్య, వైద్యం వ్యవసాయం, పర్యావరణం, సాధికారత, విలువలు, సామాజిక సమగ్రతను ప్రజలు విస్మరించి కేవలం మతం పట్టుకుని వేలాడితే పెను ప్రమాదం అని గ్రహించాలి. ఇండియా కూటమిలోని పార్టీలకు కాంగ్రెస్ పెద్దన్న పాత్ర పోషించాలి. విభేదాలు పక్కన పెట్టాలి. ఇండియా కూటమి బలపడాలి.అవకాశవాద మతోన్మాద పార్టీల పీచమణచాలి.ఢిల్లీ,వెస్ట్ బెంగాల్,పంజాబ్‌లో అలాగే ఇతరచోట్ల బిజెపి బలపడకుండా చూడాల్సి బాధ్యత లౌకిక ప్రజాతంత్ర వాదులది. సమాన విద్యావకాశాలు లేని విద్యా విధానం, ఉపాధి లేని ప్రజలు, దార్శనికత లేని నాయకులు, చిత్తశుద్ధిలేని అధికారులు, సామాజిక సమగ్రత లేని సమాజం పోవాలంటే ఇండియా కూటమి గెలవాలి.మతసామరస్యం, శాంతి,సౌభ్రాతృత్వం ప్రతిమనిషి జీవన విధానం కావాలని ప్రజలు గ్రహించాలి. ●

emptyy file:Layout 1 1/1/02 7:03 AM Page 1



# సూర్యగ్రహంపై భారీ విస్ఫోటాలు!





**న్యూఢిల్లీ, మే 12:** సూర్యుడి ఉపరితలంపై శుక్ర,శనివారాల్లో శక్తివంతమైన రెండు విస్ఫోటనాలు సంభవించాయి. దీనితో పెద్ద ఎత్తున సౌరజ్వాలలు ఎగిసిపడ్డాయి. ఈ విద్యుదయస్కాంత క్షేత్రాల అలలు సౌరతుఫానుగా భూమిని తాకాయి. కాగా సూర్యుడిపై సంభవించిన విస్ఫోటనాలను అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసాకు చెందిన సోలార్ డైనమిక్స్ అబ్జర్వేటరీ కెమెరాతో బంధించింది. ఇందుకు సంబంధించిన ఫోటోలను ఎక్స్ వేదికగా నాసా షేర్‌చేసింది. ఈరెండురోజుల్లోను సూర్యుడినుంచి రెండు శక్తివంతమైన సౌరజ్వాలలు వెలువడ్డాయి. మే 10న అమెరికా కాలమానం ప్రకారం రాత్రి 9.23 గంటలకు, మే 11న ఉదయం 7.44 గంటలకు విస్ఫోటనాలు సంభవించాయి. ఎక్స్ 5.8, ఎక్స్ 1.5 తీవ్రతగల జ్వాలలుగా గుర్తించాం. నాసాకు చెందిన సోలార్ డైనమిక్స్ అబ్జర్వేటరీ ఈ దృశ్యాలను బంధించిందని నాసా వివరణ ఇచ్చింది.

గడచిన రెండు దశాబ్దాలకుపైగా కాలంలో అత్యంత శక్తివంతమైన సౌరతుపాను శుక్రవారం భూమిని తాకింది. ఇందుకు సంబంధించి ఖగోళ కాంతి ఆకాశంలో కనిపించింది. టాస్మానియా నుంచి బ్రిటన్‌వరకూ ప్రజలు ఈ కాంతిని వీక్షించారు. ఉపగ్రహాలు పవర్‌గ్రిడ్‌లలో అంతరాయాలు ఏర్పడేముప్పు ఉందని అమెరికా వాతావరణ అంచనాసంస్థ హెచ్చరించింది. కరోనల్ మాస్ ఎజెక్షన్స్‌గా పిలిచే సూర్యుడి ఉద్గారాలైన అయస్కాంత క్షేత్రాలు, ప్లాస్మాలు లండన్ కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో భూమిని తాకినట్లు వివరించింది. ఉత్తర యూరప్, ఆస్ట్రేలియాల్లో ఏర్పడిన అరోరాలకు సంబంధించిన ఫోటోలును పలువురు సోషల్ మీడియాలోషేర్‌చేసారు.

ఎలాంటిపరికరాలు లేకుండా వీటిని చూడగలిగామని పలువురు నెటిజన్లు పోస్టుచేసారు. అయితే 2003లో సంభవించిన ఇలాంటి సౌరతుపాన్ల కారణంగా స్వీడన్‌లోపలు ప్రాంతాల్లో విద్యుదుత్పత్తి సరఫరాలకు అంతరాయం కలిగింది. దక్షిణాఫ్రికాలో విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్లు చెడిపోయాయి.



మహోర్ ప్రాంతంలో టెర్రరిస్టు శిబిరం నుంచి భద్రతాదళాలు స్వాధీనం చేసుకున్న ఆయుధాలు

## 100% ఓటింగ్ లక్ష్యం

>> చేస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతుందన్నారు.అలా చేయడం సరికాదన్నారు.చెరగని సిరాను ప్రభుత్వమే తయారు చేస్తుందని తెలిపారు.కేంద్ర ఎన్నికల సంఘం వద్ద మాత్రమే అది అందుబాటులో ఉంటుందన్నారు.ఇతరుల వద్ద కుడా చెరగని సిరా ఉంటుందనేది తప్పుడు ప్రచారమేనని స్పష్టం చేసారు.ఇతర సిరాతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.పల్నాడు జిల్లాల్లో మాచర్ల, గురజాల, వినుకొండ, పెదకూరపాడు. ప్రకాశం జిల్లా ఒంగోలు, నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ, తిరుపతి జిల్లాలో తిరుపతి,చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లా సెంట్రల్, చిత్తూరు జిల్లా పుంగనూరు, పలమనేరు, అన్నమయ్య జిల్లా పీలేరు, రాయచోటి.తంబళ్ళపల్లె నియోజకవర్గాల్లో పూర్తి స్థాయిలో వెబ్‌కాస్టింగ్ అమలు చేస్తామని ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు.ఎన్నికల పరిశీలకుల సిఫార్సులను అనుసరించి సమస్యాత్మక నియోజకవర్గాల్లో కేంద్రబలగాలను మోహరింపచేస్తామని తెలిపారు.ఈ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలతో పాటు రాష్ట్రంలో 14,141 సమస్యాత్మక కేంద్రాలున్నట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్రానికి చెందిన 1,14,950 మంది సివిల్ పోలీసులు, 52 కంపెనీల రాష్ట్ర సాయుధ బలగాలతో పాటు అదనంగా 491 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను వినియోగించనున్నామన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్‌ను నియమించాలని నిర్ణయించామన్నారు.ఆ పోలింగ్ కేంద్రాల పరిధిలో రాష్ట్ర పోలీసు, కేంద్రసాయుధ బలగాలు క్రమం తప్పకుండా తరచు కవాతు నిర్వహిస్తాయన్నారు. ఆ పరిధిలో పెండింగ్ నాన్‌బెయిలబుల్ వారంట్లను త్వరితగతిన జారీ చేయాలని ఇప్పటికే ఆదేశించామన్నారు.

## ఎపి ఓటర్లు భారీగా రాక

>> రోడ్డు బస్టాప్‌లలో ప్రయాణికుల రద్దీ నెలకొంది. శని, ఆది వారాల్లో తెల్లవారుజామున వాహనాల రద్దీ మరింతగా పెరిగింది. సొంత వాహనాల్లో వెళ్లే వారితో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి, కొర్లపహాడ్ టోల్ ప్లాజాల వద్ద భారీ సంఖ్యలో వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో హైదరాబాద్ శివారు హయత్‌నగర్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్టు వరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై గూడూరు టోల్ ప్లాజాల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతున్నాయి. అడుగడుగునా ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అలాగే, తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు సైతం తమ స్వగ్రామాలకు బయలుదేరారు. హైదరాబాద్‌లో చుట్టుపక్కల జిల్లాలైన వరంగల్, నల్లగొండ, మెదక్, నిజామాబాద్, ఖమ్మం తరదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో విద్యా, ఉపాధి, ఉద్యోగ అవసరాల నిమిత్తం స్థిరపడ్డారు. వీరంతా తమ స్వస్థలాలకు ఓటు వేసేందుకు బయలుదేరడంతో నగరం ఖాళీగా దర్శనమిస్తున్నది.

**విజయవాడ రూట్‌లో మరో 140 ప్రత్యేక బస్సులు**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఏపీకి ఇప్పటికే 590 స్పెషల్ బస్సులను ఏర్పాటు చేయగా, తాజాగా హైదరాబాద్ విజయవాడ రూట్‌లో మరో 140 సర్వీసులను ఆన్‌లైన్‌లో ముందస్తు రిజర్వేషన్ కోసం పెట్టడంజరిగింది. ఆయా బస్సుల్లో దాదాపు 3 వేలకు పైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి. విజయవాడ రూట్ వైపునకు వెళ్లే ప్రయాణికులు ఈ ప్రత్యేక సర్వీస్‌లను వినియోగించుకోవాలని సంస్థ కోరుతోంది. టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం టీఎస్‌ఆర్‌టిసి.ఇన్ వెబ్‌సైట్‌ని సంప్రదించాలని కోరింది.

అలాగే, హైదరాబాద్ నుంచి జిల్లాలకు 1500 ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ఈ బస్సులను తిప్పుతోంది. ప్రయాణికుల రద్దీని బట్టి ఎప్పటికప్పుడు బస్సులను అందుబాటులో ఉంచాలని క్షేత్రస్థాయి అధికారులను యాజమాన్యం ఆదేశించింది.

## కాయ్ రాజా.. కాయ్

>> వారాలు సెలవులు వరుసగా రావడంతో ఓటు వేయడానికి శుక్రవారం రాత్రి వరకు పల్లెలకు చేరినారు. సొంతగూటికి చేరిన వలస పక్షులతో గ్రామాల తాటితోపులు గ్రామపంచాయతీ కూడళ్ళు, వరికొనుగోలు కేంద్రాల వద్ద సందడి నెలకొంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ వూహించినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వ పటిమ శక్తి సామర్థ్యాలపై అపారమైన విశ్వాసం పెరిగింది. మరోవైపు మోడీ గాలి కూడా ఉంది. అధికారంలో ఉన్నప్పుడు తన గడిలోకి ఎవ్వరని రాకుండా గడియపెట్టుకొన్న కెసిఆర్ తనపై వచ్చిన ఆరోపణలు పోగొట్టుకునేందుకు ఎన్నికల సమయంలో రోడ్‌షోలు చేసి మిర్చిబండ్ల వద్ద మిర్చితిని చాయ్ తాగడంతో రాజకీయాలు తారుమారు కావచ్చనే పరిస్థితి ఏర్పడింది. దీనితో గ్రామాల్లో అవ్యవస్థీకృతమైన బెట్టింగ్‌కు బీజాలు పడ్డాయి. ఆయా పార్టీల అభిమానులు గత అసెంబ్లీ ఎన్నికల ఓట్లశాతం బట్టి గెలుపుపై శక్తిమేరకు పందెం కాస్తున్నారు. మరోవైపు ఐపిఎల్ వంటి క్రీడలకు బెట్టింగ్ చేసే ఆర్గనైజింగ్ సంస్థలు కూడా బెట్టింగ్ జరపడానికి రిపోర్టులు తెప్పించుకొనిమరీ తెలంగాణలో జూదం నిర్వహి స్తున్నాయి. పోలీసులు బందోబస్తులో ఉండటంతో పల్లెల్లో ప్రస్తుతం జరుగుతున్న బెట్టింగ్‌పై పెద్దగా దృష్టిని సారించడంలేదు. ప్రస్తుతం పోలింగ్‌కు ముందే పెద్ద ఎత్తున పందెం కాస్తున్నారంటే ఇక పోలింగ్ సరళి చూశాక, ఎగ్జిట్‌పోల్ ఫలితాల అంచనాల బట్టి బెట్టింగ్ మరింత పెరిగే అవకాశం ఉంది

ప్రముఖులు పోటీ చేస్తున్న ఎనిమిది కీలక స్థానాలపై జోరుగా బెట్టింగ్ నడుస్తున్నది. కరీంనగర్, సికింద్రాబాద్,నాగర్‌కర్నూల్,మెదక్, మల్కాజ్‌గిరి, పెద్దపల్లి,భువనగిరి,మహబూబ్‌నగర్ ఎంపి సీట్లపై పెద్ద ఎత్తున బెటింగ్ జరుగుతోన్నది. కరీంనగర్‌లో బిజెపి నుంచి బండిసంజయ్, కాంగ్రెస్ నుంచి వెలిచాల రాజేందర్‌రావు, బిఆర్‌ఎస్ నుంచి బోయినిపెల్లి వినోద్‌కుమార్‌లు బరిలో ఉన్నారు. అదేవిధంగా సికిందరాబాద్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బిజెపి నుంచి, ప్రజలమనిషిగా మంచి పేరున్న పద్మారావుగౌడ్, కాంగ్రెస్ నుంచి దానం నాగేందర్ పోటీలో ఉన్నారు. మల్కాజ్‌గిరిలో గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంపిగా ప్రాతినిధ్యం వహించారు ఈ దఫా బిజెపి అభ్యర్థిగా ఈటెలరాజేందర్ పోటీచేస్తుండటంతో ఈ నియోజకవర్గం గ్లామర్ ఏమాత్రం మసకబారక పోవడంతో బెట్టింగ్ కాసేందుకు కీలంగా మారింది. ఇక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంతజిల్లా మహబూబ్‌నగర్ కావడంతో అక్కడ బిజెపి నుంచి డికె అరుణ పోటీలో ఉండటంతో దానిపై కూడా బెట్టింగ్ కాస్తున్నారు. నాగర్ కర్నూల్‌లో ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్‌ఎస్ అభ్యర్థి కావడంతో ఆ లోక్‌సభ నియోజకవర్గం కూడా పందెంకాసే వస్తువుగా పందెంరాయుళ్ళకు మారింది. పెద్దపల్లిలో కాక మనుమడు ఎంత మెజార్టీతో గెలుస్తాడు ఏప పార్టీలకు దరావత్తు గల్లంతు అవుతుందనే అంశంపై పందెం జరుగుతోందని తెలుస్తోంది. భువనగిరి ప్రజలుమూడు పార్టీలపై ఎలాస్పందిస్తారని ఆసక్తి పెంచుకోవడంతో అక్కడి అభ్యర్థులపై కూడా పందెం కాస్తున్నారు.ఇంతేకాదు కాంగ్రెస్ మిషన్ 14పై కూడా పందెం జరుగుతోంది.

## రోడ్డు ప్రమాదంలో బుల్లితెర నటి పవిత్ర దుర్మరణం



**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 12 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం షేర్‌పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బుల్లి తెర నటి పవిత్ర మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే త్రినయని సీరియల్ ద్వారా ప్రేక్షకులకు దగ్గరైన కర్ణాటకకు చెందిన పవిత్ర తన భర్త శివకుమార్‌తోపాటు ఆపేక్ష, చంద్రకాంత్ నలుగురుకలిసి కర్ణాటక నుంచి హైదరాబాద్ బయలుదేరారు. కారు డ్రైవర్ చాకలి శ్రీకాంత్ అతి వేగంగా కారు నడపడంతో భూత్పూర్ మండలం షేర్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి అటుగా వస్తున్న ఆర్టీసి బస్సును ఢీకొట్టింది. ఈఘటనలో పవిత్రతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే హుటాహుటిన మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించగా పవిత్రను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు. మిగతా ముగ్గురు ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. డ్రైవర్ అతివేగం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

## తెలంగాణలో భాషా పండితుల పదోన్నతులకు త్వరలో షెడ్యూల్!

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న భాషా పండితులకు త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుంది. భాషా పండితుల పదోన్నతులకు సంబంధించి అడ్డంకులన్నీ తొలగిపోవడంతో.. ప్రమోషన్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల కోడ్ ముగియగానే ప్రమోషన్లకు సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని 8630 భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్(లాంగ్వేజెస్)గా పదోన్నతి లభించనుంది. పదోన్నతుల కోసం నాలుగు దశాబ్ధాలుగా ఎదురు చూస్తున్న పండతుల కలకు త్వరలోనే తెరపడనుంది. భాషా పండితుల పదోన్నతులకు ఉన్న అడ్డంకులన్నీ తీరిపోయాయి. దీంతో త్వరలోనే భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు రానున్నాయి.

రాష్ట్రంలో ఉన్న సుమారు 8630 మంది భాషా పండితులకు పదోన్నతులు పొందనున్నారు. 40 సంవత్సరాలు అంటే సుమారు నాలుగు దశబ్ధాలుగా వివిధ కారణాలతో పదోన్నతికి నోచుకోని ఉపాధ్యాయుడు ఎవరైనా ఉన్నారంటే.. అది భాషా పండితుడు మాత్రమే. 1983లో మొదలైన సమస్య 2024లో పరిష్కారమైంది. 2005లో భారత సర్వోన్నత న్యాయస్థానం భాషా పండితులు మాత్రమే స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజెస్)గా పదోన్నతులకు అర్హులు అని తీర్పునిచ్చింది. ఆ తరువాత 2009 ఉన్నత పాఠశాలల్లో ఉన్న తెలుగు, హిందీ మరియు ఉర్దూ భాషోపాధ్యాయులను మినహాయించి మిగిలిన అందరూ సబ్జెక్టు టీచర్లకు పదోన్నతులు కల్పించారు. ఆ సమయంలో జీవో నంబర్ 11 మరియు 12లు తీసుకొచ్చి భాషాపండితుల ఆశలకు గండికొట్టారు. గత 10 సంవత్సరాలుగా పండితుల పదోన్నతులకు అనుకూలంగా ఎన్నో ఉత్తర్వులను పాలకులు ఇచ్చారు. వాటి అమలులో ఆటంకాలు కలిగిస్తూ కొందరు కోర్టును ఆశ్రయించడంతో పదోన్నతులను అమలు చేయలేకపోయారు. 2017లో జీవో ఎంఎస్ నంబర్ 17 మరియు 18 తీసుకొచ్చింది. తరువాత 2019లో జీవో నంబర్ 15 తీసుకొచ్చింది. 2021లో జీవో నంబర్ 2 మరియు 3 తీసుకొచ్చారు. 2021లో జీవో నంబర్ 110 తీసుకొచ్చినప్పటికీ భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వలేకపోయారు. భాషా పండితులకు చేరిన ఉపాధ్యాయులు పదోన్నతులు పొందకుండానే పదవీ విరమణ పొందారు. సమానపనికి సమాన వేతనమన్న రాజ్యాంగ నియమానికి వ్యతిరేకంగా శ్రమదోపిడికి గురైన భాషా పండితులు పదోన్నతుల కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఫలితంగా ఈ ఏడాది మార్చి 15న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం డివిజన్ స్కూల్ అసిస్టెంట్(లాంగ్వేజెస్)గా భాషా పండితులకే పదోన్నతులివ్వాలని.. రాష్ట్ర ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో నంబర్ 2 మరియు 3తోపాటు జీవో నంబర్ 110లను సమర్థిస్తూ తీర్పును వెలువరిచింది.

ఈ తీర్పుతో భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజెస్)గా పదోన్నతుల కల్పించడానికి అడ్డంకులు తొలగినట్టు అయ్యాయి. తీర్పు అనంతరం.. ఎన్‌సీటీఈ నియమాలను అనుసరించి పదోన్నతుల కొరకు టెట్ అర్హత కలిగి ఉండాలనే నియమం తెరపైకి వచ్చఇంది. ఈ విషయం పైకూడా భాషా పండితులు కోర్టును ఆశ్రయించారు. ఈ నెల 1న భాషా పండితులకు టెట్ అవసరం లేదని హైకోర్టు తీర్పు ఇచ్చింది. దాంతోపాటు ఎన్‌సీటీఈ .. పాఠశాల విద్య కమిషనర్‌కి ఇచ్చిన వివరనలో బోధనాస్థాయి మారనప్పుడు 2019 ఆగస్టు 23 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులు టెట్ రాయాల్సిన అవసరం లేదని వివరణ ఇచ్చింది. త్వరలోనే ఇందుకు సంబంధించిన స్పష్టమైన ఆదేశాలు కూడా జారీ కానున్నట్టు తెలుస్తోంది. పండితులకు మాత్రమే స్కూల్ అసిస్టెంట్(లాంగ్వేజెస్)గా పదోన్నతులు ఇవ్వాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇవ్వడంతోపాటు.. పదోన్నతులకు టెట్ అవసరం లేదనే కోర్టు తీర్పు రావడం.. వాటితోపాటు ఎన్‌సీటీఈ నిబంధనలు కూడా భాషా పండితులకు పదోన్నతులు కల్పించడానికి ఎటువంటి అడ్డంకి లేవని స్పష్టం చేస్తున్నాయని.. ఈ నేపథ్యంల రాష్ట్రంలో ఉన్న భాషా పండితులకు తక్షణమే పదోన్నతులు కల్పించేలా ప్రత్యేక షెడ్యూల్‌ను జారీ చేయాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ (ఎస్‌ఎల్‌టీఏ) తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శికె గౌరీశంకర్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్(లాంగ్వేజెస్)గా పదోన్నతులు కల్పించాలని కోరుతున్నారు.

## ఉరివేసుకొని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్ (ఘట్‌కేసర్), మే 12, ప్రభాతవార్త:** పరీక్షల్లో మార్కులు తక్కువగా వచ్చాయని మనస్థాపానికి గురై ఓ ఇంటర్ విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న స ంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లోని హ్యాపీ అనాధ ఆశ్రమంలో ఉంటున్న కాసర్ల స్వప్న (20) ఇంటర్ మీడియట్ ఒకేషనల్ కోర్సులో ఎంపిహెచ్‌డబ్ల్యు చదువుతున్నది. గత నెలలో పరీక్ష పలితాలు రాగా 1000 మార్కులకు గాను 700 మార్కులు రావడంతో తక్కువగా వచ్చాయని తోటి విద్యార్థులతో చెబుతూ బాధపడుతుండేదని తెలిపారు. ఈక్రమంలో ఆదివారం మధ్యాహ్నం 1 గంట సమయంలో తరగతి గదిలోకి వెళ్లి చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. అనాధ ఆశ్రమం నిర్వాహకులు గమనించి ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేయడంతో వారు చేరుకొని శవాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. మృతురాలు స్వప్న చిన్నతనంలో తల్లిచనిపోవడంతో ఆమె తండ్రి సతీష్ 2009లో ఇక్కడి ఆర్ఫాన్ హోమ్‌లో చేర్పించాడని తెలిపారు.

## ఇండోనేసియాలో బస్సుప్రమాదం

### 11 మంది ప్రయాణికులు మృతి

**జకార్తా, మే 12:** విద్యార్థులు, టీచర్లను తీసుకుని వెళుతున్న బస్సు ప్రమాదానికి గురికావడంతో 11 మంది విద్యార్థులు స్పాట్‌లోనేచనిపోయారు. ఇండోనేసియాలోని శుబాంగ్‌ప్రాంతంలో జరిగిన ఈప్రమాదంలో మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సులో విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ గ్రాడ్యుయేషన్ వేడుకలనుంచి తిరిగి వస్తుండగా ఈప్రమాదం జరిగింది. సాయంత్రం 6.45 గంటలకు ఈ వాహనం కొండప్రాంత రిసార్టు ఉన్న బాండుంగ్‌నుంచి పశ్చిమజావాలోని డెపోక్‌కు తిరిగివెళుతోందని అధికారులు చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. పశ్చిమజావా పోలీసులు మాట్లాడుతూ బస్సు అదుపు తప్పి డౌన్‌హిల్ రోడ్డులో మరికొన్ని వాహనాలను ఢీకొట్టిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. అయితే బస్సు ప్రయాణాలకు ఎంతమాత్రం అనువుగా లేదని, బ్రేకులు పని చేయడంలేదని గుర్తించారు.

బస్సులో 61 మందిప్రయాణీకులున్నారు. తొమ్మిది మంది స్పాట్‌లోనే చనిపోగా మరో ఇద్దరు ఆసుపత్రిలో చనిపోయారు. మృతుల్లో ఎక్కువ మంది విద్యార్థులే ఒక టీచరు, ఒక మోటారు సైక్లిస్టు కూడా ఉన్నారు. డజన్లకొద్దీ క్షతగాత్రులు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చేరారు. తీవ్రంగా గాయపడినవారిలో 18 మందికి శస్త్రచికిత్సలు జరిగాయని వెస్ట్‌జావా కమిషనర్ తెలిపారు. రోడ్లపై వెలుతురు లేకపోవడం, కొండప్రాంతాల్లోని రోడ్ల మరమ్మతులు లేకపోవడం ప్రమాదకర రోడ్ల స్థితిలో బస్సులు తరచూ ప్రమాదాలకు లోనవుతున్నాయి. మూడేళ్లక్రితం ఒక బస్సు ప్రమాదం 29 మందిని పొట్టనపెట్టుకుంది. ఈప్రమాదం కేవలం బ్రేకులు ఫెయిల్ అవడం వల్లనే జరిగింది. అలాగే 2019లో మరో బస్సు ప్రమాదంలో 35 మంది చనిపోయారు. ఈప్రమాదంలో బస్సు 262 అడుగుల లోతైన లోయలోకి పడిపోయింది

## ఓటుకు అంతా రెడీ



ఎన్నికల సిబ్బందికోసం సిద్ధంగా ఉంచిన వాహనాలు



వైజాగ్ ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పోలింగ్ ఏర్పాట్లలో నిమగ్నమైన సిబ్బంది

>> వినియోగించుకోబోతున్నారు.ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాలను ఇసి ఏర్పాటు చేసింది. వేసవిని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల్లోను ఓటర్లుకు నీడ కల్పించేలా టెంట్లు వేయటంతో పాటు చల్లటి మంచినీటి సదుపాయం, ప్రాథమిక చికిత్సకు సంబంధించి మెడికల్ కిట్లును అందుబాటులో ఉంచుతారు.పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చే దివ్యాంగులు,వృద్దులకు కుడా ప్రత్యేక ఏర్పాటు చేసింది.46వేల 389 పోలింగ్ కేంద్రాల్లో 1.6లక్షల ఇవిఎంలను ఇసి అందుబాటులో ఉంచింది.3లక్షల 30వేల మంది సిబ్బంది పోలింగ్ విధులను నిర్వహిస్తారు.భద్రత కోసం 1లక్షా 14వేల మంది సిబ్బంది పనిచేస్తారు,వీరికి అదనంగా 10వేల మంది సెక్టార్ అధికారులు, 18,961 మంది మైక్రో అబ్జర్వర్లు,46,165 మంది బిఎల్‌వోలు విధుల్లో ఉంటారు.మొత్తం 5.26లక్షల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉండబోతున్నారు.30వేల111 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించబోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12వేల,459 పోలింగ్ కేంద్రాలు సున్నితమైనవిగా గుర్తించినట్లు ఇసి తెలిపింది. మాచర్ల సహా 14 నియోజకవర్గాల్లో పోలింగ్ వంద శాతం వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారు. అనంతపురం, తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల్లోనివంద శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల లోపల,బయటా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసారు. పోలింగ్ నిర్వహణ పర్యవేక్షణ కోసం ముగ్గురు ప్రత్యేక సాధారణ, పోలీసు,వ్యయ పరిశీలకులతో పాటు 50మంది సాధారణ పరిశీలకులను ఈసీ నియమించింది.

పోలింగ్ రోజు సాయంత్రం 6గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.లోక్‌సభ స్థానాలకు 454 మంది.175 అసెంబ్లీస్థానాలకు 2,387 మంది ఎన్నికల బరిలో ఉన్నారు.లోక్ సభ నియోజకవర్గాలకు సంబంధించి అత్యధికంగా 33 మంది అభ్యర్థులు విశాఖ నుంచి నంద్యాలలో 31 మంది,గుంటూరులో 30 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.అత్యల్పంగా రాజమహేంద్రవరంలో 12 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇక అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యదికంగా తిరుపతిలో 46మంది,మంగళగిరిలో 40 మంది,అత్యల్పంగా చోడవరంలో ఆరుగురు మాత్రమే పోటీ చేస్తున్నారు.అత్యధికంగా అభ్యర్థులు పోటీ పడుతున్న నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో రెండు కంటే ఎక్కువ బ్యాలెట్ యూనిట్లు వినియోగిస్తారు. ఎన్నికల సిబ్బంది ఆయా పోలింగ్ బూత్‌లకు 12వ తేది సాయంత్రానికే చేరుకుంటారు.13వ తేది ఉదయం మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. ఆతరువాత ఉదయం 7గంటల నుంచి పోలింగ్ ప్రారంభమవుతుంది. అసెంబ్లీ స్థానం పరిధిలో ఓటరు ఎవరైనా పోలింగ్ ఏజెంట్‌గా ఉండవచ్చు. పోలింగ్‌రోజు 200 మీటర్ల దూరంలో ఉండి స్లిప్పులు పంపిణీ చేయవచ్చు. స్లిప్పులపై అభ్యర్థి పేరు.గుర్తు ఉండకూడదని సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు.

### వారం - వర్జ్యం

తేది : 13-05-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి రా.2.50, పునర్వసు ఉ.11.23
వర్జ్యం సా.7.57-9.39
దు.మ.12.38-1.30, 2) మ.3.13-4.05
శుభసమయం ఉ.8.54-10-34,
సా.6.29-6.51
రాహుకాలం - ఉ.7.30-9.00 సోమ

### వార్తాఫలం

**మేషం :** మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. వాహనాల విషయంలో జాగ్రత్తలు అవసరం.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారమవుతాయి.ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**కర్కాటకం :**నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**సింహం :** కుటుంబ సమస్యలు తీరి ఊరట పొందుతారు. బాకీలు సకాలంలో వసూలు కాగలవు.

**కన్య :** ఏ పనిని చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**తుల :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఆరోగ్యం, వాహనాల పట్ల శ్రద్ధ అవసరం.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు తొలగుతాయి. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** ఎదురు చూడని అవకాశాలు లభిస్తాయి. మీ శ్రమ మీ ప్రయత్నాలు అనుకూల ఫలితాలనిస్తాయి.

**మకరం :**కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు సాగిస్తారు. చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు.

**కుంభం :** సంఘసేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆస్తి లాభాలు పొందుతారు.

**మీనం :** ఋణాలు తీరి ఊరట చెందుతారు. చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

13-5pg-I-6exHMNWJQE.qxd:13-5pg-I-6exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1



# తిరుపతి జిల్లాలో 12.20లక్షల మంది ఓటర్లు

## 690 సమస్యాత్మక కేంద్రాలు



మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్

**శ్రీకాళహస్తి, మే 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఎన్నికలకు సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం శ్రీకాళహస్తీశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(స్కిట కళా శాల)లో శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గం 168కు సంబందించి ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఈసందర్భంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్ళే సిబ్బందితో మాట్లాడి వివిప్యాడ్లు, ఈవిఎంలు, ఎన్నికలకు సంబందించి అన్ని ఉన్నాయా లేవా అని సంబందిత పిఒను అడిగి తెలుసుకున్నారు. తిరుపతి జిల్లాలో 2140 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో 690 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్రబలగాలు, సిఆర్‌పిఎఫ్ సిబ్బందితోపాటు మైక్రో అబ్‌జర్వర్‌తో పాటు పూరి స్థాయిలో వెబ్‌కాస్టింగ్ ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. ఎక్కడైనా ఈవిఎంలు పని చేయకపోతే వెంటనే సంబందిత సిబ్బందికి తెలి యజేయాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేడు ఉదయం 7 నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ నిర్వహించబడుతుందని, సాయంత్రం 6గంటల లోపు క్యూలైన్లలో ఉన్న వారిని ఓటు వేసేందుకు అనుమతిస్తామన్నారు. 2019 ఎన్నికల్లో 78శాతం పోలింగ్ జరిగిందని ఈఎన్నికల్లో ఎక్కువ ఓటింగ్ నమోదయ్యేలా చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఎన్నికల ఆదేశాల మేరకు కేంద్ర బలగాలు, సిఆర్‌పిఎఫ్ సిబ్బందితో పాటు ఇతర బలగాలను పోలింగ్ కేంద్రాల వద్ద ఉంటారన్నారు.పోలింగ్‌కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు. క్యూలైన్లుతో పాటు మం చినీటి సదుపాయం, ఓఆర్‌ఎస్‌ప్యాకెట్లు, అంబులెన్స్‌లుఅందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంకు ప్రభుత్వం రూ.5వేలు నిధులు మంజూరుచేసిందని వివరించారు. ఓటర్లు తమ ఓటరు స్లిప్పులతో పాటు ఓటరు కార్డు ఉండాలన్నారు. ఓటరు కార్డు లేకపోతే 12రకాలలైన కార్డుల్లో ఏదో ఒకటి చూపించి ఓటు వేయాలన్నారు. దొంగ ఓట్లకు అవకాశం లేకుండా ప్రతి ఒటరును గుర్తించాల న్నారు. మీడియాకు కూడా ప్రత్యేక పాసులు ఇచ్చామని పోలింగ్ కేంద్రంలోకి వెళ్ళరాదని క్యూ లైన్లులో ఉన్నవారిని మాత్రం పోటోలు తీసు కోవచ్చని అన్ని పోలింగ్ కేంద్రాలకు వెళ్ళవచ్చని మీడియాకు కూడా ఎన్నికల్లో బాధ్యత ఉందని ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఆర్‌ఓకు తెలియజేయాలన్నారు. ఆయనతో పాటు ఆర్‌ఓరవిశంకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## ఆలయ మాఢవీధుల్లో భూసమేత మలయప్ప, భాష్యకార్ల ఊరేగింపు

**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** భగవద్ రామానుజులు జన్మించిన వైశాఖమాస ఆరుద్రనక్షత్రాన్ని పుర స్కరించుకుని ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుమల ఆలయంలో భాష్యకార్ల సాత్తుమొర వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం భాష్యకార్లను ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆ తరువాత నడకదారిలోని భాష్యకార్లసన్నిధిలో వైభవంగా అభిషేకం చేశారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఒక తిరుచ్చిపై, భాష్యకార్లను మరో తిరుచ్చిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో విమానప్రాకారం చుట్టూ ప్రదక్షిణ చేశారు. రాత్రి 7.30గంటల నుండి 9.30గంటల వరకు భాష్యకార్లసన్నిధిలో సాత్తుమొర నిర్వహించారు. ప్రత్యేక ఆభరణాలతో సళ్ళింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# పశ్చిమ, ఏలూరు జిల్లాల్లో ఓటరు తీర్పుకు సర్వం సిద్ధం



ఏలూరు,భీమవరంలో పోలింగ్ సామాగ్రితో సిబ్బంది

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ జిల్లా:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లో తీర్పుకు సర్వం సిద్ధం చేసారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 14,72,923 మంది ఓటర్లు ఉన్నారు.1463 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసారు వీటిలో282 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్టు గుర్తించారు.పోలింగ్ సరళని ఎప్పటికప్పుడు తెలియజేయటానికి అన్నీ ఏర్పాట్లు చేశారు.లంక గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా 12 బోట్లుపై సిబ్బంది వెళ్ళారు.160 ఆర్టీసీ బస్సులు,260 మిని బస్సులు 21 వాహనాలు సిద్దపర్చారు.జిల్లాల్లో 1659 మంది పిఓలు,1631 మంది ఏపిఓలు, 6521మంది ఓపిఓలు ఉన్నారు.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ అన్నీ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.140మంది సెక్టారు అధికారులను, 140మంది సెక్టార్ పోలిస్ అధికారులను, 282మంది మైక్రో అబ్జర్వర్లను ఏర్పాట్లు చేశారు.

**ఏలూరు జిల్లాలో:** ఏలూరు జిల్లాలో ఓటు హక్కు వినియోగంపై వివిధ ప్రక్రియలు ద్వారా ప్రసారం చేశారు.అఖండ జ్యోతి వెలిగించారు.జిల్లాలో 16.37 లక్షల మంది ఓటర్లను ప్రభావితం చేసేలా కళారంగాల ద్వారా ముమ్మరంగా ప్రసారం చేసారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. పలుకేంద్రాలలో రంగవల్లులను ఏర్పాటు చేసారు.మొత్తం 1744పోలింగ్ కేంద్రాలని ఏర్పాటు చేశారు.150 ఆర్టీసి బస్సులు,350 ప్రైవేటు వాహనాలు పోలింగ్ సిబ్బంది చేరవే యటానికి నియమించారు.15,615 మంది సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు.



## వెంకన్న ఆశీస్సులందుకున్న న్యాయమూర్తులు

**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో పలువురు న్యాయమూర్తులు దర్శించుకున్నారు. రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ మన్మధరావు, జస్టిస్ జి.నరేంద్ర, మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ ఆదివారం ఉదయం తిరుమలకు విచ్చేశారు. ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నాడు. టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లుచేసి స్వామివారి దర్శనం కల్పించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అనంతపురం జిల్లాలో 2,236, సత్యసాయి జిల్లాలో 1,571 పోలింగ్ కేంద్రాలు



ఆదివారం పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు లోక్‌సభ స్థానాలకు, 14 అసెంబ్లీ స్థానాలకు జరిగే ఎన్నికలకు గాను సోమవారం పోలింగ్ నిర్వహిస్తున్నారు. పోలింగ్‌ను పకడ్బంధీగా నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పకడ్బంధీ చర్యలు తీసుకున్నారు. ఐదేళ్లకు ఒకసారి జరిగే ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు బెంగుళూరు, హైదరాబాద్ వంటి నగరాల నుండి పెద్దఎత్తున పట్టణాలకు, పల్లెలకు ఓటర్లు చేరుకున్నారు.దీంతో ఆర్టీసి బస్టాండ్లు కిటకిటలాడాయి. ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు ఆయా నియోజకవర్గ కేంద్రాలకు సిబ్బంది ఆదివారం ఉదయమే చేరుకుని ఈవిఎంలతో పాటు ఎన్నికల సామాగ్రి తీసుకుని ఆదివారం సాయంత్రానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. రాజకీయపార్టీలు కూడా ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లను కూర్చోబెట్టేందుకు జాబితాలు సిద్ధం చేయడంతో పాటు వారికి సూచనలు, సలహాలు అందచేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుండే పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి నేతృత్వంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అనంతపురం జిల్లాలోని 8 అసెంబ్లీ స్థానాలకు 113 మంది అభ్యర్థులు బరిలో వున్నారు. అనంతపురం లోక్‌సభకు 21 మంది బరిలో వున్నారు. అనంతపురం జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, అనంతపురం అర్బన్, శింగనమల, కళ్యాణదుర్గం, గుంతకల్లు, తాడిపత్రి, రాప్తాడు శాసనసభ స్థానాలు వున్నాయి. అనంతపురం జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గంలో 2,64,352 మంది ఓటర్లు వున్నారు, ఉరవకొండ నియోజకవర్గంలో 2,24,339 మంది, గుంతకల్లు నియోజకవర్గంలో 2,70,648 మంది, తాడిపత్రి నియోజకవర్గంలో 2,48,880 మంది, శింగనమల నియోజకవర్గంలో 2,47,373 మంది, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 2,81,214 మంది, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 2,30,785 మంది, రాప్తాడు నియోజకవర్గంలో 2,50,571 మంది ఓటర్లు వున్నారు. ఇదే విధంగా శ్రీసత్యసాయి జిల్లాలో 6 అసెంబ్లీ స్థానాలకు గాను 1571 పోలింగ్ కేంద్రాలు వున్నాయి. ఇందులో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 299 వున్నాయి. 923 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేశారు. శ్రీసత్యసాయి జిల్లాలోని కదిరి నియోజకవర్గంలో 2,53,420 మంది, ధర్మవరం నియోజకవర్గంలో 2,45,758 మంది, పుట్టపర్తి నియోజకవర్గంలో 2,11,062 మంది, పెనుకొండ నియోజకవర్గంలో 2,30,986 మంది ఓటర్లు వున్నారు. అదేవిధంగా హిందూపురం నియోజకవర్గంలో 2,49,174మంది, మడకశిర నియోజకవర్గంలో 2,10,804 మంది ఓటర్లు వున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ రోజు ఓట్ల శాతాన్ని పెంచేందుకు ఆయా నియోజకవర్గాల్లో రాజకీయ పార్టీల కార్యకర్తలు, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

## శ్రీవారి సేవలో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



**తిరుమల,మే 12పభాతవార్తప్రతినిధి:** విశ్వహిందీభాషపరిరక్షణ సమితి ఛైర్మన్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఆదివారం ఉదయం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో శంకరజయంతి



శ్రీకాళహస్తీశ్వరాలయంలో జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు

**శ్రీకాళహస్తి,మే 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సారథ్యంలో ఆదివారం జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి జయంతి వేడుకలను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ వి నాగేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం బ్రహ్మగుడి ఆవరణలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేసారు. ఆలయానికి సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో జయంతి వేడుకల్లో స్థానికులే కాకుండా తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శంకరాచార్యుల వారి చిత్రపటానికి ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి పూజలు జరిపారు.ధూపదీప నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ భారత దేశంలో సనాతన హిందూ ధర్మాన్ని,శివతత్వాన్ని చాటిచెప్పిన గురువు అన్నారు. నడకన భారత దేశంలో పర్యటించి అతి చిన్నవయస్సులోనే పండిత పామరులకు 'శివతత్వాన్ని' అర్థమయ్యే రీతిలో చాటిచెప్పిన మహానీయుడు అన్నారు. అంతేకాక ఆయన పర్యటన సందర్భంగా ప్రతి దేవాలయంలో శ్రీచక్రాలను ప్రతిష్టించారన్నారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలోని దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయంలో శ్రీచక్రాన్ని ప్రతిష్టించటమే కాకుండా స్పటిక లింగాన్ని కూడా ఏర్పాటు చేసారని తెలిపారు. ఆదిశంకరాచార్యుల వారసత్వంగానే భారత దేశంలో ఉన్న బ్రాహ్మణులందరుకూడా ఆది శంకరాచార్యులను అనుసరించడమే కాకుండా సామాన్యులు సైతం వారి ఆశయ సాధనకు ఆయన అనుసరించిన మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. సర్వం శివమయం అని చాటిచెప్పారని శివయ్య ఆజ్ఞ లేనిదే చీమ కూడా కుట్టదనే నానుడి ఆదిశంకరాచార్యుల నుంచే వచ్చిందన్నారు.

ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, ఆలయ ఇఓ ఎస్‌వవి నాగేశ్వరరావు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, డెప్యూటీ ఇఓ ఏకాంబరం, సూపరిం టెండెంట్ నాగభూషణం, ఆలయ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో 89 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు

## భారీగా మోహరించిన పోలీసు బలగాలు

**జగ్గయ్యపేట, మే 12, ప్రభాతవార్త :** ఆంధ్రాలోనికి హైవే 65 ద్వారా తెలంగాణా నుండి ప్రవేశించే రోడ్డు మార్గంలో సీమాంధ్రకు సింహద్వారంగా వున్న ఎన్‌టిఆర్ జిల్లా 'జగ్గయ్యపేట' అభ్యర్ధుల పోరాటంపై ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తం 222 పోలింగ్ కేంద్రాల్లో సమస్యాత్మకమైనవి 89 ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఎన్‌టిఆర్, గుంటూరు, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు సరిహద్దుగావున్న ఈఅసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలు (నేటి 2024 ఎన్నికల సమరంలో) ప్రధానంగా తెలుగుదేశం పార్టీ, వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీల మధ్యే రసవత్తరంగా జరుగనున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి కర్నాటి అప్పారావు పోటీలో ఉన్నారు. 2009, 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో మాదిరిగానే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ నుండి సిట్టింగ్ ఎంఎల్‌ఏ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, తెలుగుదేశం పార్టీ నుండి టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రధాన అభ్యర్ధులుగా తలపడుతున్నారు. గత ఎన్నికల్లో చేజారి పోయిన అసెంబ్లీస్థానాన్ని తిరిగి గెలుచుకోవాలని రాజగోపాల్, నాల్గవ సారి కూడా విజయం సాధించి చరిత్ర సృష్టించాలని ఉదయభాను పట్టుదలతో ఉన్నారు. ఈ ఎన్నికల్లో అభ్యర్ధులు రూ.40 కోట్ల నుండి రూ.50 కోట్ల వరకు వ్యయంచేసే పరిస్థితులు కన్పిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. కరెన్సీ ద్వారా పోలింగ్ ఆఖరి గంటల్లో ఫలితాలు తారుమారుచేసే వ్యూహాలు కూడా నడుస్తుంటాయని సమాచారం తెలుస్తోంది మరి ! కాపు సామాజికవర్గానికి చెందిన సామినేని ఉదయభాను ఇంత వరకు ఐదుసార్లు అసెంబ్లీకి పోటీచేసి మూడు సార్లు విజయం సాధించారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన శ్రీరాం రాజగోపాల్ మూడుసార్లు పోటీచేసి ఒకసారి పరాజితులయ్యారు. నేడు ఉదయభాను ఆరవసారి, రాజగోపాల్ నాల్గవసారి ప్రధాన ప్రత్యర్ధులుగా రంగంలో ఉన్నారు. ఈదఫా నోటాకు కూడా ఓట్లు వేసేవారి సంఖ్య పెరుగుతుందని రాజకీయ పరిశీలకులు సామాజిక మాధ్యమాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

పార్టీ బలం కంటే సొంత ఇమేజ్ అధికంగావున్న ఉదయభాను ప్రజలు తిరిగి తనకే మొగ్గుచూపు తారనే ధీమాతో ఉన్నారు. కూటమి అభ్యర్ధి రాజగోపాల్‌కు ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత, సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో తోపాటు ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్ వాడీలు, ఆశా కార్యకర్తలు, మద్యం ప్రియుల నుండి ఓట్లు భారీగా వస్తాయనే ఆశ కన్పిస్తోంది. ప్రజలు ఎటు మొగ్గు చూపు తారనేది చాలా ఆసక్తిదాయకంగా ఉత్కం ఠత కలిగిస్తోంది మరి!



శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) (తెలుగుదేశంపార్టీ-కూటమి), సామినేని ఉదయభాను (వైఎస్‌ఆర్‌సిపి).

**జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గం : మొత్తం ఓటర్లు : 2,05,364. పురుషులు: 98,463, మహిళలు : 1,06,888, ట్రాన్స్‌జెండర్స్ : 13. మొత్తం పోలింగ్ కేంద్రాలు : 222. పరిధి:జగ్గయ్యపేట,వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ. మొత్తం 4 మండలాలు. మొత్తం గ్రామాలు: 74. నియోజకవర్గంలో అత్యంత సమస్యాత్మక కేంద్రాలు 89**

## ఎన్నికల విధులకు గైర్హాజరు.. 48 మంది టిఎస్ ఉద్యోగులపై కేసు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 12:** నల్లగొండ జిల్లా దేవరకొండలో 48 మంది ఉద్యోగులపై పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో... ఎన్నికల విధులకు గైర్హాజరైన ఉద్యోగులపై దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గైర్హాజరైన ఉద్యోగులపై పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం పోలింగ్ జరగనున్న తరుణంలో దేవరకొండకు అదనపు పోలీసులు,కేంద్ర బలగాలు పంపాలం టూ ఎన్నికల సంఘానికి బిఆర్‌ఎస్ లేఖ రాసింది.

## ఎపికి వెళ్లే ఓటర్ల కోసం
# విజయవాడ రూట్‌లో మరో 140 ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు వినియోగించుకు నేందుకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఏపీకి ఇప్పటికే 590 స్పెషల్ బస్సులను ఏర్పాటు చేయగా, తాజాగా హైదరాబాద్ విజయవాడ రూట్‌లో మరో 140 సర్వీసులను ఆన్‌లైన్‌లో ముందస్తు రిజర్వేషన్ కోసం పెట్టడం జరిగింది. ఆయా బస్సుల్లో దాదాపు 3 వేలకు పైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి. విజయవాడ రూట్ వైపునకు వెళ్లే ప్రయాణికులు ఈ ప్రత్యేక సర్వీస్‌లను వినియోగించుకోవాలని సంస్థ కోరుతోంది. టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం టీఎస్‌ఆర్‌టిసి.ఇన్ వెబ్‌సైట్‌ని సంప్రదించాలని కోరింది. అలాగే, హైదరాబాద్ నుంచి జిల్లాలకు 1500 ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ఈ బస్సులను తిప్పుతోంది. ప్రయాణికుల రద్దీని బట్టి ఎప్పటికప్పుడు బస్సులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని క్షేత్రస్థాయి అధికారులను యాజమాన్యం ఆదేశించింది. ఈ ప్రత్యేక బస్సుల్లో సురక్షితంగా సొంతూళ్లకు వెళ్లి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరింది.

# సీమ రైల్వే ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యుల భర్తీకి నోటిఫికేషన్

**గుంతకల్లు రైల్వే, మే 12 ప్రభాతవార్త:** రాయలసీమలోని రైల్వే ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను కాంట్రాక్టు పద్దతిలో భర్తీకి చేసేందుకు సంబంధిత ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జనరల్ ఫిజిషియన్, సర్జన్, గైనకాలజిస్ట్‌లతో పాటు మదనపల్లె, రేణిగుంట రైల్వే స్టేషన్లలోని రైల్వే హెల్త్ యూనిట్ కేంద్రాలలో సిఎండి-జిడిఎంఒ పోస్టులను భర్తీ చేయనున్నారు. జనరల్ ఫిజిషియన్ పోస్టులకు ఎంబిబిఎస్, ఎండి/డిఎన్‌బి ఫిజిషియన్ విద్యార్హత కాగా, సర్జన్ పోస్టుకు ఎంబిబిఎస్.ఎంఎస్/ డిఎన్‌బి జనరల్ సర్జరీ చేసినవారు అర్హులు. సిఎంఒ-జిడిఎంఒ పోస్టులకు ఎంబిబిఎస్ పూర్తి చేసి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాచే గుర్తింపు పొందిన అభ్యర్థులు అర్హులు. ఫిజిషియన్, జనరల్ సర్జన్ పోస్టులకు ఎంపికైన వారికి, రైల్వే బోర్డు నిబంధనల మేరకు మొదటి సంవత్సరంలో నెలకు రూ.95వేలు, రెండో సంవత్సరం నుంచినెలకు 1,05,000 రూపాయల పారితోషికం ఉంటుంది. అలాగే సిఎంఒ-జిడిఎంఒ పోస్టులకు ఎంపికైన వారికి నెలకు రూ.75వేల పారితోషికం ఉంటుంది. కేంద్ర, రాష్ట్రాల్లో సర్వీసులలో పనిచేసి పదవీ విరమణ చేసిన వారికి, ముఖ్యంగా రైల్వేలో వైద్యులుగా పని చేసి పదవీ విరమణ గావించిన వారికి తొలి ప్రాధాన్యత ఉంటుందని రైల్వేశాఖ తమ నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది.

అర్హులైన అభ్యర్థులు తమ ధృవీకరణ పత్రాలతో సీనియర్ డిపిఒ, గుంతకల్లు అట్ జి.మెయిల్.కామ్‌కు తమ దరఖాస్తులను మెయిల్ ద్వారా చేసుకోవాలి. జులై మొదటి వారంలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తామని అధికారులు తమ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

## పోలింగ్ డే.. కార్మికులకు వేతనంతో కూడిన సెలవు
### పోలింగ్ సిబ్బంది, ఉద్యోగులకు 14న ఆన్‌డ్యూటీగా పరిగణింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 12:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోమవారం(13వ తేదీ) కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పోలింగ్ సిబ్బంది, ఉద్యోగులకు మంగళవారం(14వ తేదీ) ఆన్ డ్యూటీగా పరిగణించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధి కారి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 14వ తేదీ(మంగళవారం) ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసి వేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు మినహా మిగతా అన్ని చోట్లా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది.

## ఊబిలో చిక్కుకొని ముగ్గురు భక్తులు మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 12, ప్రభాతవార్త :** ఆత్రేయపురం మండలం వాడపల్లి సమీపంలో గోదావరి నదిలో మునిగి ముగ్గురు మహిళలు దుర్మరణం పాలయ్యారు. కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం కోసం కాలినడకన వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ వివరాల్లోకి వెళితే ఆలమూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు రావులపాలెం మీదుగా వాడపల్లి రావడం దూరమని భావించి దగ్గర మార్గంగా గోదావరి నది దాటి వస్తుంటారు. అదేవిధంగా ఆలమూరు మండలం బడుగువాని లంకకు చెందిన పల్లూరి సత్య అనంతలక్ష్మి (40), కప్పిరెడ్డి ఏసమ్మ (60), కర్రి సునీత (16)లు శని వారం మడికిగ్రామం వద్ద నుంచి గౌతమి గోదా వరి ఇసుకతిన్నెల మీదుగా కాలినడకన బయలు దేరారు. వాడపల్లి సమీపంలోని లంక వద్ద నదీ పాయ ప్రవహిస్తుండగా అది దాటేందుకు ప్రయ త్నించారు.అయితే ఊబిలో చిక్కుకుని మునిగి పో యారు. ఆత్రేయపురం ఎస్సై శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో గాలింపు చర్యలు చేపట్టి ఆదివారం ఉద యం మృతదేహాలను వెలికితీశారు.

## కర్ణాటక మాజీ సిఎం ఎస్ఎంకృష్ణ ఆరోగ్యం విషమం

**బెంగళూరు, మే 12:** కర్ణాటక మాజీ ము ఖ్యమంత్రి సీనియర్ రాజకీయ నాయ కుడు ఎస్ఎం కృష్ణ ఆరోగ్యం విషమిం చింది. 92 ఏళ్ల ఎస్ఎం కృష్ణ గత నెల 29న స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. దీనితో ఆయనను కుటుంబసభ్యులు మర్నాడు అంటే 30వ తేదీ బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలోచేర్పించారు. తీవ్ర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ తో ఆయన బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. అప్పటినుంచి ఆయనకు చికిత్స కొనసాగుతుండగా శనివారం ఆయన పరిస్థితి విష మించింది దీనితో వైద్యులు ఐసియుకి తరలించారు. ఆయన ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణచేస్తున్న వైద్యులు ప్రస్తుతం నిలకడగా ఉందన్నారు. మాజీ సీఎం కోలుకుంటున్నారని చెప్పారు. మణిపాల్ ఆసుపత్రి పల్మనాలజీ విభాగంచీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ సత్యన్నారాయణ మైసూర్‌తోపాటుక్రిటికల్‌కేర్ విభాగం చీఫ్ డాక్టర్ సునీల్ కారంత్ నేతృత్వంలోని వైద్యుల బృందం ఆయనకు చికిత్స కొనసాగిస్తోంది.

# పిల్లలు డీహైడ్రేషన్‌కి గురి కాకుండా..



ఎండాకాలంలో చిన్నారులు ఆటల్లో పడి ఎండ తీవ్రత తమపై పడుతుందన్న విషయాన్ని పట్టించుకోరు. ఫలితంగా డీహైడ్రేషన్‌కి గురవుతారు. అలాగని చిన్నారుల మానసిక వికాసానికి తోడ్పడే ఆటల నుంచి వారిని దూరం చేయలేం కదా.. అందుకే ఎండ ప్రభావం వారిపై పడకుండా.. వారు డీహైడ్రేషన్‌కి గురికాకుండా..కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

**ఇవీ డీహైడ్రేషన్ లక్షణాలు..**

అధిక ఉష్ణోగ్రతల్లోనూ శరీరం చల్లగా ఉండేందుకు చర్మం అధిక మొత్తంలో చెమట ఉత్పత్తి చేస్తుంది. అయితే ఇలా చెమట ద్వారా శరీరంలోని నీరు, లవణాలు అధికమొత్తంలో బయటకు వెళ్లిపోతే డీ హైడ్రేషన్‌కి గురవుతాం. వేసవిలో చిన్నారులు డీహైడ్రేషన్‌కి గురవుతున్నారనే విషయాన్ని మనం ముందుగానే గుర్తించవచ్చు. నీరసంగా కనిపించడం, నోరు పొడిగా తయారవడం, మూత్రవిసర్జన తక్కువగా ఉండడం, వాంతులు చేసుకోవడంతో పాటు చిరాగ్గా ఉన్నట్టు కనిపిస్తే.. వారు డీహైడ్రేషన్‌కి గురవుతున్నట్లుగా గుర్తించాలి. ఈ సమయంలో వారిని ఆటలకు కాస్త బ్రేక్ ఇవ్వమని చెప్పి నీరు, మజ్జిగ, పండ్లు వంటివి వారికి అందించాలి. అవసరమైతే వైద్యున్ని సంప్రదించాల్సి ఉంటుంది.

**15 నుంచి 20 నిమిషాలకోసారి...**

శరీరం నుంచి చెమట ద్వారా బయటకు వెళ్లిపోయిన నీటి లోటును ఎప్పటికప్పుడు భర్తీ చేయాల్సి ఉంటుంది. లేదంటే డీ హైడ్రేషన్ సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే చిన్నారులను దాహం వేస్తున్నా వేయకపోయినా.. ప్రతి పావుగంట నుంచి ఇరవై నిమిషాలకోసారి గ్లాసు నీటిని తాగమని వారికి అందించాలి. ఎప్పుడూ నీటిని తాగడానికి చిన్నారులు అంత ఆసక్తి చూపించకపోవచ్చు. అందుకోసం మజ్జిగ, పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, కీరా-పండ్ల ముక్కల్ని నీటిలో వేసి అందించడం వంటివి కూడా అవసరం. అలాగే నీటిశాతం ఎక్కువగా ఉన్న పుచ్చ, తర్బూజా లాంటి పండ్లను కూడా వారికి అందించాలి. వేసవిలో కూల్‌డ్రింక్‌లను చిన్నారులకు అందించకపోవడమే మంచిది. ఎందుకంటే వీటిలో ఉండే కెఫీన్ సహా ఇతర పదార్థాలు చిన్నారుల్లో డీహైడ్రేషన్‌కు కారణమవుతాయి.

**.. ఇవి కూడా ...** ★. వేసవిలో ఎక్కువ సమయం ఆటల్లోనే గడిపే చిన్నారుల వస్త్రధారణ



విషయంలో కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. వీలైనంత వరకు వారికి లేత రంగుల్లో ఉన్న నూలు వస్త్రాలనే తొడగాలి. అవికూడా వదులుగా ఉండేలా చూసుకోవాలి. అప్పుడే అధిక ఉష్ణోగ్రతల ప్రభావం వారిపై పడకుండా ఉంటుంది.

★ నాలుగు నుంచి ఐదు గంటలపాటు ఏమీ తినకుండా, తాగకుండా ఇన్నారులు ఉన్నట్లైతే వారు డీ హైడ్రేషన్‌కి గురయ్యే అవకాశం ఉంది.కాబట్టి వారికి సరైన సమయానికి ఆహారం, నీరు అందించాలి.

# ముచ్చటగా మూడోసారి అంతరిక్షంలోకి..


భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ గురించి తెలియని వారుండరు. కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండో ఇండో-అమెరికన్ మహిళగా ఖ్యాతి గడించారామె. ఇప్పటికే రెండుసార్లు అంతరిక్ష యానం చేసొచ్చిన సునీత.. మళ్లీ రోదసీ యాత్రకు సిద్ధమవుతున్నారు. నాసా రూపొందించిన స్టార్‌లైనర్ వ్యోమనౌకలో ముచ్చటగా మూడోసారి అంతరిక్షంలోకి దూసుకెళ్లనున్న ఈ మహిళా వ్యోమగామి గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

**మూడోసారి...** నాసా తన కమర్షియల్ ప్రోగ్రామ్‌లో భాగంగా తొలి మానవ సహిత స్పేస్‌క్రాఫ్ట్‌ను అంతరిక్షంలోని పంపేందుకు సిద్ధమంది. ఇందులో సునీతా మిలియమ్స్‌తో పాటు మరో వ్యోమగామి బచ్ విల్‌మోర్ అంతరిక్ష యానం చేయనున్నారు. ఈ స్పేస్‌క్రాఫ్ట్ ఫ్లోరిడాలోని స్పేస్ లాంచ్ కాంప్లెక్స్-41 నుంచి రోదసీలోకి దూసుకెళ్లనుంది. ఈ రాకెట్‌లో వీరిద్దరూ ప్రయాణించి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రా (ఐఎస్‌ఎస్)నికి చేరుకొని.. అక్కడ వారం రోజుల పాటు ఉండనున్నారు. ఇలా ఈ ప్రయోగం ద్వారా స్పేస్‌క్రాఫ్ట్ శక్తి సామర్థ్యాల్ని నాసా పరిశీలించనుంది. ఈ పర్యటన విజయవంతమైతే.. అంతరిక్ష కేంద్రానికి సిబ్బందితో కూడిన మిషన్ల కోసం స్టార్‌లైనర్‌ను సర్టిఫై చేసే ప్రక్రియను నాసా ప్రారంభిస్తుంది. ఇలా ఈ పర్యటనతో ముచ్చటగా మూడోసారి అంతరిక్ష యాత్ర చేయనున్నారు సునీత. ప్రస్తుతం ఇందుకోసం శిక్షణ తీసుకుంటున్నారామె.

**వాళ్లే నా స్ఫూర్తి ! ...** అమెరికాలోని బహాయో పట్టణంలో 1965లో జన్మించారు. సునీత. ఆమె తండ్రి గుజరాతీ. తల్లి స్లోవేనియన్. మసాచుసెట్స్‌లోని నీధమ్ హైస్కూల్‌లో స్కూలింగ్ పూర్తిచేసిన ఆమె. యూఎస్‌లోని నావల్ అకాడమీలో ఫిజిక్స్‌లో డిగ్రీ పూర్తిచేశారు. ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ పూర్తిచేసిన సునీత. తొలుత అమెరికన్ నావికా దళంలో ఉద్యోగానికి ఎంపికయ్యారు. డైవింగ్ ఆఫీసర్‌గా కొన్నాళ్ల పాటు పనిచేసిన ఆమె.. అంతరిక్షంపై మక్కువతో 1998లో రోదసీ యానానికి సంబంధించిన శిక్షణ తీసుకున్నారు. అయితే వ్యోమగామి కావాలన్న తన కలకు తన తల్లిదండ్రులే స్ఫూర్తి అంటూ ఓ సందర్భంలో పంచుకున్నారు సునీత. అమ్మానాన్నలు యూఎస్‌కి వలస వచ్చాక ఇక్కడ స్థిరపడడానికి చాలా కష్టపడ్డారు. వాళ్ల కష్టాన్ని కళ్లారా చూసిన నేను.. చదువుపై మరింత దృష్టి పెట్టాను. వాళ్ల స్ఫూర్తి, ప్రోత్సాహమే నేను అంతరిక్ష రంగంలోకి అడుగుపెట్టేందుకు దోహదం చేసింది. మన జీవితం ఎప్పుడూ మనం అనుకున్నట్లు ముందుకు సాగదని కొంతమంది నాతో అనేవారు. కానీ వ్యోమగామిగా స్థిరపడాలనుకున్న ఆలోచన పుట్టాక.. నాకు నచ్చేలా నా జీవితాన్ని మలచుకోవాలని సంకల్పించుకున్నా. ఈ పట్టుదలే నా కల నెరవేర్చింది.. అంటారామె.



**భగవద్గీత వెంట తీసుకెళ్లా .. !** నాసా వ్యోమగామిగా ఇప్పటికే రెండుసార్లు అంతరిక్ష యాత్ర చేశారు సునీత. తన తొలి పర్యటనలో భాగంగా 2006 డిసెంబరు నుంచి 2007 జూన్ వరకు.. సుమారు ఏడు నెలల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో గడిపారామె. ఈ సమయంలోనే 29 గంటల 17 నిమిషాల పాటు ఐఎస్‌ఎస్ వెలుపల నాలుగుసార్లు స్పేస్‌వాక్ చేశారు. ఇది అప్పట్లో రికార్డుగా నిలిచింది. ఇక 2012లో రెండోసారి అంతరిక్ష యాత్రకు వెళ్లారు సునీత. ఈ క్రమంలో నాలుగు నెలల పాటు ఐఎస్‌ఎస్‌లోనే గడిపిన ఆమె.. అక్కడి ఆర్బిటింగ్ ల్యాబొరేటరీపై పరిశోధనలు చేశారు. ఈ సమయంలోనూ అంతరిక్షంలో నడిచిన ఆమె.. మొత్తంగా 50 గంటలు 40 నిమిషాల పాటు స్పేస్‌వాక్ చేసి.. ఎక్కువ సమయం స్పేస్‌వాక్ చేసిన రెండో మహిళా వ్యోమగామిగా



చరిత్రకెక్కారు ఇలా రెండు స్పేస్‌షటిల్స్‌తో కలిపి మొత్తంగా 322 రోజులు అంతరిక్షంలో గడిపారు సునీత. అయితే తన మొదటి అంతరిక్షయాత్రలో భాగంగా తన వెంట మినీ భగవద్గీత పుస్తకం తీసుకెళ్లానని ఓ సందర్భంలో చెప్పుకొచ్చారామె.

**వ్యాయామం మానలేదు ..** రెండు స్పేస్‌టూర్లలో భాగంగా తాను అంతరిక్షంలో గడిపిన 322 రోజుల్లో ఒక్క రోజు కూడా వ్యాయామం మానలేదని చెబుతున్నారు సునీత. అంతరిక్షంలో పగలు, రాత్రులు ఒకేలా ఉంటాయి. అందుకే గ్రీన్‌విచ్ కాలమానాన్ని అనుసరిస్తూ మా పనుల్ని షెడ్యూల్ చేసుకునేవాళ్లం. ఇక వినోదం కోసం నేను వంటల ప్రోగ్రామ్స్ ఎక్కువగా చూసేదాన్ని. అలాగే డైరీ రాసుకోవడం, ఫొటోగ్రఫీ. ఇలా నా అభిరుచులపై ఎక్కువ దృష్టి పెట్టేదాన్ని. అంతేకాదు. . అంతరిక్షం నుంచి తరచూ మా కుటుంబ సభ్యులతోనూ మాట్లాడేదాన్ని. ఇక స్పేస్‌లో రోజువారీ వ్యాయామాలు తప్పనిసరి. ఇవే మన ఆరోగ్యానికి, ఎముకల దృఢత్వానికి మేలు చేస్తాయి. అందుకే అంతరిక్షలనూ వ్యాయామ రోటీన్‌ని కొనసాగించా. ఎక్కువగా కారిడయో వ్యాయామల్ని సాధన చేసేదాన్ని. అంటూ మరో సందర్భంలో పంచుకున్నారీ లేడీ ఆస్ట్రోనాట్.

**సేవకు సత్కారాలు...** ఇలా అంతరిక్ష రంగంలో సునీత చేసిన సేవలకు గుర్తింపుగా పలు అవార్డులు, రివార్డులు, మెడల్స్ అందుకున్నారామె. నేవీ కమెండేషన్ మెడల్, నాసా స్పేస్‌ప్లైట్ మెడల్, స్లొవేనియా ప్రభుత్వం నుంచి గోల్డెన్ ఆర్డర్ ఫర్ మెరిట్స్, గుజరాత్ లాజికల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న ఆమెను. భారత ప్రభుత్వం పద్మభూషణ్, పురస్కారం సత్కరించింది. నావల్ అకాడమీలో చదువుకొనే సమయంలోనే మైఖేల్ విలియమ్స్‌తో సునీతకు ఏరనపడిన పిరచయం.. వీరిదనదరి పెళ్లికి దారితీసింది. సునీతా మిలియమ్స్‌ని ఆమె ఆత్మీయులు, స్నేహితులు 'సుని' అని ముద్దుగా పిలుచుకుంటారట.

# మనసు స్థిరంగా..



మనలో చాలామందికి ఒక్కరే ఉండాలంటే బోరింగ్. చేతిలో ఫోన్.. లేకుంటే ఎవరో ఒకరు తమతో మాట్లాడుతూ ఉండాలనీ, కబుర్లు చెబుతూ ఉండాలనీ అనుకుంటుంటారు. మీరూ అలానే ఆలోచిస్తున్నారా! ఇంటిపని, ఉద్యోగం.. ఏ పనులైనా సరే పరిపూర్ణంగా చేయాలంటే ఏకాంతం, పనిపై శ్రద్ధ ఉండాలి. ఇక ఈ డిజటల్ యుగంలో మన దృష్టిని మరల్చే సాధనలే ఎక్కువ. మరి వీటన్నింటినీ జయించాలంటే మనసు స్థిరంగా ఉంచుకోవాల్సిందే. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా పరిశోధన ప్రకారం సృజనాత్మకంగా ఆలోచించేవాళ్లు ఒంటరిగా ఉన్నా బోర్‌గా ఫీలవకుండా, తమ ఆలోచనలపైనే దృష్టి పెడతారట. కొత్తగా ఏం చేద్దాం అని ఆలోచిస్తుంటారు. అందుకే కొవిడ్ సమయంలో పరిస్థితులు ఎక్కువమందికి ఒత్తిడి కలిగిస్తే.. వీళ్లు మాత్రం ఏ ఇబ్బందీ లేకుండా ఉండగలిగారట. ఈ టెక్ ప్రపంచంలో మనతో మనం సమయం గడపగలిగే, ఆలోచనలపై దృష్టి పెట్టగలిగితే అనుకున్న లక్ష్యాలను తేలిగ్గా

# ముఖంపై గీతలు..

మేకప్ సరిగా వేసుకోకపోతే ముఖంపై గీతలు కని పిస్తాయి. మేకప్ త్వరగానూ పోతుంది. అలాకాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించమంటున్నారు నిపుణులు.

★ ముందు నిర్జీవంగా మారిన చర్మానికి తగిన తేమ అందించి మేకప్‌కి అనువుగా మార్చుకోవాలి. ఇందుకోసం పావుకప్పు పెసరపిండిలో కాసిని పాలు పోసి ఈ మిశ్రమంతో ముఖాన్ని స్క్రబ్ చేసుకోవాలి. పావుగంటయ్యాక చల్లటి నీళ్లతో ముఖం కడిగి మాయిశ్చరైజర్ రాస్తే సరి. మృతకణాలు తొలగి చర్మం తాజాగా, ఆరోగ్యంగా కనిసిస్తుంది. మేకప్ వేస్తే



బదులుగా ద్రవరూపంలో ఉన్నవాటిని మాత్రమే వాడండి. కన్సీలర్, ప్రైమర్‌లని వాడేందుకు తడి స్పాంజిని వినియోగించడం వల్ల సరిగ్గా పరచుకుంటాయి.

★ నీటి ఆధారిత మస్కారా, కాజల్ వంటివి వాడటం వల్ల అవి ఎక్కువ సేపు పాడవకుండా ఉంటాయి. ఐషాడో కోసం వీడియం కలర్స్‌నే వాడండి. అవి మీకు కొత్త లుక్‌ని తెచ్చిపెడతాయి.

★. ఈ కాలంలో పెదాలు పొడిబారి పగులుతుంటాయి. ఆ ఇబ్బంది లేకుండా తరచూ లిప్‌బామ్ రాసుకోవాలి. పంచదార, తేనె కలిపి రుద్దితే మృతచర్మం పోతుంది. ఆపై వేసే నిండుగా ఉంటుంది.

★ ముఖంపై ప్యాచులూ, గీతలూ, మచ్చలూ కనిపించకూడదంటే పౌడర్ ఆధారిత కీన్సలర్లు, మ్యాటిఫైయింగ్ సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండండి.

# కుంచె వాడని చిత్రాలు











అందమైన ఈ చిత్తరువులు.. కళ్లను కట్టిపడేస్తున్నాయి కదూ! అయితే ఇవికుంచె నుంచి జాలు వారిన చిత్రాలు కావు.పాక శాస్త్రంలో పట్టున్న వంటగాళ్లు చేతుల మీదుగా జరిగిన అద్భుత సృష్టి. పండ్లూ, కూరగాయలూ, ఆకుకూరలను ఒడుపుగా కత్తిరించి ఆకట్టుకునే దృశ్యాలెన్నింటినో ఆవిష్కరించారు. భలే ఉన్నాయి కదూ!













# కైలాసంలో సమాధానం ..



పార్వతీదేవి సమేతమై ఉన్న పరమేశ్వరుడికి నమస్కరించి వెనువెంటనే జరిగిన ఘోరం గురించి తెలిపారు. కుంభీపాక నరకం ఉన్నట్లుండి స్వర్గధామంగా మారి పోయిందని, దానికి కారణమేమిటో తెలియడం లేదని, పావులంతా అలా స్వర్ణసుఖాలను అనుభవించటం ధర్మవిరుద్ధం కదా అని తెలిపారు. శివుడు వారి మాటలను విని..చిరునవ్వు నవ్వి.. దీనిలో వింత ఏమీ లేదు. నరకకూపం దగ్గరకు దూర్వాసుడు వెళ్లి లోనికి తొంగి చూసిన సమయంలో ముని నుదటి మీద ఉన్న మూడు విభూతి రేఖల్లోని కొన్ని అణువులు కెళ్లి ఆ కూపంలో పడ్డాయి. ఆ పవిత్ర అనువుల ప్రభావమే ఇది అని చెప్పారు. ఆ సమయంలోనే కుంభీపాక కూపంలో పడి ఉన్న ప్రాణి కోటి అంతా ద్వి విమానం అధిరోహించి కైలాసం చేరుకున్నారు. భరదగణాలు అనే పేరుతో ఇప్పటికీ వారక్కడే ఉంటున్నారు. పరమేశ్వరుడు ఆ కుంభీపాక కూపాన్ని పితృదేవతలకు పనికి వచ్చే ఉత్తమ తీర్థంగా మార్చారు. ఆ తీర్థం పక్కనే శివపర్వాతుల మూర్తులను ప్రతిష్ఠించమని చెప్పి ఆ మూర్తులు పూజలందు కుంటారని, ఆ ప్రాంతం పితృతీర్థంగా మారిపోతుందని



చెప్పాడు. యముడు చేసేదిలేక పితృలోకానికి చాలా దూరంగా మళ్లీ ఒక కొత్త కుంభీపాక నరక కూపాన్ని నిర్మించి పరిసరాలకు విభూతి ధరించిన శివభక్తులెవరూ రాకుండా కట్టడి చేశాడు. విభూతిలోని కొన్ని కణాలకే అంతటి మహత్తర శక్తి ఉందని ఈ కథ తెలుపుతోంది. అందుకే విభూతిని ధరించటం మనతో పాటు ఇతరులకు శుభాన్ని అందిస్తుంది.

ఆధ్యాత్మికం

# వారిని ప్రోత్సహించండి..

**పిల్లలు పుట్టినప్పటి** నుంచీ పదాలు పలకడం దగ్గర్నుంచి ఎన్నెన్నో నేర్పిస్తుంటాం కదా! ఆ జాబితాలో వీటికీ చోటుందేమో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు.



ఎందుకంటే.. పరిచయం.. హాయ్ చెప్పు నాన్న.. నీ పేరడుగుతున్నారు చెప్పు ఇలా ఎన్నిసార్లో కదిలిస్తేనో కానీ.. ఫోన్‌లోంచి తలెత్తడం లేదు ఈ తరం గడుగ్గాయులు. మరి ఒకప్పుడు? చక్కగా నమస్తే అని వాళ్లే పలకరించేలా చేసేవారు పెద్దవాళ్లు. ఈ తరహాలో పరిచయం చేసుకునేలా తర్ఫీదు ఇవ్వండి. చిరునవ్వుతో, ముఖం లోకి చూస్తూ మాట్లాడ˘తారు కదా.. ఎదుటివారి హావభావాలను అంచనా వేయడం, కలిసిపోవడం వంటి లక్షణాలు అలవడతాయి.

**ప్రశ్నించనీయండి...** అబ్బబ్బా కాసేపు నోరు మూస్తా' ప్రశ్నల వర్షం కురిపించడం ప్రారంభించగానే మన నోట్లోంచి ఈ మాట వచ్చేస్తుంది. నిజానాకి ఇవి ప్రశ్నలు కాదు. నేర్చుకోవడంలో భాగం. వాళ్లు ఏమీ అడగకుండా ఉంటేనే కంగారుపడాలి. ప్రశ్నిస్తేనే.. వినడమూ తెలుస్తుంది. కాబట్టి కసురుకోవద్దు ప్రోత్సహించండి.

**ముగింపు కాదు..** పిల్లలతో ఏదైనా నచ్చునిది చేయించండి. మొక్కుబడిగా చేసేస్తారు. మనమై ఏదో ఒకటిలే. .చేశారుగా అని ఊరుకుంటాం కానీ అది మంచిది కాదు. సరిగ్గా, పొందికగా పూర్తిచేయడం అలవాటు చేయండి. మంచి వ్యక్తిత్వం అలవడేది ఇక్కడే. లేదంటే తప్పించుకునే మార్గాల వైపే ముగ్గు చూపు తారు.

పడేయొద్దు.. పిల్లలు ఏదైనా పాడు చేస్తే ముందు మనకే విసుగొస్తుంది. వెంటనే దానినన పక్కన పడేస్తాం.మరి మన చిన్నప్పుడు దాన్ని బాగు చేసుకొనేలా వాడు కున్నాం. అదే నేర్పించండి. అడిగారనో, స్థోమత ఉందనో కొత్తవి తెచ్చిపెడుతూ వెళ్లొద్దు. వాటినే బాగు చేసుకొని వాడటం నేర్పండి వస్తువుల విలువ అర్థమవుతుంది.

# సగ్గుబియ్యం హల్వా చలువ

తాపాన్ని తగ్గిస్తుంది. దహీ.. కేసర్..కోవాతోపాటు పొటాటో తోనూ కలసిపోతుంది. ఈవెనింగ్ స్నాక్ అవుతుంది. లంచ్‌లో మెయిన్ కోర్స్ అవుతుంది. భోజనం తర్వాత డెజర్ట్‌గానూ సర్దుకుపోతుంది. అలాంటి సగ్గుబియ్యంతో సాబుదానా హల్వా తయారీకి చేద్దామిలా !

**కావాల్సిన పదార్థాలు :** సగ్గుబియ్యం-కప్పు, చక్కెర-కప్పు, నెయ్యి-3 టేబుల్ స్పూన్‌లుఫుడ్ కలర్-చటికెడు, ఏలకుల పొడి-అర టీస్పూన్, జీడిపప్పు-2 టేబుల్ స్పూన్, పాలకొవా-టేబుల్ స్పూన్‌లు లేదా చిక్కటిపాలు కప్పు, నీరు-2 కప్పులు.

**తయారీ విధానం :** సగ్గు బియ్యాన్ని కడిగి నీరు పోసి ప్రెషర్ కుక్కర్‌లో రెండు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. బాణలిలో నెయ్యి వేడి చేసి జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేయించాలి. వేగిన జీడిపప్పు, కిస్‌మిస్‌ను తీసి పక్కన పెట్టి అదే బాణలిలో ఉడికిన సగ్గుబియనయం, చక్కెర, ఫుడ్ కలర్ వేసి, కలుపుతూ ఉడికించాలి. మిశ్రమం దగ్గరయ్యేటప్పుడు పాల కోవా వేసి కలపాలి. కోవా లేకపోతే పాలు పోసి, ఏలకుల పొడి వేసి దగ్గరయ్యే వరకు కలుపుతూ ఉడికించాలి. చివరగా వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేసి కలిపితే సాబుదానా హల్వారెడీ.






# అద్దంకిలో రసవత్తర పోరు

(ప్రభాతవార్త / అద్దంకి)

బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గంలోని సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రచార హోరు తారాస్థాయికి చేరింది. మరో నాలుగు రోజులలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అటు తెలుగుదేశం, ఇటు వైసిపిల మధ్య పోటీ రసవత్తరంగా వుంది. అధికారం పక్షమైన వైసిపి కొత్త వ్యక్తిని పోటీలో దింపగా, టిడిపి నుండి స్థానిక శాసనసభ్యుడు పోటీలో వున్నారు. వీరిద్దరు మధ్య తాను పోటీలో వున్నానన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిని పోటీలో దింపింది. అయితే వైసిపి, తెలుగుదేశం అభ్యర్థులు ఇప్పటికే నియోజకవర్గాన్ని ప్రచార పర్వంలో చుట్టి వచ్చారు. ఇంటింటి ప్రచారానికి ఇరు పార్టీలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. గెలుపే లక్ష్యంగా ఇరుపార్టీల సర్వశక్తులను కూడకట్టుకుని, ప్రచారంలో ప్రత్యర్థికిఎటువంటిఅవకాశం ఇవ్వకుండా, తమకు తామే వ్యూహ ప్రతి వ్యూహాలలో ముందుకు సాగుతున్నారు. ఎవరికి వారు తమ అంగ బలంను కూడ కట్టుకొని, ఎన్నికల కదన రంగంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఇప్పటికీ అద్దంకి నియోజకవర్గంలో 14 పర్యాయాలు జరిగిన ఎన్నికలలో కృషికార్ లోక్‌పార్టీ, కమ్యూనిస్టులు, కాంగ్రెస్, టిడిపి, వైఎస్ఆర్ సిపిలు ఆయా ఎన్నికలలో విజయ బావుటా ఎగురవేశాయి. అద్దంకి నియోజకవర్గంలో అత్యధిక సార్లు ఎమ్మెల్యే గెలిచినవారిలో డాక్టర్ బాచిన చెంచు గరటయ్య నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ముందు వరుసలో వున్నారు. గొట్టిపాటి రవికుమార్ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. దాసరి ప్రకాశం రెండు పర్యాయాలు, కరణం బలరామకృష్ణమూర్తి రెండు పర్యాయాలు అద్దంకి నుండి శాసనసభ్యునిగా ఎన్నికైన వారిలో వున్నారు. ఇది ఇలా వుండగా 1955లో అద్దంకి నియోజకవర్గం అద్దంకి, కొరిశపాడు, జె.పంగులూరు, తాళ్ళూరు మండలాలతోపాటు ఐదు, ఆరు మండలాల పరిధిలోని సుమారు 10 గ్రామాలను కలుపుకొని, నియోజకవర్గం ఏర్పడగా, మొదటిసారిగా కృషి కార్ లోక్‌పార్టీ నుండి నాగినేని వెంకయ్య, 1962లో పాటిబండ్ల రంగనాయకులు కమ్యూనిస్టు, 1967,1972లో దాసరి ప్రకాశం, కా ంగ్రెస్‌పార్టీ 1978 కరణం బలరామ కృష్ణ మూర్తి, కాంగ్రెస్‌పార్టీ, 1983,85లో తెలుగుదేశం అవిర్భాంతో డాక్టర్ బాచిన చెంచు గరటయ్య, 1989లో జాగర్లమూడి రాఘవరావు, కాంగ్రెస్, 1994, 1999లో డాక్టర్ బాచిన చెంచు గరటయ్య తెలుగుదేశం, 2004లో కరణం బలరామకృష్ణమూర్తి (తెలుగుదేశం) శాసనసభ్యులుగా ఎన్నికైయ్యారు. 2009లో నియోజకవర్గాల పున్వర్‌విభజన తరువాత అద్దంకి నియోజకవర్గం అద్దంకి, కొరిశపాడు, జె.పంగులూరు, బల్లికురవ, సంతమాగులూరు మండలాలతో ఏర్పడింది. ఆ తరువాత జరిగిన ఎన్నికలలో వరుసగా 2009 కాంగ్రెస్, 2014 వైసిపి, 2019 తెలుగుదేశం పార్టీల నుండి గొట్టిపాటి రవికుమార్ శాసనసభ్యులుగా మూడు పర్యాయాలు ఎన్నికైయ్యారు. అద్దంకి నియోజకవర్గం ఆయా ఎన్నికలలో అన్నీ పార్టీల వారిని ఆదరించిన చరిత్ర వుంది. అయితే ప్రాతినిధ్యం వహించిన వారిలో నాగినేని వెంకయ్య, జాగర్లమూడి రాఘవరావులు మాత్రమే అద్దంకి నియోజకవర్గానికి సంబంధించి స్థానికులు. మిగతా వారంతా స్థానికేతరులు అయినప్పటికీ అద్దంకి ప్రజలు వారిని ఆదరించారు. ప్రస్తుతం 2024 ఎన్నికలు సంబంధించి తలపడుతున్న ప్రధాన పార్టీల ప్రత్యర్థులు ఇరువురు స్థానికేతరులు కావడం విశేషం. ఇది ఇలావుండగా అద్దంకి నియోజకవర్గంలో తెలుగు దేశం అవిర్భావం తరువాత అటు కాంగ్రెస్ కానీ, వైసిపికానీ తెలుగు దేశం పార్టీ కానీ, శాసనసభ ఎన్నికలలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ఎంపిక చేసి, పోటీలోకి దింపడం ఆనవాయితీగా వుంది. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ప్రయోగాత్మకంగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పానెం చిన్న హనిమిరెడ్డిని ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి తెచ్చి అద్దంకిలో పోటీకి దింపారు. ఇక తెలుగుదేశం పార్టీ నుండి మాత్రం అద్దంకి నియోజకవర్గంనుండి వరుసగా మూడు పర్యాయాలు విజయం సాధించిన గొట్టిపాటి రవికుమార్‌నే ఈఎన్నికలలో కూడా పోటీకి దింపింది. వీరి ఇరువురు ప్రచారానికి సంబంధించి ఎవరి పార్టీలకు సంబంధించిన వారి వారి మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. వైసిపి అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి స్థానికేతరుడు అయినప్పటికీ ముఖ్యమంత్రిప్రవేశపెట్టి అమలు చేసిన నవరత్న సంక్షేమ పథకాలను ప్రచార సమయంలో ఓటర్లకు వివరిస్తూ ఈ పథకాలు కొనసాగాలంటే వైసిపికి ఓటు వేసి, తనను గెలిపించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోమారు ముఖ్య మంత్రి చేసేందుకు తనను గెలిపించాలని, నియోజకవర్గాన్ని చుట్టివస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నుండి గొట్టిపాటి రవికుమార్ శాసనసభ్యుడుగా గత రెండు పర్యా యాల కాలంలో చేసిన అభివృద్ధి పనులను, ఒకవైపు వివరిస్తూ తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టి సూపర్ సిక్స్ పథకాలు, మ్యానిఫెస్టోలోని ముఖ్య అంశాలను వివరిస్తూ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే నియో జకవర్గంలో ఎమ్మెల్యే రవికుమార్‌తోపాటు వారి కుటుంబసభ్యులు ఆయన గెలుపు కోసం, నియోజక వర్గంలోని గ్రామాలలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్నారు. వైసిపి అభ్యర్థి పానెం హనిమిరెడ్డి కుటుంబసభ్యులు కూడా నియోజక వర్గంలో ముమ్మ రంగా ఎన్నికల ప్రచారా న్ని హనిమిరెడ్డి గెలుపు కాంక్షిస్తూ నిర్వహిస్తున్నారు. అయితే అద్దంకి నియోజకవర్గంలోవైసిపి ప్రయోగత్మకంగా పోటీకి దింపిన అభ్యర్థి భవిత్యం, అద్దంకి నుండి 4వ సారి గెలుపు కోసం పోటీలో వున్న గొట్టిపాటి రవికుమార్‌ల భవితవ్యాన్ని మే 13న జరిగే ఎన్నికలలో ఓటర్ల నిర్ణయిం చును న్నారు.



# రాప్తాడులో ఢీ అంటే ఢీ

(ప్రభాతవార్త బ్యూరో / అనంతపురం)

శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు శాసనసభ స్థానా నికి జరుగుతున్న ఎన్నికల్లో టిడిపిఅభ్యర్థిగా మాజీమంత్రి పరిటాల సునీత, వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పోటీ పడుతునా న్నరు. వీరిద్దరు నువ్వా.. నేనా.. అన్న రీతిలో పోటీ పడుతుండటంతో రాప్తాడు ఎన్నిక రాష్ట్ర స్థాయిలోనే రసవత్తరంగా మారింది. ఒకవైపు పరిటాల కుటుంబంఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అదే సమయంలో వైసీపీ క్యాడర్ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుని సిట్టింగ్ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని గెలిపించుకోవాలని సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇటు పరిటాల కుటుంబీకులు, అటు తోపుదుర్తి కుటుంబీకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇద్దరు అభ్యర్థులు వలసలను జోరుగా ప్రోత్సహిస్తున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత విజయమే ధ్యేయంగా వైసీపీలో అసంతృప్తితో ఉన్న పార్టీ కార్యకర్తలను ఎక్కువ మందిని చేర్చుకునేందుకు టిడిపి వర్గీయులు గట్టి సన్నాహాలు చేస్తున్నారు. దీనికి పోటీగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరులు కూడా టిడిపిలోని అసంతృప్తుల వారిని వల వేసి పట్టుకుని వైసీపీలో చేర్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాప్తాడులో పోలింగ్ రోజు ఏం జరుగుతుందో ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారో అన్నది చర్చనీయాంశంగా మారింది. రాప్తాడు శాసనసభ స్థానంలో అనంతపురం రూరల్, రాప్తాడు, కనగానపల్లి, ఆత్మకూరు, సికెపల్లి, రామగిరి మండలాలు ఉన్నాయి. రాప్తాడు శాసనసభ స్థానం నుంచి మాజీ మంత్రి పరిటాల సునీత (టిడిపి) 2009లో 1680 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై గెలుపొందింది. 2014లో కూడా వైసీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై మాజీ మంత్రి పరిటాల సునీత 7,600 మెజార్టీతో గెలుపొంది, అప్పటి టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర మహిళా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేసింది. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా బరిలో దిగిన పరిటాల శ్రీరామ్‌పై వైసీపీ అభ్యర్థి ప్రకాష్‌రెడ్డి 25,600 మెజార్టీతో గెలుపొంది సంచలనం సృష్టించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిపై మాజీ మంత్రి పరిటాల సునీత పోటీ చేస్తోంది. ఇద్దరు తమదే గెలుపు అంటూ ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తూ సవాళ్లు విసురుకుంటున్నారు. ఇటు టిడిపి, అటు వైకాపా అభ్యర్థులు రోడ్ షోలు రాత్రి పొద్దుపోయే వరకు నిర్వహిస్తూ తమ పార్టీ మేనిఫెస్టోలను ప్రజలకు వివరిస్తున్నారు. ఇరు పార్టీల అభ్యర్థులు ఎవరి ధీమాతో వారు ఉన్నారు. ఎవరి లెక్కలు వారికి ఉన్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే తమకు శ్రీరామ రక్ష అని ఆ పథకాలే తమను గెలిపిస్తాయన్న ధీమాతో ఉన్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఎవరు రోడ్డు ప్రమాదాలు జరిగినా, లేదంటే ఇతర శుభకార్యాలు జరిగినా ఆయా కుటుంబాలను తానే పరామర్శిస్తున్నానని కొన్ని సందర్భాల్లో ఆర్థిక సాయం చేస్తున్నానని, పరిటాల కుటుంబం ఆవిధంగా చేయడం లేదని చెబుతున్నారు. టిడిపి అభ్యర్థిగా బరిలో దిగిన మాజీ మంత్రి పరిటాల సునీత కూడా తనదైన శైలిలో ఎ్నకల ప్రచారం నిర్వ హిస్తూ సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కుటుం బీకులు అవినీతిఅక్రమాలకు పాల్ప డ్డారని వైసీపీ కార్యకర్తలు, నాయకులను పట్టించుకోలేదని తీవ్ర విమర్శలు చేస్తున్నారు. వైసీపీలో ఉండాలో, టిడిపిలో ఉండాలో.. తేల్చుకోవాలని వైసీపీ క్యాడర్‌కు మాజీ మంత్రి పరిటాల సునీత విజ్ఞప్తి చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. టిడిపి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని, అన్ని వర్గాలకు అండగా నిలబడుతామని, ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని పరిటాలసునీత ప్రచారం చేస్తున్నారు. టిడిపి అభ్యర్థి పరిటాల సునీతకు మద్దతుగా కుమారులు పరిటాలశ్రీరామ్, పరిటాల సిద్దార్థలతో పాటు మాజీ మంత్రి పరిటాల సునీత సోదరులు బాలాజీ మురళీ తదితర నాయకులు ఎన్నికల ప్రచారంలో కీలకంగా పాల్గొంటున్నారు. వైసీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజయం కోసం మద్దతుగా ప్రకాష్‌రెడ్డి సోదరులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి (చందు) తదితర వైసీపీ నాయకులు కీలకంగా పని చేస్తూ వ్యూహాలు, ప్రతివ్యూహాలు అమలు చేస్తున్నారు. టిడిపి అభ్యర్థి పరిటాల సునీత ఎక్కువగా తమ స్వగ్రామమైన రామగిరిమండలం వెంకటాపురంలో ఉంటూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోంది. వైసీపీఅభ్యర్థి తోపుదుర్తిప్రకాష్ రెడ్డి కూడా సెంటిమెంట్‌తో తన స్వగ్రామమైన ఆత్మకూరుమండలంతో పుదుర్తి గ్రామంలోనేఉంటూ గ్రామం నుంచేఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలో 2,50,445మందిఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళా ఓటర్లు 1,25,457 మంది, పురుష ఓటర్లు 1,24,976మంది ఉన్నారు. ఇతరులు 12మంది ఉన్నారు. కనగానపల్లి, రామగిరి, సికెపల్లి తదితర మండలాల్లో సమస్యాత్మక గ్రామాలు ఎక్కువగా ఉండటంతో పోలీస్ యంత్రాంగం గట్టి చర్యలు తీసుకుంటోంది.







# పి.గన్న'వరం' ఎవరికో..

(ప్రభాతవార్త / అంబాజీపేట)

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లాలో సెంటిమెంట్ నియోజకవర్గమైన పి.గన్నవరంలో ఈసారి ముఖాముఖి పోటీనెలకొనే పరిస్థితులు కనబడుతున్నాయి. టిడిపీ, జనసేన, బీజేపీల ఎన్డీఏకూటమి, వైఎస్సార్‌సీపీల మధ్యే పోటీ నెలకొంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన కారణంగా ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ తరుపున వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పోటీలో ఉన్నారు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా జనసేన పార్టీ నుండి గిడ్డి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీనుండి విప్పర్తి వేణుగోపాలరావులు ముఖాముఖి తలపడుతున్నారు. వీరితో పాటు బీఎస్పీ నుండి కొల్లాబత్తుల సత్యనారాయణ, పిరమిడ్ పార్టీ నుండి ఖండవిల్లి సురేంద్ర, జై భీంరావ్ భారత్ పార్టీ నుండి దుక్కిపాటి విజయచంద్ర, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నుండి నక్కా శేఖర్, జై భారత్ నేషనల్ పార్టీనుండి బాల కృష్ణ కోట, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుండి సత్య నారాయణగిడ్డి, స్వతంత్రులు ఆనంద రావు కొల్లాబత్తుల, గన్నవరపు చంద్రఆనంద్, నాగాబత్తుల హేమంత్ కుమార్, మాకే దేవీ ప్రసాద్ లు రంగంలోఉన్నారు. అయితే ముఖ్యంగా ఎన్డీఏ కూటమి, వైసీపీల మధ్యే ద్విముఖపోటీ ఉంటుందని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు. 2019 ఎన్నికలను పోలిస్తే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొండేటి చిట్టిబాబు, టీడీపీ తరుపున నేలపూడి స్టాలిన్ బాబు, జనసేన పార్టీ నుండి పాములు రాజేశ్వరీ దేవి, కాంగ్రెస్ పార్టీ నుండి ములపర్తి మోహన్ రావు, ఇతర అభ్యర్థులు పోటీ చేయాగా టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీల మధ్యే ప్రధాన పోరు జరిగింది. ఈ త్రిముఖ పోటీలో వైసీపీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబు 22,207 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సారి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా ఏర్పడడంతో పాటు జనసేనాని పవన్‌కల్యాణ్ పేర్కొన్నట్లు 2019 మాదిరిగా ఓట్లు చీలకుండా కూటమి అభ్యర్థికి అధిక శాతం ఓట్లు లభిస్తాయని కూటమి శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక అభ్యర్థుల విషయానికొస్తే కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ,వైసీపీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావులు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేయడం ఇద్దరికీ మొదటిసారే. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు పి.గన్నవరం మండలం నుండి వైసీపీ తరుపున జెడ్పీటీసీగా గెలుపొంది ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. జనసేన పార్టీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ప్రత్యక్ష రాజకీయాలకు కొత్తే.ఈసారి ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబును కాదని వైసీపీ జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావుకు టికెట్ కేటాయించడంతో,సిట్టింగ్ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు వైసీపీకి రాజీనామాచేసి కాంగ్రెస్ పార్టీలో చేరి, ఆపార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్నారు.ఈ ముగ్గురిలో వైసీపీ అభ్యర్థి వేణు గోపాలరావుది అంబాజీపేట మండలం నందంపూడి,కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణది పి.గన్నవరం మండలం ఊడిమూడిలంక, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబుది మామిడికుదురు మండలం నగరంనకు చెందినవారు కావడంతో ముగ్గురు స్థానికుల మధ్య రసవత్తరమైన పోటీ ఉంటుందనుకుంటున్నారు.కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణకు టీడీపీ,జనసేన,బీజేపీ శ్రేణుల సహాయ సహకారాలతో పాటు, బంధువర్గం, ఇతర వర్గాల నుండి, ముఖ్యంగా వైసీపీ వ్యతిరేక ఓట్లు గంపగుత్తగా లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక వైసీపీ అభ్యర్థి విప్పర్తి వేణు గోపాలరావు వైసీపీ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాల లబ్ధిదారులు మరో సారి వైసీపీని ఆదరిస్తారని నమ్మకంతో ఉన్నారు. ఇదిలా ఉంటే గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబుకు 67,373 ఓట్లు రాగా, టీడీపీ అభ్యర్థి నేలపూడి స్టాలిన్‌బాబుకు 45,166 ఓట్లు,జనసేన అభ్యర్థి పాముల రాజేశ్వరీదేవికి 36,259 ఓట్లు లభించాయి.ఈ ఓట్లు టీడీపీ నుండి చీలిపోవడం వలనే వైసీపీ అభ్యర్థి గెలుపొందారు. ఈసారి టీడీపీ, జనసేన,బీజేపీలు కూటమిగా పోటీచేయడంతో అధికశాతంఓట్లు కూటమికే పడతాయని లెక్కలువేస్తున్నారు.కాగా వైసీపీకితిరుగుబాటు అభ్యర్థిగా కాంగ్రెస్‌పార్టీ నుండి పోటీచేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుకు లభించే అధికశాతం ఓట్లు వైసీపీకి చెందినవే అవుతాయి.చిట్టిబాబు ఎన్నిఓట్లుచీలిస్తే అంత వైసీపీకి నష్టమే జరుగుతుందని చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చిట్టిబాబుతో పాటు ఇతర పార్టీ అభ్యర్థులు, స్వతంత్రులకు పడే ఓట్లతో వైసీపీకి నష్టంకలిగిస్తాయని భావిస్తున్నారు.





# బద్వేల్‌లో పట్టుకోసం 'దేశం' యత్నం

(ప్రభాతవార్త / బద్వేల్)

కడప జిల్లా బద్వేలు నియోజకవర్గంలో ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి. పూర్వవైభవం తెచ్చుకునేందుకు తెలుగు దేశం పార్టీ గత రెండు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈసారి ఖచ్చితంగా విజయం సాధించి తమ సత్తా చాటాలని టీడీపీ చేస్తున్న ప్రయత్నాలకు అడుగడుగునా ఆటంకాలు కలుగుతున్నాయి. మొదటగా బద్వేలు నియోజకవర్గ అసెంబ్లీ స్థానాన్ని టీడీపీకి వస్తుందని అనుకున్నప్పటికీ అనూహ్యంగా అది బీజేపీకి దక్కింది. దీంతో ఒక్కసారి డీలా పడ్డ టీడీపీ కొద్దిరోజులు పునరాలోచనలో పడినా మరలా వేగాన్ని పుంజుకుని 2024 ఎన్నికలలో తమ సత్తా చాటాలని టీడీపీ తీవ్రంగా పోరాటం చేస్తోంది. ఇదిలా ఉంటే వైసీపీ మాత్రం పట్టు నిలుపుకునేందుకు సర్వ ప్రయత్నాలు చేస్తోంది. రెండు దఫాలుగా వైసీపీ విజయకేతనం ఎగురవేయడం, ఉప ఎన్నికలలో భారీ మెజార్టీ వైసీపీకి దక్కడంతో కడప జిల్లాలోనే బద్వేలు ప్రత్యేక స్థానం దక్కించుకుంది. ఈ సారి పోటీ తీవ్రంగా మారడంతో గెలుపు కష్టతరమైనప్పటికీ మెజార్టీపెంచుకునే ప్రయత్నాన్ని చేసి పట్టు నిలుపుకునేందుకు వైసీపీ ఆరాట పడుతుంది. బద్వేలు నియోజకవర్గంలో 7 మండలాలలో 275 పోలింగ్‌బూత్‌లలో 2,18,650 ఓట్లు ఉండగా, ప్రతిసారి 75 శాతం మాత్రమే పోలింగ్ నమోదు అవుతోంది.గతంలో బిజివేముల వీరారెడ్డి, శివరామక్రిష్ణయ్యల మధ్య హోరా హోరీపోరుజరిగేది. స్వతంత్ర్య అభ్యర్థిగా 1952లో వడ్డమాను చిదానందం పోటీచేసి గెలుపొందారు. తర్వాత 1967లో బిజివేముల వీరారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి రంగంలోకి దిగి గెలుపొందారు. అలా వీరారెడ్డి 1972లో కాంగ్రెస్ తరపున పోటీచేశారు. తర్వాతవడ్డమాను చిదానందం తర్వాత రాజకీయాలలోకి 1975లో వడ్డమాను శివరామ క్రిష్ణారావు, జనతాదల్ పార్టీ తరపున పోటీ చేశారు. దాదాపు 30 సంవత్సరాల పాటు వీరారెడ్డి, శివరామ క్రిష్ణయ్య మధ్య హోరాహోరీ సాగింది. తర్వాత బిజివేముల వీరారెడ్డి మంత్రి అయ్యాక ఆయనకున్న తెలివితేటలతో రాష్ట్ర రాజకీయాలను కడపజిల్లా వైపు చూసేలా చేశారు.వరుసగా వీరారెడ్డి గెలుపు , శివరామక్రిష్ణయ్య ఓటమితో కాంగ్రెస్ డీలాపడి టీడీపీ పుంజుకునే ప్రయత్నం సాగింది. అప్పటి నుంచి 2001 వరకు కొనసాగి ఆయన మరణాంతరం వారి కుమార్తె విజయమ్మ రంగ ప్రవేశం చేయడం గెలవడం జరిగింది. తర్వాత గోవిందరెడ్డి 2004 ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందాక,2009లో ఎస్సీ నియోజకవర్గం కావడంతో వరుసగాకాంగ్రెస్ , వైసీపీ తన గెలుపును చాటుకుంటూ వచ్చింది. నేడు అదే పూర్వవైభవం తెచ్చేందుకు చేస్తున్న యత్నాలలోభాగంగా విజయమ్మ, వారి కుమారుడు రితేష్‌లు తీవ్రంగా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తూ గెలుపువైపు ప్రయత్నాలుసాగిస్తున్నారు. గత నాలుగు దఫాలుగా 20 సంవత్సరాలుగా బద్వేలు నియోజకవర్గాన్ని వైసీపీ తన ఖాతాలో వేసుకున్నప్పటికీ నేడు జరిగే ఎన్నికలు మాత్రం ప్రతిష్టాత్మకంగా సాగుతాయని పోటీ బలంగా ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ తరపున విజయజ్యోతిలు పోటీచేస్తున్నారు. బద్వేలులో త్రిముఖ పోటీ మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పవచ్చు2014లో టీడీపీ తరపున పోటీచేసి వైసీపీకి ముచ్చెమటలు పుట్టించిన విజయజ్యోతి నేడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేయడంతో త్రిముఖ పోటీ ఏర్పడింది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభావం పెద్దగా లేకపోయినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి విజయజ్యోతి సుపరిచితురాలు కావడంతో త్రిముఖ పోటీ ఏర్పడే అవకాశం ఉంది. అయితే గత ఉప ఎన్నికలలో భారీ మెజార్టీతో వైసీపీఅభ్యర్థి గెలుపొందిన నేపథ్యంలో టీడీపీ అంచనాలు మార్చుకుని ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళుతోంది. దీనికితోడుజనసేన ప్రత్యేక గుర్తింపు తెచుకునేందుకు కాపు నాయకులంతా ఒక తాటికి రావాలని పిలుపు నివ్వడంతో కొన్నిగ్రామాలలోకాపు ఓట్లపై కూటమి అభ్యర్థికి బలం చేకూర్చే అవకాశంలేకపోలేదు. బీజేపీ, టీడీపీ, జనసేన మూడు పార్టీలు తీవ్రంగా గెలుపుకోసం ప్రయత్నాలు సాగిస్తుండగా వైసీపీ కూడా అదేరీతిలో తేలికగా తీసుకోకుండా మెజార్టీని తెచ్చే ప్రయత్నంలో నిమగమయ్యారు.







# పాడేరు ఎమ్మెల్యే పీఠంపై నువ్వా..నేనా!

(పాడేరు/ ప్రభాతవార్త)

పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ సారి ఎన్నికల్లో ఎమ్మెల్యే పీఠం కైవశం చేసుకొని తమ సత్తాచాటాలని ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.ఆదిశగా పాడేరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి ఈశ్వరి, ఇటీవల వైసిపి పార్టీకి రాజీనా మా చేసిన కాంగ్రెస్ పార్టీలోకిచేరి పాడేరుకాంగ్రెస్ ఎమ్మెల్యే టిక్కెట్ సాధించిన సతక బుల్లిబాబు, కాంగ్రెస్ టిక్కెట్ ఆశించి భంగపడిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంతల సుబ్బారావు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నారు. పాడేరు అసెంబ్లీ నుంచి 16 మంది అభ్యర్థులు ఎన్నికలబరిలో ఉన్నా ఆ నలుగురు అభ్యర్థుల మధ్యే తీవ్ర పోటీ నెలకొని ఉంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సతక బుల్లిబాబు అర్భాటాలకు పోకుండా నియోజకవర్గ గ్రామాల్లో పర్యటిస్తూ తన సామాజిక వర్గాన్ని ఇతరవర్గాలను సమీకరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఉన్నారు. వైసిపిలో సుదీర్ఘంగాఉన్న సతక బుల్లిబాబు పార్టీ నుంచి బయటకు రావడంతో పార్టీలో ఉన్న కొన్ని వర్గాల ప్రజలను తనకు మద్దతు ఇవ్వాలని తనకు ఓటు వేసి గెలిపించాలంటూ ప్రచారం నిర్వహిస్తూ ఉన్నారు.అలాగే కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బరిలో ఉన్న వంతల సుబ్బారావు కాంగ్రెస్ తనకు టిక్కెట్ ఇవ్వకుండా అన్యాయం చేసిందంటూ తనకు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కేడర్ మద్దతు ఇవ్వాలని తన సమాజిక వర్గ ఓటర్లను విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ముందుకు వెళుతున్నారు.అయితే ప్రధానంగా ఈ ఎన్నికలను వైసిపి-తెలుగుదేశం పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని విస్తృతంగా నియోజకవర్గాంలో ఉన్న అన్ని మండలాల్లో రోడ్ షోలు, బహిరంగ సమావేశాలు,సమావేశాలు ఇంటింటి ప్రచారాలు చేస్తూ అభ్యర్థులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు విస్తృతంగా ప్రచారం చేస్తూ వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,నవరత్నాలు ఇంటి ముంగడకే పథకాలు అందజేయడం కొత్త మేనిఫెస్టోపై విస్తృతంగా ప్రచారం చేస్తూ ఉన్నారు.ఎన్డీయే కూటమి అభ్యర్థి గిడ్డి ఈశ్వరి కూటమి పార్టీలు జనసేన, బిజెపి మద్దతుతో ఎన్నికల ప్రచారం చేస్తూ రోడ్ షోలు, బహిరంగ సభలు, సమావేశాలు, గ్రామాల్లో ప్రచారాలుచేస్తూ అలాగే కూటమి ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళుతున్నారు.ఈ ఎన్నికలను వైసిపి,టిడిపిలకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. వైసిపి అవిర్భావం నుంచి పాడేరుఅసెంబ్లీ పీఠం వైసిపి కైవసం చేసుకుంటూ వస్తు ఉంది.అయితే రాష్ట్ర విభజన అనంతరం 2014,2019 ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులుగా గిడ్డి ఈశ్వరి,కొట్టగుల్లి భాగ్యలక్ష్మి విజయం సాధించారు.అయితే ప్రస్తుతం కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న గిడ్డి ఈశ్వరి 2014లో వైసిపి తరుపునపోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందగా 2019లో వైసిపి నుంచి టిడిపిలోకి చేరి పాడేరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి వైసిపి అభ్యర్థి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చేతిలో ఓటమి పాలయ్యారు.

## రెండు సార్లు కూడా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం ముఖ చిత్రం

చింతపల్లి, పాడేరు నియోజకవర్గాలుగా ఉండేవి. చింతపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు, గొలుగొండ మండలాలు ఉండేవి. పాడేరు నియోజకవర్గ పరిధిలో పాడేరు, జి.మాడుగుల, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలు ఉండేవి. 1967 సంవత్సరంలో పాడేరు, చింతపల్లి నియోజకవర్గాలు పూర్వంనుంచి ఉండేవి. 2009లో రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్వ్యభజనలో చింతపల్లి నియోజకవర్గం రద్దయింది. దీంతో పునర్వ్యభజనలో భాగంగా పాడేరు, అరకు అసెంబ్లీ కొత్త నియోజకవర్గాలుగా ఏర్పాడ్డాయి. దీంతో పాడేరు నియోజకవర్గ పరిధిలో పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జీకే వీధి, కొయూ ్యరు మండలాలతో పాడేరు నియోజకవర్గం ఏర్పడింది. అరకునియోజకవర్గపరిధిలో అరకు, దుంబ్రిగుడ, అనంతగిరి, హుకుం పేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలు కలిసి అరకు నియోజకవర్గంగా ఏర్పడింది.

## పాడేరు శాసన సభ్యుల వివరాలు

1967 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాడేరు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీకి చెందిన తమర్బ చిట్టినాయుడు 1972 సంవత్సరంలో జరిగిన ఎన్నికలకు పాడేరు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన తమర్బ చిట్టినాయుడు మళ్లీ ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలుపొందారు. 1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనతాపార్టీ తరపున పోటీ చేసిన గిడ్డి అప్పలనాయుడు పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌పార్టీ తరపున తమర్బ చిట్టినాయుడు బరిలోకిదిగి మూడో సారి పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందారు. పాడేరు నియోజకవర్గ చరిత్రలో తమర్బ చిట్టినాయుడు 3 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1985 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నికల బరిలో దిగి పాడేరు ఎమ్మెల్యేగా గెలిచారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున మత్స్యరాస బాల రాజు కాం గ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి పాడేరు ఎమ్మెలే ్యగా గెలుపొందారు. అలాగే చింతపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి పసుపులేటిబాలరాజు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994 ఎన్నికల్లో టీడీపీ నుంచి కొట్టగుల్లి చిట్టినాయుడు పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు.






తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

13-5-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 103 పేజీలు: 8+8 వెల: 6.50




యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి

ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం

స్కూలుకి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000

బాబు సూపర్ 6

ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు

ప్రతి మహిళకి నెలకు రూ.1,500

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

పూర్తి మేనిఫెస్టో కోసం స్కాన్ చేయండి

## ప్రియమైన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నమస్కారం!

"సూపర్ 6 పథకాల గురించి రాష్ట్రంలో ప్రతి ఇంటా మహిళలు చర్చించుకుంటున్నారని తెలిసి చాలా సంతోషించాను. అలాగే **ఈ ఏప్రిల్ నుంచే పింఛన్‌ను నెలకు రూ.4000లకు పెంచి ఇస్తామని హామీ ఇచ్చాం. మూడు నెలలకు కలిపి జులై 1వ తేదీన రూ.7,000లను మీకు చెల్లిస్తాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తాం. పెన్షన్ కూడా నెలనెలా ఇంటి దగ్గరే అందజేస్తాం.**

రూ.13 లక్షల కోట్లకు పైగా అప్పులున్న రాష్ట్రంలో వీటి అమలు సాధ్యమా అంటే... ముమ్మాటికీ సాధ్యమే. ఇది మాకు కొత్త కాదు. నేను మొదటిసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయినప్పుడు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి. ఆ క్లిష్ట పరిస్థితులను అధిగమించి, ఎలాంటి అభివృద్ధిని అందించామో మీరు చూశారు. కట్టుబట్టలతో అమరావతికి వచ్చాక కాలూ చెయ్యీ కూడదీసుకుంటూనే, ఎన్ని పథకాలు అమలు చేసుకున్నామో, సంపన్న రాష్ట్రాలతో పోటీపడి అభివృద్ధిలో ఎలా దూసుకువెళ్లామో కూడా మీకందరికీ తెలుసు.


రాష్ట్రంలో ఏర్పాటవబోతున్న ఎన్డీయే ప్రభుత్వానికి ప్రధాని మోదీ సంపూర్ణ సహకారం ఉంటుంది. కేంద్ర నిధులను సక్రమంగా వినియోగించుకుంటే ఎంతో అభివృద్ధిని సాధించవచ్చు. మన రాష్ట్రం రత్నగర్భ. మన యువతకు నైపుణ్యాలు అందించి, అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేసి... భరోసా ఇస్తే పారిశ్రామిక పెట్టుబడులు వస్తాయి. వాటితో లక్షల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఆ సంస్థల నుంచి రాష్ట్రానికీ ఎంతో ఆదాయం వస్తుంది.

ప్రభుత్వానికి సంపదను సృష్టించడం చేతనైతే ప్రజలను పన్నుల రూపంలో పీడించనవసరం లేదు. ప్రతి పైసా అత్యంత బాధ్యతగా ఖర్చు చేస్తాము. అంతే కాదు... సంపదను సృష్టించడానికి మా దగ్గర స్పష్టమైన విజన్ ఉంది. నిర్దిష్టమైన ప్రణాళికలు ఉన్నాయి. కేంద్ర సహకారం ఉంటుంది. ప్రతి హామీనీ నిలబెట్టుకోవడమే కాదు, మరింత మెరుగైన సంక్షేమాన్ని అందిస్తానని హామీ ఇస్తున్నాను.

మరో ముఖ్యవిషయం... **రాష్ట్రంలో అన్ని వర్గాల వారినీ భయాందోళనలకు గురిచేస్తున్న 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను తక్షణమే రద్దు చేస్తాం. మీ ఆస్తులకు రక్షణ కల్పిస్తాం.**

కూటమిని ఆశీర్వదించండి.

ఇట్లు **మీ నారా చంద్రబాబు నాయుడు**




No. 1712/Elec.A/A2/2024-75

# బాబును మళ్ళీ రప్పిద్దాం

13-5pg-II-8exHMNWJQEK.qxdO/P:13-5pg-II-8exHMNWJQEK.qxd 1/1/02 8:10 AM Page 1





# దేశవాళీ క్రికెట్‌లో ప్రక్షాళన

## ఇక రెండు దశలుగా రంజీ ట్రోఫీ

## సీకే నాయుడు ట్రోఫీలో టాస్ పద్ధతి రద్దు

## ప్రతిపాదనలు చేసిన వర్కింగ్ గ్రూప్

**ఢిల్లీ:** ఈ ఏడాది నుండి దేశవాళీ క్రికెట్‌లో మార్పులు చోటు చేసుకోనున్నాయి. దేశవాళీ క్రికెట్‌లో ప్రతిష్టాత్మక రంజీ సీజన్‌ను ఇక ఉండి రెండు దశలుగా నిర్వహించనుంది. ఇందులో భాగంగా సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్, జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) అధిపతి వీవీఎస్ లక్ష్మణ్, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు జీఎం అభయ్ కురువిల్లా నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్ తమ ప్రతిపాదనలను బీసీసీఐకు సమర్పించింది.

ఈ మేరకు దేశవాళీ క్రికెట్ క్యాలెండర్‌ను పునర్వ్యవస్థీకరించడం కోసం ముసాయిదా ప్రతిపాదనలను బోర్డు అపెక్స్ కౌన్సిల్‌కు పంపించారు. ఈ వర్కింగ్ గ్రూప్ ప్రతిపాదించిన సిఫారసుల మేరకు 2024-25 సీజనుకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా విడుదలకానప్పటికీ రంజీ ట్రోఫీని ఒకే సారి కాకుండా రెండు దశల్లో జరపాలని క్రికెట్ నియంత్రణ బోర్డు ప్రతిపాదించింది. అక్టోబరు రెండో వారం నుండి ముందుగా ఐదు లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. అంతేకాకుండా మ్యాచ్‌ల మధ్య నాలుగు రోజుల పాటు విరామం ఉంటుంది. గత సీజనులో మ్యాచ్ మధ్య మూడు రోజుల విరామం మాత్రమే ఉండటంతో ఆటగాళ్లకు తగినంత విశ్రాంతి అభించలేదు. ఈ పరిస్థితుల్లో మ్యాచ్‌ల మధ్య విరామం పెంచితే ప్లేయర్లు కోలుకోవడానికి, సీజన్ ఆసాంతం అత్యుత్తమ ప్రదర్శనను కొనసాగించడానికి ఆటగాళ్లకు ఇది ఉపయోగపడుతుందని భావిస్తోంది. దులీప్ ట్రోఫీతో సీజన్ మొదలవుతుందని తెలిపింది. ఆ తర్వాత ఇరానీ కప్ జరగనుంది. అనంతరం రంజీ ట్రోఫీలో భాగంగా ప్రతి జట్టు తమ తొలి ఐదు లీగ్ గేములను ఆడతాయి. అవి ముగిశాక సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే టోర్నీ ఉంటుంది. చివర్లో మళ్లీ రంజీ రెండో దశను నిర్వహించేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో నవంబరు మధ్య నుండి జనవరి ఆరంభం వరకూ సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజరే ట్రోఫీ పరిమితి ఓవర్ల మ్యాచ్‌లు జరుగుతాయి. ఇవి ముగిసిన తదుపరి రంజీ ట్రోఫీ చివరి రెండు లీగ్ రౌండ్లతో పాటు, నాకౌట్ మ్యాచ్‌లు కూడా మార్చి తొలి వారం వరకూ జరుగుతాయి. ఉత్తర భారతదేశంలో శీతాకాలంలో ప్రతికూల వాతావరణం వల్ల ఇబ్బందులు ఎదురవుతుండటం ఈ మార్పులకు ప్రధాన కారణం. ఇది ఇలా ఉండగా, సీకే నాయుడు ట్రోఫీలో ప్రయోగాత్మకంగా టాస్ పద్ధతిని ఎత్తివేయనున్నారు. దీంతో పర్యాటక జట్టుకు తమ ఇష్ట ప్రకారం బ్యాటింగ్ లేదా బౌలింగ్ తీసుకునే అవకాశం ఉంటుంది. ఇది విజయవంతం అయితే రంజీల్లోనూ ఈ విధానాన్ని అమలు చేస్తారు. ఈ సందర్భంగా బోర్డు కార్యదర్శి జై షా ఒక ప్రకటనలో ఈ ప్రతిపాదనలకు భారత్ క్రికెట్ బోర్డు అపెక్స్ కౌన్సిల్ ఆమోద ముద్ర వేయాల్సి ఉందన్నారు. సీకే నాయుడు ట్రోఫీలో టాస్‌ను ఉపయోగించకుండా పర్యాటక జట్టు అభీష్టం మేరకు మ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు ప్రతిపాదించడం జరిగిందని వెల్లడించారు.



# ఒలింపిక్స్ క్వాలిఫయర్స్‌లో సత్తా చాటిన భారత్

**ఢిల్లీ:** వరల్డ్ ఒలింపిక్స్ గేమ్స్ క్వాలిఫయర్స్ టోర్నమెంట్‌లో భారత్ తన సత్తా చాటింది. టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా భారత్ యువ మహిళా రెజ్లర్ నిషా దహియా 68 కిలోల విభాగంలో తన ప్రతిభను చాటింది. ఈ విభాగంలో ఫైనల్స్‌కు దూసుకెళ్లి భారత్‌కు పారిస్ ఒలింపిక్స్‌లో బెర్త్ అందించింది. సెమీ ఫైనల్లో నిషా 8-4తో రొమేనియాకు చెందిన అలెగ్జాండ్రా ఏంజెల్‌ను చిత్తు చేసింది. అంతకు ముందు క్వార్టర్స్‌లో నిషా 7-4తో చెక్‌కు చెందిన అడెలా హాన్‌జికోవాపై గెలిచింది. మహిళల రెజ్లింగ్‌లో భారత్‌కు ఇది ఐదో ఒలింపిక్ కోటా కావడం విశేషం. ఇప్పటికే 50 కిలోల విభాగంలో వినేశ్ ఫోగట్, 53 కిలోల విభాగంలో అంతిమ్ పంగల్, 57 కిలోల విభాగంలో అన్షు మాలిక్, 76 కిలోల విభాగంలో రితికా హుడా పారిస్ విశ్వ క్రీడలకు బెర్త్ సాధించారు. మరోపక్క వరల్డ్ క్వాలిఫయింగ్ టోర్నీకి భారత్ తరపున తొలి పురుష రెజ్లర్‌కు అవకాశం దక్కింది. వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో భాగంగా ఇస్తాంబుల్‌లో జరుగుతున్న ఫ్రీ స్టయిల్ విభాగంలో భారత్ యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ అదగొట్టాడు. ఈ టోర్నీలో అమన్ 57 కిలోల విభాగం సెమీస్‌లో 12-2 తేడాతో ఉత్తర కొరియాకు చెందిన చోంగ్‌సంగ్ హ్యాన్‌ను ఓడంచి ఫైనల్‌కు అర్హత సాధించాడు. దీంతో ఒలింపిక్స్ రెజ్లింగ్ పురుషుల కేటగిరిలో భారత్‌కు తొలి బెర్తు ఖాయమైంది. 65 కిలోల విభాగంలో సుజీత్ కల్కల్ సెమీస్‌లో 16తో మంగోలియాకు చెందిన ఒచిర్ చేతిలో ఓడాడు. దీపక్ పునియా 86 కేజీల విభాగంలోను, సమిత్ మాలిక్ 125 కేజీల విభాగంలో తొలి రౌండ్‌లోనే ఓడిపోయి ఇంటిముఖం పట్టారు. ఇక జైదీప్ అహ్లావత్ 74 కిలోల విభాగంలో క్వార్టర్స్‌లో పరాభవం పాలయ్యాడు.

# రాజస్థాన్‌పై చెన్నై కింగ్స్ ఘన విజయం

## స్వల్ప లక్ష్యాన్ని 18.2 ఓవర్లలో ఛేదించిన కింగ్స్



**ఢిల్లీ:** ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే గెలవక తప్పని పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ పంజా విసిరింది. లో స్కోర్ మ్యాచ్‌లో టేబుల్ టాపర్ రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తుగా ఓడించింది. రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 141 పరుగుల లక్ష్యాన్ని 5 వికెట్ల తేడాతో 18.2 ఓవర్లలో 145 పరుగులు చేసి విజయం సాధించింది. ఓవైపు వికెట్లు పడుతున్నా రుతురాజ్ గైక్వాడ్ 41 బంతుల్లో 42 పరుగులు, ఒక ఫోరు, 2 సిక్స్‌లతో నాటౌట్‌గా కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. కీలక ఆటగాళ్లు విఫలమైనా డారిల్ మిచెల్ 13 బంతుల్లో 22 పరుగులు, 4 ఫోర్లు, రచిన్ రవీంద్ర 18 బంతుల్లో 27 పరుగులు, ఒక ఫోర్లు, 2 సిక్స్‌ల మెరుపులతో చెన్నై 5 వికెట్ల తేడాతో గెలిచి 14 పాయింట్లు సాధించింది. ఇక శివం దూబే 11 బంతుల్లో 18 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్, రవీంద్ర జడేజా 6 బంతుల్లో 5 పరుగులు, సమీర్ రిజ్వీ 8 బంతుల్లో 15 పరుగులు, 3 ఫోర్లు, మోయిన్ అలీ 13 బంతుల్లో 10 పరుగులతో తలా ఓ చేయి వేసి జట్టును విజయ తీరాలకు చేర్చారు. ఇక బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న రాజస్థాన్ రాయల్స్‌ను ఓ అన్ క్యాప్‌డ్ ప్లేయర్ వణికించాడు. ఢిల్లీ పేసర్ సిమర్‌జిత్ సింగ్ తన సత్తా ఏంటో చూపెట్టాడు. యశస్వి, బట్లర్, శాంసన్ ఇలా ముగ్గురు టాపార్డర్ బ్యాటర్లను ఔట్ చేసి రాజస్థాన్ రాయల్స్‌ను చావు దెబ్బ కొట్టాడు దీంతో రాజస్థాన్ రాయల్స్ 141 పరుగుల తక్కువ స్కోరుకే పరిమితమైంది. రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్లలో పరాగ్ 47 పరుగలతో నాటౌట్‌గా ఒక్కడే పర్వాలేదనిపించాడు. చెన్నై చెపాక్ వేదికగా ఆదివారం టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. సంజు 19 బంతుల్లో 15 పరుగులతో స్కోరు బోర్డును నడిపించాడు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ 21 బంతుల్లో 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టగా, జోస్ బట్లర్ 25 బంతుల్లో 21 పరుగులు, రెండు ఫోర్లతో ఇన్నింగ్స్‌ను నెమ్మదిగా ఆరంభించారు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో వేగంగా పరుగులు రాబట్టలేకపోయారు. పవర్ ప్లేలో రాజస్థాన్ రాయల్స్ 42 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం బాల్ చేతికందుకున్న సిమర్‌జిత్ వరుస ఓవర్లలో యశస్వి జైస్వాల్, జోస్ బట్లర్‌ను పెవిలియన్ చేర్చాడు. దీంతో 100 లోపే మూడు వికెట్లు కోల్పోయింది. అనంతరం క్రీజులోకి వచ్చిన రియన్ పరాగ్ 35 బంతుల్లోన 47 పరుగులు, ఒక ఫోరు, 3 సిక్స్‌లతో నాటౌట్‌గా ఉండగా, ధ్రువ్ జురెల్ 18 బంతుల్లో 28 పరుగులు, ఒక ఫోరు, రెండు సిక్స్‌లతో అద్భుతంగా పోరాడారు. దాంతో నిర్ణీ ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 141 పరుగులు కొట్టిన సంజూ సేన చెన్నై సూపర్ కింగ్స్‌కు ఒక మోస్తరు లక్ష్యాన్ని నిర్ధేశించింది.

## మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసు:

# బ్రిజ్‌భూషణ్‌కు ఎదురుదెబ్బ!

**ఢిల్లీ:** మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసులో భారత్ రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్‌ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్‌కు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. అతడిపై మహిళా రెజ్లర్ల లైకింగ్ వేధింపులకు సంబంధించి నేరాభియోగాలు నమోదు చేయాలని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు పోలీసులను ఆదేశించింది. అందుకు తగినన్ని సాక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. సెక్షన్ 354 (మహిళల నిరాడంబరతకు భంగం కలిగించడం), సెక్షన్ 354 ఎ (లైంగిక వేధింపులు), సెక్షన్ 506 (నేరపూరిత బెదిరింపు) కింద అభియోగాలను నమోదు చేయాలని కోర్టు సూచించింది. అలాగే భారత్ రెజ్లింగ్ సమాఖ్య మాజీ సహాయ కార్యదర్శి వినోద్ టోమర్‌పైనా అభియోగాలు నమోదు చేయాలని ఆదేశించింది.




తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది. కాగా రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాల నేపథ్యంలో మాజీ ఎంపి కూడా అయిన బ్రిజ్ భూషణ్‌పై త్వరలో విచారణ ప్రారంభం కానుంది. బ్రిజ్ భూషణ్ వేధింపులకు వ్యతిరేకంగా స్టార్ రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, బజరంగ్ పూనియాతో సహా పలువురు ఏడాది పాటు ఢిల్లీలో ఆందోళనలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కాగా రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలపై సాక్షి మాలిక్, బజరంగ్ స్పందిస్తూ ఇది మహిళా రెజ్లర్ల విజయమన్నారు. ఈ దేశ కుమార్తెలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కోర్టు నిర్ణయం వారికి ఊరట నిస్తుందని అభివర్ణించారు. మహిళా రెజ్లర్లను ట్రోల్ చేసినందుకు సిద్ధపడాలని, సత్యమేవ జయతే అని వ్యాఖ్యానించారు.

# ఆర్థిక లోపాలకూ ట్రీట్‌మెంట్ ఉంది..

## ఒకేసారి మీ క్రెడిట్ స్కోర్ పెరిగే ఏకైక మార్గం..

**న్యూఢిల్లీ, మే 12:** వ్యాపారంలో రాణించడానికి స్థిరాస్తిని కొనుగోలు చేయడానికి మనం సాధారణంగా రుణాలపై ఆధారపడతాం. ఆ రుణాలను పెట్టుబడిగా మార్చి జీవితంలో ముందుకు సాగుతాం. ముఖ్యంగా వివిధ బ్యాంకులను సంప్రదించి, వాటి వడ్డీరేట్లను పరిశీలించి రుణాలు తీసుకుంటాం. మీ దగ్గర ఉన్న అన్ని పత్రాలతో పాటు సిబిల్ స్కోర్ కూడా ఉండాలి. ఇది మీ ఆర్థిక క్రమశిక్షణను సూచిస్తుంది. మీరు రుణాన్ని తిరిగి సక్రమంగా చెల్లించగలిగే స్థాయిని తెలియ చేస్తుంది. గతంలో తీసుకున్న రుణాలను, ఇతర ఆర్థిక సంబంధ వ్యవహారాలను చక్కగా చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ బాగుంటుంది. లేకపోతే తక్కువగా ఉంటుంది.




స్కోర్ తక్కువగా ఉంటే మీకు రుణాలు మంజూరు కావు. కాబట్టి దానిని పెంచుకునేందుకు ప్రయత్నించాలి. కొందరికి ఆర్థిక చెల్లింపుల విషయాలపై సరైన అవగాహన ఉండదు. సిబిల్ స్కోర్‌ను పెంచుకోవడానికి చాలా ఇబ్బందిపడతారు. అలాంటి వారికి క్రెడిట్ కౌన్సెలింగ్ చాలా ఉపయోగంగా ఉంటుంది. క్రెడిట్ కౌన్సెలింగ్ అనేక సెషన్లలో ఉంటుంది. దీని ద్వారా మీరు ఆర్థిక నిర్వహణ, బడ్జెట్‌ను రూపొందించడం, రుణాన్ని తిరిగి చెల్లించడం తదితర వాటికి సంబంధించి సలహాలు పొందుతారు. వాటిని ఆచరణలో పెడితే ఆర్థిక క్రమశిక్షణ ఏర్పడి, మీ క్రెడిట్ స్కోర్ కూడా పెరిగే అవకాశం ఉంటుంది. ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచుకోవడానికి ఆసక్తి ఉన్న రుణగ్రహీతలకు క్రెడిట్ కౌన్సెలింగ్ చాలా ఉపయోగపడుతుంది. అందుకు ఉత్తమమైన క్రెడిట్ కౌన్సెలింగ్ ఏజెన్సీని ఎంచుకోవడంతోపాటు వారు ఇచ్చేసలహాలు, సూచనలు జాగ్రత్తగా పాటిం చడం చాలా ముఖ్యం. క్రెడిట్ కౌన్సెలింగ్ ఏజెన్సీ మిమ్మల్ని డెట్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌లో నమోదు కావాలని కోరే అవకాశం ఉంటుంది. దాని ప్రకారం మీరు క్రెడిట్ కౌన్సెలింగ్ ఏజెన్సీకి నెలవారీ చెల్లింపులు చేస్తారు. అంగీకరించిన ప్లాన్ ప్రకారం ఏజెన్సీ మీ రుణదాతలకు నిధులను పంపిణీ చేస్తుంది. డిఎంపిలో నమోదవ్వడం వల్ల మీ క్రెడిట్ స్కోర్‌పై కొద్దిగా ప్రతికూల ప్రభావం చూపవచ్చు. కానీ డిఎంపి ద్వారా స్థిరమైన చెల్లింపులు జరిగి తే మీ క్రెడిట్ స్కోర్ క్రమంగా మెరుగుపడుతుంది. క్రెడిట్ కౌన్సెలింగ్ వివిధ సెషన్లలో ఉంటుంది. మీకు ఆర్థిక నిర్వహణ, బడ్జెట్ రూపొందించడం, రుణాన్ని తిరిగి చెల్లించడం తదితర వాటిపై సూచనలు అందిస్తారు. మీరు బడ్జెట్ ఎలా ప్లాన్ చేసుకోవాలో, సకాలంలో చెల్లింపులను ఎలా చేయాలో నేర్చుకుంటే, అది మీ క్రెడిట్‌యోగ్యతను మంచిగా ప్రభావితం చేస్తుంది. మీరు క్రెడిట్ కౌన్సెలింగ్‌కు వెళ్లినప్పుడు ఏజెన్సీ మీ క్రెడిట్ నివేదికను సమీక్షించవచ్చు. దీనినే సాఫ్ట్ ఎంక్వైరీ అని కూడా పిలుస్తారు. సాధారణంగా మీ క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేయదు. అయితే మీరు రుణ నిర్వహణ ప్రణాళిక, క్రెడిట్ కౌన్సెలర్ సిఫార్సు చేసిన ఇతర ఆర్థిక ఉత్పత్తుల కోసం దరఖాస్తు చేస్తే కొంచెం హార్డ్ ఎంక్వైరీలకు దారి తీయవచ్చు. అప్పుడు మీ క్రెడిట్ స్కోర్‌పై స్వల్ప, తాత్కాలిక ప్రభావం పడుతుంది. మీ క్రెడిట్ రిపోర్ట్‌లో ఆలస్యమైనచెల్లింపులు, సేకరణఖాతాల వంటి ప్రతికూల అంశాలను పరిష్కరించడంలో కౌన్సెలింగ్ మీకు సహాయపడుతుంది. ప్రతికూల సమాచారాన్ని తీసివేయడానికి, రుణదాతలతో వివాదాస్పద లోపాలు, చర్చలు చేయడానికి దారి చూపుతుంది.

# ఇన్విట్ లాట్ సైజ్‌ను తగ్గించేందుకు సిద్ధమైన సెబి!

**ముంబై, మే 12:** రిట్, ఇన్విట్ వంటి ఎంపికలలో పెట్టుబడి అవకాశాల కోసం చూస్తున్న పెట్టుబడిదారులు త్వరలో కొన్ని శుభవార్తలను అందుకోవచ్చు. ఈ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లలో పెట్టుబడిని సులభతరం చేయడానికి, లిక్విడిటీని ప్రోత్సహించడానికి నిబంధనలలో కొన్ని మార్పులు తీసుకురావడానికి సెబి సిద్ధమైంది. సెబి ముఖ్యమైన ప్రతిపాదన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ అంటే ఇన్విట్. ప్రైవేట్‌గా ఉంచిన ఇన్విట్ లాట్ పరిమాణాన్ని రూ.25 లక్షలకు తగ్గించాలని రెగ్యులేటర్ ప్రతిపాదించింది. ప్రస్తుతం అటువంటి ఇన్విట్ పరిమాణం రూ.కోటిగా ఉంది. లాట్ పరిమాణం తగ్గినట్లయితే ప్రైవేట్ ఇన్విట్‌లో పెట్టుబడిదారుల పరిధి పెరుగుతుంది. ఇది చివరికి లిక్విడిటీనిపెంచడంలో సహాయకరంగా ఉంటుంది. లాట్ పరిమాణాన్ని తగ్గించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని సెబి అభిప్రాయపడింది. దీంతో ఎక్కువ మంది పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడానికి అవకాశం పొందుతారు. ఇది పెట్టుబడిదారులకు మెరుగైన రిస్క్ మేనేజ్‌మెంట్‌లో సహాయపడే అవకాశం ఉంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ అంటే ఇన్విట్, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ అంటే రిట్ స్టాక్స్ లాంటివి. వారి ఇష్యూని తీసుకురావడం ద్వారా పబ్లిక్ ఇన్వెస్టర్ల నుంచి డబ్బుసేకరిస్తారు. వారి యూనిట్లు స్టాక్స్ లాగా వర్తకం అవుతాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంబంధిత ప్రాజెక్ట్‌లలో పెట్టుబడి పెట్టే ట్రస్టులను ఇన్విట్‌లు అంటారు. అయితే రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టే ట్రస్టులను రిట్స్ అంటారు. ఈ ఎంపికలలో పెట్టుబడిని సులభతరం చేయడానికి అనేక మార్పులను ప్రతిపాదిస్తూ సెబి ఒక కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేసింది. దీనిపై ప్రజలు మే 30, 2024 వరకు ప్రతిపాదనలపై తమ అభిప్రాయాలను తెలియ చేయవచ్చు. పరిమాణాన్ని తగ్గించడం ద్వారా కనీస అవసరమైన పెట్టుబడి మొత్తం తగ్గుతుంది. ఇది కొత్త పెట్టుబడి దారులకు అవకాశాలను మెరుగు పరుస్తుందని సెబి అభిప్రాయపడింది.



# వాణిజ్యం

# 50% రిటైల్ సంస్థలు ఫ్రెషర్స్‌పై ఫోకస్

**ముంబై, మే 12:** దేశంలో 50శాతానికి పైగా రిటైల్ సంస్థలు ఈ యేడాది గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఫ్రెషర్లను నియమించుకోవడానికి ఆసక్తి కలిగి ఉన్నాయని ఒక నివేదిక వెల్లడిం చింది. అలాగే ప్రతి ఐదుగురిలో ఇద్దరు అను భవజ్ఞులైన నిపుణులను రిక్రూట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాయని పేర్కొంది. 2023లో రిటైల్ పరిశ్రమ కొత్త ఉద్యోగ దరఖాస్తుల్లో 8శాతం గణనీయమైన పెరుగుదలను చవి చూసింది. డిమాండ్ దాదాపు 18శాతం పెరిగింది. ఈ రంగంలో ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉండడం వల్ల దరఖాస్తులు క్రమంగా పెరుగుతున్నాయని నివేదిక తెలిపింది. ముఖ్యంగా 86.86 శాతం మంది దరఖాస్తుదారులు 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు. రిటైల్‌లో కెరీర్‌ల పట్ల యువతలో బలమైన ఆసక్తి ఉందని ఈ లెక్కలను చూస్తే అర్థం అవుతుందని నివేదిక పేర్కొంది. దేశంలోని టైర్-1నగరాలు ఉద్యోగార్థులకు కేంద్రాలుగా ఉద్భవించాయి. మొత్తందరఖాస్తుదారుల్లో ఈ నగరాల వాటా 58.49శాతంగా ఉంది. తర్వాత టైర్-2, టైర్-3 పట్టణాలున్నాయి. రిటైల్‌లో ఎక్కువ ఉద్యోగాలు ఫ్రంట్‌లైన్ సేల్స్ లేదా కస్టమర్ సపోర్ట్ విభాగాల్లో ఉన్నాయి. ఈ ఉద్యోగాల్లో చేరడం ద్వారా తర్వాత సాధారణ వ్యాపార కార్యకలాపాల పర్యవేక్షణ వంటి పెద్ద స్థాయి వైపు వెళ్లడానికి అవకాశం ఉంటుందని కూడా ఆ నివేదిక అభిప్రాయపడింది. రిటైల్, ఇ-కామర్స్ రంగాలలో వృద్ధి, సామర్థ్యాన్ని పెంచడంలో టెక్ అడాప్షన్ కీలకమైన అంశంగా ఉద్భవించింది. అధికవృద్ధితో ఉన్న వ్యాపారాలు అధిక స్థాయి సాంకేతికతను స్వీకరిస్తున్నాయని, ఖర్చులను తగ్గించడంలో, జాబితాను నిర్వహించడంలో, వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడంలో కొత్త సాంకేతికతను రిటైల్ సంస్థలు అందిపుచ్చుకున్నాయని నివేదిక పేర్కొంది.




# దేశీయ బొమ్మల ఎగుమతుల్లో మందగమనం

**న్యూఢిల్లీ, మే 12:** దేశీయ బొమ్మల పరిశ్రమ ఒకప్పుడు చైనా బొమ్మలతో నిండిపోయేవి. అయితే స్థానిక బొమ్మల తయారీ ప్రోత్సాహానికి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో పరిశ్రమ క్రమంగా వృద్ధి చెందుతోంది. అయితే తాజా నివేదిక ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత బొమ్మల ఎగుమతులు స్వల్పంగా తగ్గాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో 153.89 మిలియన్ డాలర్లనుంచి 2023-24లో 152.34 మిలియన్ డాలర్లకు స్వల్పంగా తగ్గాయి. పరిశ్రమలో తప్పనిసరి నాణ్యతా నియంత్రణ ఉత్తర్వులు అమల్లోకి వచ్చినప్పటికీ భారత బొమ్మల పరిశ్రమ పెద్దగా ప్రయోజనం పొందలేదని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) అభిప్రాయపడింది. ప్రధానంగా స్థానిక పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు, భద్రతను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికీ దేశీయ ఎగుమతులు భారీ స్థాయిలో పెంచలేకపోయాయని పేర్కొంది. ఇదే సమయంలో దిగుమతులు 2022-23లో 62.37 మిలియన్ డాలర్ల నుంచి 2023-24లో 64.92 మిలియన్ డాలర్లకు పెరిగాయి. భారత్ చైనా నుంచి వచ్చే నాసిరకం దిగుమతులను నియంత్రించగలిగినప్పటికీ దేశం నుంచి ఎక్కువ ఎగుమతులను సాధించలేకపోయిందని వ్యవస్థాపకుడు తెలిపారు. ముఖ్యంగా చైనా నుంచి వచ్చే నాసిరకం బొమ్మల దిగుమతులను అరికట్టేందుకు, దేశీయ పరిశ్రమ బలోపేతానికి ప్రభుత్వం 2020లో కీలక చర్యలు తీసుకుంది. అయితే పరిశ్రమ అభివృద్ధికి మరింత సమగ్రమైన విధానం అమలు చేయాల్సి ఉందని పేర్కొన్నారు.



# ఐటి పోర్టల్‌లో కొత్త ఇ-ప్రొసీడింగ్స్..

**న్యూఢిల్లీ, మే 12:** ఆదాయ పన్నువిభాగం నుంచి పన్ను చెల్లింపుదారులకు అప్పుడప్పుడు నోటీసులు అందుతుంటాయి. ఐటి పత్రాల్లో సమస్య ఉందనో, బకాయిలు చెల్లించాలనో నోటీసులు అందుతుంటాయి. కొన్నిసార్లు ఇలాంటి నోటీసులకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. కొన్నిసార్లు ఐటి శాఖ నుంచి సమాచారం కూడా అందుతుంటుంది. తాజాగా ఈ నోటీసులకు సంబంధించి ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో ఆదాయపు పన్ను శాఖ కొత్త సదుపాయం తీసుకొచ్చింది. ఆ శాఖ పంపే నోటీసులు, లెటర్లు, ఇంటిమేషన్లు అన్నింటినీ ఒకేచోట చూసుకునేలా, ఇ-ప్రొసీడింగ్స్ అనే ట్యాబ్‌ను తీసుకొచ్చింది. ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో రిజిస్టరయిన యూజర్లు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఆదాయపు పన్ను శాఖ అధికారులు కానీ, అసెసింగ్ ఆఫీసర్లు గానీ పంపించిన నోటీసులు, సమాచారం ఇందులో కనిపిస్తుంది. సాధారణంగా ఐటి రిటర్నుల్లో తప్పుడు సమాచారం ఇచ్చినట్లు గుర్తిస్తే సెక్షన్ 139 (9) సెక్షన్ కింద నోటీసు జారీ చేస్తారు. క్రితం యేడాది పన్ను చెల్లింపు డిమాండ్‌లు ఏమైనా బకాయి ఉంటే సెక్షన్ 245 కింద నోటీసులు ఇస్తారు. వీటితో పాటు సెక్షన్ 143(1), సెక్షన్ 154 కింద ఏవైనా నోటీసులు అందినా ఇ-ప్రొసీడింగ్స్ ట్యాబ్‌లో కనిపిస్తాయి. ఈ నోటీసులను చూడాలంటే తొలుత ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో లాగిన్ అవ్వాలి. డ్యాష్‌బోర్డులో పెండింగ్ సెక్షన్‌లోకి వెళ్లి అందులో ఇ-ప్రొసీడింగ్స్ అనే ఆప్షన్ ఎంచుకోవాలి. ఒకవేళ ఎలాంటి ఇ-ప్రొసీడింగ్స్ లేకపోతే పేజీ ఖాళీగా కనిపిస్తుంది. ఒకవేళ ఏమైనా ఉంటే పెండింగ్ ఉంటే లిస్ట్‌లో కనిపిస్తుంది. అందులో మీరు దేనికి రెస్పాండ్ కావాలో దాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది.




# 1.2 ఎకరాలు కొనుగోలు చేసిన దమానీ!

**ముంబై, మే 12:** దేశంలోని ప్రముఖ రిటైల్ చైన్ స్టోర్లను దమానీ కంపెనీ అవెన్యూ సూపర్ మార్ట్స్ లిమిటెడ్ డీమార్ట్ పేరుతో నిర్వహిస్తున్న విషయం విదితమే. అయితే ఈ కంపెనీ తాజాగా దేశ ఆర్థిక రాజధాని ముంబై యూనిట్‌ను కొనుగోలు చేసింది. సుమారు 1.2ఎకరాల విస్తీర్ణంలోని ఈప్లాట్ ముంబైలోని చండీవాలిలోఉంది. ఇండస్ట్రియల్‌ఏరియా కింద వచ్చే దీనికి దమానీ ఏకంగా రూ.117కోట్లు వెచ్చించి కొనుగోలు చేశారు. రానున్న కాలంలో ఇక్కడ రిటైల్ షాపింగ్ సెంటర్ లేదా కమర్షియల్ బిల్డింగ్ నిర్మించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. రియల్ ఎస్టేట్ డేటా విశ్లేషణ ప్లాట్‌ఫామ్ నివేదికప్రకారం అవెన్యూసూపర్ మార్ట్స్ లిమిటెడ్ కంపెనీ దీనికోసం మే 6న ఒప్పందంపై సంతకం చేసిందని వెల్లడైంది. ఈ డీల్ కోసం దమానీ స్టాంప్‌డ్యూటీ రూపంలో రూ.7.03 కోట్లు చెల్లించారు. అయితే దీనిపై ఇప్పటి వరటు అటు కంపెనీ నుంచి కాగా ఇటు బిలియనీర్ వ్యాపారవేత్త, ఇన్వెస్టర్ రాధాకిషన్ దమానీ నుంచి కానీ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

13-5Pg-I-3exHMNWJQE.qxdO/P:13-5Pg-I-3exHMNWJQE.qxd 1/1/02 7:35 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
13-5-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 103 పేజీలు: 8+8 వెల: 6.50

సూర్యగ్రహంపై భారీ విస్ఫోటాలు.. 5లో
రోడ్డు ప్రమాదంలో నటి దుర్మరణం

సార్వత్రిక ఎన్నికలు 2024
ప్రజాస్వామ్య పండుగ
ప్రియమైన ఓటరులారా..!
ఈ రోజు మీరు ఓటింగ్ లో పాల్గొంటున్నారు కదా?
మీ వేలిపై ఉన్న సిరా, మీకు గర్వకారణం!
ప్రజాస్వామ్యానికి మీరు ఇచ్చిన సహకారానికి గుర్తు.
ఓటు వేసి కోట్లాది మంది ఓటర్లలో చేరండి.. #ivoteforsure మరియు #inkwaliselfie అనే హాష్ ట్యాగ్స్ ను ఉపయోగించి మీ ఓటింగ్ సెల్ఫీని సోషల్ మీడియాలో పంచుకోండి..
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఎన్నికల పర్వం దేశానికి గర్వం
ఎన్నికల తేది : 13 మే, 2024
యాప్ ను డౌన్‌లోడ్ చేయడానికి QR కోడ్ ను స్కాన్ చేయండి
VOTE AP
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్



ఆదివారం చౌటుప్పల్ దగ్గర జాతీయ రహదారిపై పెద్దసంఖ్యలో బారులుతీరిన కార్లు

## హైదరాబాద్ నుంచి ఎపి ఓటర్లు భారీగా రాక

విజయవాడ జాతీయ రహదారిపై పెద్ద సంఖ్యలో బారులుతీరిన వాహనాలు

కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్‌లు

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త :** ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆ రాష్ట్ర ఓటర్లు స్వస్థలాలకు తరలివెళుతున్నారు. సోమవారం ఏపీలో అసెంబ్లీతో పాటు పార్లమెంటు ఎన్నికలు సైతం జరుగనున్నాయి. వరుసగా మూడు రోజులు సెలవులు కావడంతో హైదరాబాద్‌లో స్థిరపడిన అక్కడి ఓటర్లంతా బయల్దేరడంతో రోడ్లన్నీ రద్దీగామారాయి. ముఖ్యంగా విజయవాడ, విశాఖ పట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలకు వెళ్లిన ప్రయాణికులతో ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి, సాగర్ రింగు >>5

# ఓటుకు అంతా రెడీ

## అసెంబ్లీ, లోక్‌సభ సీట్లకు నేడే పోలింగ్

రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాలు

సమస్యాత్మక కేంద్రాల వద్ద భారీ భద్రత

మాచర్ల సహా 14 సెగ్మెంట్లలో నూరుశాతం వెబ్ కాస్టింగ్

24 లోక్‌సభ సీట్లకు 454 మంది, 175 అసెంబ్లీ సీట్లకు 2,387 మంది పోటీ, మొత్తం ఓటర్లు: 4.41 కోట్లు

**విజయవాడ, మే12,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో నాలుగవ విడత పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎపిలో లోక్‌సభ,అసెంబ్లీ ఎలక్షన్లు జరుగుతున్నాయి. 25 లోక్‌సభ,175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ నెల 13న పోలింగ్ జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ నిర్వహణకు ఎన్నికల కమీషన్ ఏర్పాట్లు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది.ఈ ఎన్నికల్లో 4కోట్ల14లక్షల మందికిపైగా ఓటర్లు తమ హక్కును వినియోగించుకుంటున్నారు. ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు మొత్తం 46వేల389 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. సున్నిత, అతి సున్నిత ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారు. సోమవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు పోలింగ్ జరుగుతుంది.169 నియోజకవర్గాల్లో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు, అరకు,పాడేరు,రంపచోడవరం నియోజకవర్గాల్లో సాయంత్రం 4గంటల వరకు, పాలకొండ, కురుపాం,సాలూరరు నియోజకవర్గాల్లో సాయంత్రం 5గంటల పోలింగ్ నిర్వహిస్తాచు. ఇసి,నిర్ణీత సమయంలోపు క్యూలో ఉన్న వారందరికి ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 4కోట్ల 14లక్షల 1,887 మంది ఓటర్లు ఉన్నారు.2కోట్లు 3లక్షల,39వేల 851 మంది పురుషులు,2 కోట్ల10లక్షల 58వేల 615 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.వీరిలో థర్డ్ జెండర్ ఓటర్లు 3,421 మంది,సర్వీసు ఓటర్లు 68వేల185 మంది ఓటు హక్కు >>5



ఆదివారం విజయవాడలో పోలింగ్ సామాగ్రితో సిద్ధంగా ఉన్న ఎన్నికల సిబ్బంది

# 100% ఓటింగ్ లక్ష్యం

బందోబస్తు కోసం కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా బలగాలు రాక

ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు అంచనా

హింసాకాండ లేకుండా ముందస్తు ఏర్పాట్లు

పూర్తి స్థాయిలో వెబ్ కాస్టింగ్ అమలు: మీడియాతో సిఇఒ ఎంకె మీనా

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సోమవారం సార్వత్రిక ఎన్నికల పూర్తి ప్రశాంత వాతావరణం నిర్వహించే దిశలో ఏర్పాటుచేసామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్ధానాలకు సంబంధించి పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు వివరించారు.అన్ని ప్రాంతాలకు సిబ్బందిని పంపించినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్లుకు వెళ్లే సిబ్బంది ముందుగా ఇవిఎంలను చెక్ చేసుకుంటున్నారని తెలిపారు.వీరికి అవసరమై స్టేషనరీ డిస్ట్రిబ్యూషన్ పాయింట్లులో ఇస్తామన్నారు. ఆదివారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడిన ముఖేష్ కుమార్ మీనా రాత్రి 7గంటల కల్లా పోలింగ్ సిబ్బంది ఆయా కేంద్రాలకు చేరుకుంటారని తెలిపారు.బందోబస్తు కోసం తమిళనాడు,కర్ణాటక నుంచి పోలీసు బలగాలతో పాటు కేంద్రబలగాలను రప్పించామన్నారు.వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితిని తెలుసుకునేలా ఏర్పాట్లు చేసామన్నారు.

ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ప్రత్యేక అప్లికేషన్లు తీసుకొచ్చామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఓటర్లను అడ్డుకుంటే చర్యలు తప్పవన్నారు. సీ-విజిల్‌లో వచ్చే ఫిర్యాదుల ద్వారా ప్రలోభాలకు అడ్డుకట్ట వేసామన్నారు. అర్బన్‌ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రప్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. వంద శాతం పోల్ అయ్యేలా కృషి చేస్తున్నామన్నారు. పోల్ వయెలెన్స్ జరగకూడదని జిల్లాఎస్పీలకు వార్నింగ్ ఇచ్చామన్నారు. జీరో వయోలెన్స్, నో రీపోలింగ్ లక్ష్యంగా ఎన్నికల నిర్వహణ చేపడుతున్నామన్నారు. 74శాతం మేర పోలింగ్ స్టేషన్లల్లో వెబ్‌కామ్ పెట్టామన్నారు. ఓటింగ్ విధానం గురించి దుష్ప్రచారాలు చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామన్నారు. ఇతర సిరాద్వారా ఓటర్లు వేళ్లపై మార్కు చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

ఓటర్లు వేళ్లపై చెరగని సిరాతో మార్కు >>5



## నంద్యాల ఎస్పీ సహా ముగ్గురు పోలీసు అధికారులపై ఇసి చర్యలు

**విజయవాడ,మే12.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మరి కొద్దిగంటల్లో పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో నంద్యాల ఎస్పి సహా మరో ముగ్గురు పోలీసు అధికారులపై ఎలక్షన్ కమీషన్ చర్యలు తీసుకుంది. ఎన్నికల కోడ్ అమలు చేయడంలో విఫలమయ్యారంటూ నంద్యాల ఎస్పీ రఘు వీరారెడ్డిపై ఎన్నికల సంఘం అభియోగాలను మోపాలని ఆదేశించింది.ఆయనతో పాటు నంద్యాల రెండవ పట్టణ సిఐ రాజారెడ్డిపైనా చర్యలకు ఆదేశించింది.144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికి అనుమతి లేకుండా జనం పోగవ్వటం, సరిగా బందోబస్తు ఏర్పాట్లు చేయకపోవటంపై ఇసి ఆగ్రహం వ్యక్తం చేసింది. వీరందరిపైనా శాఖా పరమైన విచారణ జరుపవల్సిందిగా ఎన్నికల సంఘం డిజిపి హరీష్‌కుమార్ గుప్తాను ఆదేశించింది. ఇవాళ రాత్రి 7గంటల లోపు వారిపై చర్యలు తీసుకుని నివేదికను పంపాలని ఆదేశించారు.

చలనచిత్ర నటుడు అల్లు అర్జున్ నంద్యాల పర్యటనకు సంబంధించి ఎలాంటి అనుమతి తీసుకోలేదని తెలిపింది.ఆయన్ను చూసేందుకు భారీగా అభిమానుల గుమికూడారని.144 సెక్షన్ అమలులో ఉన్నా జనాలకు నియంత్రించటంతో పోలీసులు విఫలయ్యాయరని ఇసి ఆగ్రహం వ్యక్తం చేసింది. అల్లు అర్జున్‌పై ఇప్పటికే కేసు నమోదైంది.



## ఐదుగురు సిఐలపై వేటు

తిరుపతి జిల్లానుంచి అనంతపురం రేంజ్‌కు బదలీ

అధికారపార్టీలో అంటకాగుతున్నారని ఆరోపణలు


**తిరుపతి,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసు శాఖలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాల్సిన కొందరు పోలీసు అధికారులు ఏకంగా ఒంటిపై ఖాకీదుస్తులు వేసుకున్నామని మరచి అధికార వైఎస్సార్సీ నేతల్లా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ గీత దాటుతున్నారని ఇప్పటికే ఎన్నికల కమిషన్ పోలీసుశాఖలో డిజిపి నుండి డిఐజిలను రాయలసీమ జిల్లాల్లో పలువురు ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలను ఎన్నికల విధులకు దూరంగా ఉంచిన విషయం విదితమే. ఇప్పుడు పోలింగ్‌కు ఒకరోజు ముందు తిరుపతి జిల్లాలో ఏకంగా ఐదుగురు సిఐలను వారివారి ప్రత్యామ్నాయ పోస్టింగ్‌ల నుండి కూడా తప్పించి దూరంగా బదిలీ చేయడం పోలీసుశాఖలోనే చర్చనీయాంశంగా మారింది. ఉన్న ఫళంగా ఐదుమంది సిఐలు తిరుపతి జిల్లావారే కావడం, వీరంతా తొలినుండి అధికార వైఎస్సార్సీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే తిరుమలలో 2019 నుండి 2024 వరకు 1టౌన్ సిఐగా బాధ్యతలు నిర్వహించిన పి.జగన్మోహన్‌రెడ్డిని ఎన్నికల కమిషన్ ఆదేశాలతో తిరుపతి పోలీసు జిల్లాలోనే డిటిసి సిఐగా నియమించారు. అలాగే వైఎస్సార్సీకి వంతపాడుతున్నారని శ్రీకాళహస్తి టౌన్ సిఐ అంజూయాదవ్‌ను పోలీసు జిల్లా కార్యాలయంకు బదిలీ చేశారు.

ఇంకా సిఐలు అమరనాధరెడ్డి, శ్రీనివాసులు, వినోద్‌కుమార్‌లు వీరంతా ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో అధికార వైఎస్సార్సీకి సర్వంతామై వ్యవహరిస్తున్నారని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సిఐలు వైఎస్సార్సీకి అనుకూలంగా మారి ఎన్నికల్లో ఓటర్లు ప్రభావితం చేస్తున్నారని ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదులతో ఎన్నికల కమిషన్ ఒకేసారి తిరుపతి జిల్లాలో ఉన్న ఐదుమంది సిఐలును అనంతపురం రేంజ్ డిఐజి కార్యాలయంలో రిపోర్టుచేయాలని ఆదేశించింది. అనంతపురం జిల్లాలోనే విధులు నిర్వర్తించాలని ఆదేశాలిచ్చింది. దీంతో ఇపుడు ఏకంగా వీరిని నమ్ముకున్న వైసిపి నేతలకు ముందు నుయ్యివెనుకగొయ్యిలా పరిస్థితి తయారైందని పోలీసుశాఖలోనే చర్చమొదలైంది.

## కూటమి వస్తే పది గ్యారంటీలు: కేజ్రివాల్

**న్యూఢిల్లీ, మే 12:** కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పది గ్యారంటీలు అమలు చేస్తామని ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఆదివారంఢిల్లీలో ఆయన మాట్లాడుతూ ఉచిత కరెంట్ దేశవ్యాప్తంగా అమలుచేస్తామన్నారు. పొరుగు దాయాదిదేశం చైనా ఆక్రమించిన భారత సరిహద్దుప్రాంతానికి విముక్తి కలిగిస్తామని తెలిపారు. అయితే ఈ పది గ్యారంటీలపై ఇండియా కూటమిలోని తర భాగస్వామ్య పక్షాలతో తాను చర్చించలేదని ఈసందర్భంగా ఆయన స్పష్టంచేసారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ఈ గ్యారంటీలను పక్కాగా అమలుచేస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఇక తాను జైలునుంచి విడుదలకావడం ఆలస్యమైందని దీనితో పలు దశల పోలింగ్ జరిగిపోయిందని ఈసందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. ఢిల్లీ లిక్కర్‌స్కామ్ మనీలాండరిగ్‌కేసులో ఈ ఏడాది మార్చి 21వ తేదీన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఇడి అరెస్టుచేసింది. దీనితో నాటినుంచి ఆయన తీహార్‌జైలులోనే ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తనకు బెయిల్‌మంజూరు కావడంతో ఆయన విడుదలయ్యారు. జూన్ రెండవ తేదీ తిరిగి లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా విద్యుత్‌కోతలు లేకుండా నిరంతర విద్యుత్ అందిస్తామన్నారు. 200 యూనిట్లు వరకూ ఉచిత విద్యుత్, ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా మరింత మెరుగైన విద్యనందిస్తామని,ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలతో పాటు సౌకర్యాలు మరింతపెంచుతామని చైనా అధీనంలో ఉన్నభారత భూభాగానికి విముక్తి కల్పిస్తామని, అందుకోసం ఆర్మీకి పూర్తిస్వేచ్ఛనిస్తామన్నారు.మోడీ ప్రభుత్వం తెచ్చిన అగ్నివీర్ పథకం రద్దుచేస్తామన్నారు.

# కాయ్ రాజా.. కాయ్



## కోడిపందాలను మించి ఎన్నికల బెట్టింగ్‌లు

పల్లెలకు సైతం పాకిన కొత్త 'జూదం'

మంత్రులు, ప్రధానమంత్రిపైనా భారీగా పందాలు

**హైదరాబాద్, మే 12,ప్రభాతవార్త :** లోక్‌సభ నాల్గవదశ ఎన్నికలు తెలుగు రాష్ట్రాలలో సోమవారం జరుగుతున్న నేపథ్యంలో బెట్టింగ్ జూదం పెద్ద ఎత్తున కొనసాగుతోన్నది. ఆంధ్ర ప్రదేశ్‌లో బెట్టింగ్ జూదం కోడి పందెలా నుంచి మొదలు కొని ఎన్నికలు ఇతర ప్రతి సందర్భంలో కొనసాగడం రివాజు. తెలంగాణలో కొత్తగా లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పల్లెలలోకి బెట్టింగ్ జూదం విస్తరిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ మిషన్ 14తో లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ ఎత్తుగడలు వ్యూహప్రతివ్యూహాలు అమలు చేస్తూ ప్రజలందరి దృష్టిని తనపై కేంద్రీకృతం చేసుకొనేందుకు విన్యాసాలు చేస్తున్నది. మరోవైపు ఉట్టికేగనమ్మ స్వర్గానికి ఏగుతుందా అన్నట్లు ఉన్న బిఆర్ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర్‌రావు నాకు 14 సీట్లు వస్తాయి నేనే ఢిల్లీకి రాజును నామానాగేశ్వరావు మంత్రి అంటూ ఊదరగొడుతున్నారు.

బిజెపి హైదరాబాద్‌లో ఎంఐఎంకు పోటీగా మహిళా అభ్యర్థిని బరిలోదింపి తెలంగాణ వ్యాప్తంగా మోడీ, అమిత్‌షా,జెపి నడ్డాలు వచ్చి ప్రచారం చేయడంతో త్రిముఖపోటీ వాతావర్ణం తెలంగాణ లోని 16 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఏర్పడింది. హైదరాబాద్‌లో ఏఐఎంఐఎం సిట్టింగ్ ఎంపి అసదుద్దీన్ ఓవైసి, బిజెపి అభ్యర్థి మాధవి లత మధ్య ముఖాముఖి పోటీ జరుగుతోన్నది. దీనితో పోలింగ్ కొనసాగడం కంటే ముందే రాజకీయాలపై పందెంరాయుళ్లు పెద్ద ఎత్తున వేలు లక్షలలతో పందెం కాస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పోలింగ్‌డ్యూటీ పడని కేంద్ర, రాష్ట్రప్రభుత్వఉద్యోగులు శని,ఆది, సోమ >>5

## నేడు విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు ఎన్నికల ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వే, మే 12 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సహా ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభల ఎన్నికల నేపథ్యంలో, తమ తమ సొంత ప్రాంతాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకునే నిమిత్తం రాష్ట్రానికి విచ్చేసిన ప్రజల సౌకర్యార్థం రైల్వే శాఖ విశాఖపట్నం-సికింద్రాబాద్‌ల మధ్య ఎన్నికల ప్రత్యేక సూపర్ ఫాస్ట్ రైలు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07098 సూపర్ ఫాస్ట్ ప్రత్యేకరైలు నేడు (13న సోమవారం) సాయంత్రం 7:50 గంటలకు విశాఖనుంచి బయల్దేరి, మంగళ వారం ఉదయం 8:15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు నల్గొండ, మిర్యాల గూడ, సత్తెనపల్లి, గుటూరు, క్రిష్ణకెనాల్, విజయ వాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం,యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, స్టేషన్‌లలో నిలుస్తాయి.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి సూచనలు..

### ఎన్నికల రోజు 144 సెక్షన్ అమలు -నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : డి.ఎస్.పి కెవి సత్యనారాయణ

యలమంచిలి, మే 12, ప్రభాతవార్త



పోలీస్ సిబ్బందికి 13న జరిగే ఎన్నికల నియమ నిబంధనలను గురించి పరవాడ డిఎస్పి కె.వి సత్యనారాయణ వివరించారు. యలమంచిలి పట్టణంలో టౌన్ స్టేషన్‌లో యలమంచిలి నియోజకవర్గానికి సంబంధించిన ఒక డిఎస్పి, నలుగురు సిఐలు, 200 మంది లాండర్ సిబ్బంది, 200 మంది ఆర్మ్ రిజర్వ్ ఫోర్స్, 150 మంది ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, ఎక్స్ ఆర్మీ ఉద్యోగస్తులు ఈ ఎన్నికల్లో విధులను పాల్గొన్నట్లు డిఎస్పీ తెలిపారు. యలమంచిలి, రాంబిల్లి అచ్చుతా పురం, మునగపాక, సంబంధించిన ప్రాంతాలలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎన్నికల నియమావులు గురించి పరవాడ డిఎస్పి ప్రస్తుత ఎన్నికల ఎలమంచిలి ఇన్చార్జి డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న కెవి సత్యనారాయణ వివరించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు ఎన్నికల సమయంలో ఎటువంటి సంఘటన జరిగిన వెంటనే పై అధికారికి సమాచారం ఇవ్వాలని ఏ విషయాన్ని తేలికగా తీసుకో వద్దని సిబ్బందికి సూచించారు. పూర్తి సమాచారంతోనే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్, రాంబిల్లి అచ్చుతాపురం మునగపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లతోపాటు యలమంచిలి టౌన్ ఎస్ఐ పాపి నాయుడు రూరల్ ఎస్సై సింహాచలం మునగపాక ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరుతున్న సిబ్బంది

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనోరమ డిఎస్పి కెవి సత్యనారాయణ భద్రతా ఏర్పాట్లపై సమీక్ష -ఎన్నికల విధులు నిర్వహించడానికి వచ్చిన సిబ్బందికి మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లపై అసంతృప్తి... సరిపోక ఇబ్బందులు..

యలమంచిలి, మే 12, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణలో ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు. నియోజవర్గంలోని 246 పోలింగ్ కేంద్రాలకు 246 మంది పీవోల్ గాను, 246 మంది ఏపీవోలుగాను, 21 మంది మైక్రో అబ్జర్వర్లు, మరి కొంతమంది అధికారులతో ఎన్నికల నిర్వహణకు సిద్ధమైన ఎన్నికల సంఘం. 72 వాహనాల్లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఎన్నికల సిబ్బందిని ఎన్నికలు సామాగ్రితో పోలీస్ అధికారుల భద్రతతో పోలింగ్ కేంద్రాలకు తరలించారు సోమవారం ఉదయం 7గంటల నుండి సాయం త్రం 6గంటల వరకు పోలింగ్ ప్రక్రియ చేపడుతు న్నట్లు తెలిపారు. స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనోరమ డిఎస్పి కేవీ సత్యనారాయణ భద్రత ఏర్పా ట్లపై పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద చర్చించారు. పోలింగ్ జరిగే ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉన్నట్లు తెలిపారు. స్థానిక సీఐ గఫూర్ పర్యవేక్షణలో రాంబిల్లి సిఐ అచ్యుతాపురం సిఐ మునగ పాక సిఐ ఆధ్వర్యంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇదెలా ఉండగా ఎన్నికల విధులు నిర్వహించడానికి వచ్చిన సిబ్బందికి మధ్యాహ్న భోజనం ఏర్పాట్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలీచాలని భోజనం పెట్టి చేతులు దులుపుకుంటున్నారని అధికారుల తీరుపై అసంతృప్తిగా ఉన్నారు. ఎలక్షన్ కమిషన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన వారి ఆదేశాలను ఇక్కడ ఎవరూ పాటించట్లేదని ఇబ్బంది వాపోయారు.



## ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.విజయ సునీత

పాడేరు,మే12,ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో గల 28 అరకు, 29 పాడేరు, 53 రంపచోడవరం నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల సామాగ్రి ఆయా రిటర్నింగ్ అధికారుల ద్వారా పంపిణీ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 4గం.కు పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న స్ట్రాంగ్ రూముకు చేరుకున్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్, సాధారణ పరిశీలకులు వివేకానందన్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి ఇవిఎంలను, ఇతర సామాగ్రిని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జేసి భావన విశిష్ట్ ద్వారా పంపిణీకి ఏర్పాటు చేశారు. అదేవిధంగా అరకు చేరుకున్న జిల్లా ఎన్నికల అధికారి, సాధారణ పరిశీలకులు అక్కడ స్ట్రాంగ్ రూములో ఎన్నికల సామాగ్రిని అరకు రిటర్నింగ్ అధికారి, ఐటిడిఎ పిఒ వి.అభిషేక్ ద్వారా పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావు గా జరగడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. సోమవారం ఉదయం సంబంధిత పోలింగ్ కేంద్రాలలో తప్పనిసరిగా మాక్ పోలింగ్ నిర్వహించాలని ఓటింగ్ సమయంలో ఒత్తిడికి గురి కాకుండా, నిర్లక్ష్యం ప్రదర్శించకుండా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మూడు నియోజక వర్గాల పరిధిలో 7,71,193 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, అందుకు 1021 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాడేరు అసెంబ్లీ నియోజక వర్గంలో 16 మంది, అరకు నియోజకవర్గంలో 17 మంది, రంపచోడవరం నియోజకవర్గంలో 12 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారి ఎస్. ప్రశాంత్ కుమార్, ఐటిడిఏ పిఒ సూరజ్ గనోరే, చింతూరు ఐటిడిఏ పిఒ చైతన్య, ఎఎస్పి జగదీష్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇవిఎంల గోడౌన్ తెరచి ఎన్నికల సామాగ్రి పంపిణీకి చేశారు.

## ఎన్నికలు ప్రశాంత నిర్వహణకు సహకరించండి

### రిటర్నింగ్ అధికారి, జేసి భావన వశిస్ట్

పాడేరు,మే12,ప్రభాతవార్త




పాడేరు నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహణకు ఎన్నికల అధికార్లు, సిబ్బంది సహకరించాలని ఆ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జేసి భావన వశిస్ట్ కోరారు. ఆదివారం పాడేరు నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో 2,48,387 మంది ఓటర్లకు 304 పోలింగ్ కేం ద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని సుమారు 2300 మంది సిబ్బం దిని ఎన్నికల విధులు నిర్వహణకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి సకాలంలో సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలించే విధంగా అవసరమైన వాహనాలను సమకూర్చడం జరిగిం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, తహశీల్దార్ కళ్యాన్ చక్రవర్తి పాల్గొన్నారు.

## ఘనంగా పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పుట్టిన రోజు వేడుకలు

### దర్శనానికి బారులు తీరిన భక్తులు

పాడేరు,మే12,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇల వేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జన్మదిన వేడుకలు ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి జన్మదినోత్సవం సందర్భంగా అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే అమ్మవారి జన్మదినోత్సవం అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. అమ్మవారి జన్మదినోత్సవం సందర్భంగా సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని బయటకు తీసుకు వచ్చి డప్పు వాయిద్యాలతో మందుగుండు సామాగ్రి కాల్చుతూ పాడేరు పట్టణంలో పల్లకీలో అమ్మవారిని ఊరేగించారు. పల్లకీ ఊరేగింపులో ఆలయకమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ తమర్భ నరసింగరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల వెంకటరత్నం, తమర్భ ప్రసాదనాయుడు, రాజబాబు, ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, వర్తక సంఘం సభ్యులు వేయ్యాకుల సత్యనారాయణ, శ్రీనాడు శ్రీను, శ్రీనుభక్తులు అధిక సంఖ్యలో ఊరేగింపులో పాల్గొన్నారు.

## ఎన్నికల సామగ్రి తరలింపు విజయవంతం

### 1786 మంది అధికారులు సిబ్బంది ఎన్నికల విధులకు హాజరు -డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లు సంపూర్ణం -రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్

అరకులోయ, మే 12, ప్రభాతవార్త



ఎన్నికల సామగ్రి తరలింపు విజయవంతమైందని అరకు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఈవీఎంల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఉదయం ఆరున్నర గంటలకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, సాధారణ పరిశీలకులు కె.వివేకానందన్, సమక్షంలో రిటర్నింగ్ అధికారి బి.అభిషేక్ స్ట్రాంగ్ రూములను తెరిచి ఈవీఎంల పంపిణీ ప్రారంభించారు. మధ్యలో ఒక గంట వర్షం అంతరాయం కలిగించినా మధ్యాహ్నం ఒంటిగంటకు ఇవి ఎంల పంపిణీ ప్రక్రియను నిర్విఘ్నంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందిని తరలించడానికి 48 బస్సులు, 88 జీపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1786 మంది అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారని చెప్పారు. 98 శాతం సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని చెప్పారు. నియోజకవర్గంలో 2 లక్షల 47 వేల మంది ఓటర్లు ఉన్నారని, వారందరూ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసా మన్నారు. బస్సులోకి ఎక్కి ఎన్నికల సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏజెన్సీలోని విభిన్న పరిస్థితులు కారణంగా ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగించాలన్నారు. ఏజెన్సీలో ఎక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉండవని నిర్భయంగా పోలింగ్ ప్రక్రియను పూర్తిచేసి సాయంత్రం ఏడు గంటలకు చేరుకోవాలని సూచించారు. సెక్టార్ అధికారులు పోలింగ్ సిబ్బంది సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వివిఎస్ శర్మ, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లాకు వెల్లువెత్తిన ప్రజాభిమానం

### పుట్టినరోజు శుభాకాంక్షలు అందుకున్న పల్లా

గాజువాక, మే 12, ప్రభాతవార్త



గాజువాక కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకులు ఘనంగా జరిగాయి. గాజువాక తెదేపా కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ వేడుకలలో జనసేన, బీజేపీ, తెదేపా శ్రేణులతో పాటు అభిమానులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలతో ముంచెత్తారు. కాబోయే ఎమ్మెల్యే, మంత్రి అని నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ తాను ప్రజాసేవకు ప్రాధాన్యత నిచ్చే వ్యక్తినని పరుల కష్టం తన కష్టంగా భావించి ఆదుకోవడమే కాకుండా,ఆర్థికంగా తోడ్పాటు కల్పించడం నా భాధ్యతగా భావిస్తానని అందుకే గాజువాక ప్రజలు తమ హృదయాలలో తనకు సుస్థిర స్థానం కల్పించారని అన్నారు. ప్రజల దీవెనలతో తప్పకుండ గాజువాక నుంచి అసెంబ్లీలో అడుగు పెడతానని, అన్ని కలిసి వస్తే మంత్రిగా మరింత సేవ చేసుకునే భాగ్యం తప్పకుండ కల్గుతుందని, అది గాజువాక ప్రజల అదృష్టంగా భావిస్తానని ఆశాభావన్నీ వ్యక్తం చేశారు.

## అమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సం వేడుకలు

### -ఉత్తమ మహిళలకు అవార్డులు ప్రధానం

గాజువాక, మే 12, ప్రభాతవార్త



హైస్కూల్ రోడ్డు నవత ట్రాన్స్‌పోర్టు దగ్గర గల అమ్మ ట్రస్ట్ కార్యాలయంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవం వేడుకలు జరిగాయి. ఆదివారం జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు మహిళలకు ఉత్తమ మహిళ అవార్డులు ప్రధానం చేసి అభినందనలు తెలిపారు. సన్మాన గ్రహీతలు సమాజ సేవలో శైలజ, ప్లీడర్ నాగవల్లి, ఉపాధ్యాయురాలు షహనాజ్, ఉషారాణి, మాధవి, షబీనా తదితరులు వున్నారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు, జగదీష్, అమ్మ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలింగ్ బూతుల యందు ప్రత్యేక హెల్త్ క్యాంప్

పీఎం పాలెం, మే 12, ప్రభాతవార్త



జరగబోయే ఎన్నికల సందర్భంగా అన్ని ఓటింగ్ బూతుల నందు హెల్త్ క్యాంప్స్ నిర్వహించడం జరుగుతుందని ఎవరైనా సరే వడదెబ్బ గాని, ఏ విధమైన ఆరోగ్య కారణాలు సంభవించినప్పుడు దగ్గరలో గల మెడికల్ క్యాంపునీ సంప్రదించవలనని డా.పి.జగదీశ్వర రావు తెలిపారు. ఎన్నికల నిమిత్తం అన్ని బూతుల యందు ప్రత్యేకమైన హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని కనుక దీని నిమిత్తం వైద్య ఆరోగ్య సిబ్బందిని ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీని నిమిత్తం శనివారం ప్రోగ్రాం అధికారులు అందరికీ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. అదే సమయంలో జూమ్ మీటింగ్ ద్వారా వైద్యాధికారులందరికీ, ఫీల్డ్ స్టాఫ్ అందరికీ ప్రత్యేకమైనటువంటి ఎన్నికల సంబంధించి ఆరోగ్య విషయాలు మీద అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వడదెబ్బ సంభవించకుండా మంచినీరు, ఇతర పానీయాలు తీసుకోవాలని ఒకవేళ వడదెబ్బ సంభవించినచో దగ్గరలో గల హెల్త్ క్యాంప్ నందు ఓఆర్ఎస్ ప్యాకెట్లను తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కేంద్రము విశాఖపట్నం నందు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కనుక ఓటర్లు అందరూ కూడా ఆరోగ్య నిమిత్తము ఏ విధమైనటువంటి ఆందోళన చెందకుండా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు అందరూ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్డుపై కూలిన విద్యుత్ స్తంభం

### తృటిలో తప్పిన పెను ప్రమాదం

మునగపాక, మే 12, ప్రభాతవార్త



విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా పలు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అది నిజం అనిపించే విధంగా ఆదివారం నాగులాపల్లి మెయిన్ రోడ్డుపై విద్యుత్ స్తంభం కూలింది. ముఖ్యంగా అనకాపల్లి నుండి అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌కు పోవు రహదారి మార్గంలో ఇటీవల కురిసిన వర్షాలకు అవి ఒక పక్క ఒరిగిపోయి ఉన్నప్పటికీ ఏ సమయంలో అవి కూలిపోయి ప్రాణాలు హరిస్తాయని వాహన దారులు, స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆదివారం మునగపాక మండలంలోని నాగులాపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంకు సమీపంలో ఊహించిన విధంగా విద్యుత్ సరఫరా ఉన్న ఒక స్తంభం కూలిపోయి రోడ్డుపై పడిన ఆ సమయంలో ఏ విధమైన వాహనములు, ప్రజలు ఆ స్థలంలో లేకపోవడంలో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ స్తంభం కోల్పోయిన సమయంలో దానిలో విద్యుత్ సరఫరా ఉండడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించడంతో సిబ్బంది సరఫరా నిలిపివేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గత వారం రోజులుగా ఆ స్తంభం రోడ్డుపై కూలేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ సిబ్బంది స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ సిబ్బంది స్పందించి రోడ్డు ఇరువైపులా ఉన్న స్తంభాలను సరిచేసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎన్నికల విధులకు చంటి బిడ్డతో వచ్చిన ఉద్యోగి...

నక్కపల్లి, మే 12, ప్రభాతవార్త



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో తప్పనిసరిగా పాల్గొనే నిబంధనలను త్రోసి వేయకుండా విధుల్లో పాల్గొనేందుకు ఐదు నెలల చంటి బిడ్డతో ఆ ఉద్యోగిని విధులకు సంఘటన! ఒక ప్రభుత్వ ఉద్యోగ తన విధులను నిర్వర్తించాలని ఉద్దేశంతో ఈ ఎండను కూడా లెక్కచేయకుండా ఎన్నికలు విధుల్లో పాల్గొనేందుకు ఆమె తనకుటుంబ సభ్యులు సహకారంతో విధుల్లో పాల్గొన్నారు.

## నేటి పేట అసెంబ్లీ పోలింగ్‌కు సర్వం సిద్ధం..

### నిమగ్నమైన అధికారులు... పరిశీలిస్తున్న ఎన్నికల అబ్జర్వర్, ఆర్.ఓ గీతాంజలి... సకాలంలో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరిన సిబ్బంది..

నక్కపల్లి, మే12, ప్రభాతవార్త



పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన సోమవారం జరిగే పోలింగ్ ప్రక్రియ ఏర్పాట్లు ఎన్నికల అధికారులు పూర్తి చేసి అణువణున పరిశీలిస్తూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆర్ఓ కే.గీతాంజలి ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సారథ్యంలో అణువణువు పరిశీలిస్తూ ఎన్నికల ప్రక్రియను ముందుగా పూర్తి చేస్తున్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్.రాయవరం, కోటఉరట్ల మండలాలు ఉండగా వాటికి సంబంధించి 292 పోలింగ్ కేంద్రాలు ఉండగా రెండు లక్షల 50వేల 744 మంది మంది ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా ఉండేటట్లు ఓటర్లు కి ఇబ్బంది కలగకుండా జరిగేటట్లు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో లక్ష ఇరవై మూడు వేల 363 మంది (పురుషులు), 1,27,379 మంది (స్త్రీలు) ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశారు పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసి తిరిగి వెళ్ళేటట్లు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎండ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక మైన టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సిబ్బందికి ఆర్.ఓకే గీతాంజలి పలు సూచనలు ఇచ్చారు నక్కపల్లి జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాన్ని పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పరిశీలకులు రాకేష్ కుమార్ ముందుగా పరిశీలించారు. సిబ్బంది వివరాలు కేంద్రాలకు వెళ్లే పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కాకుండా పరిశీలించాలని ఆర్.ఓకే. గీతాంజలి సూచించారు. ఆర్వో గీతాంజలి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 292 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని, పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ఈవీఎం తీసుకొని వెళ్లేందుకు స్థానిక జూనియర్ కళాశాలలో పంపిణీ కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడినుంచే ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సిబ్బంది వారి రూట్లు జోన్లు వారీగా సకాలంలో ఈవీఎంలను తీసుకొని సిబ్బంది వారి కేటాయించిన బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు మధ్యనానికి బయలు బయలుదేరారని ఆమె చెప్పారు, అక్కడి నుంచే ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది పోలింగ్ సామాగ్రితో సకాలంలో చేరుకున్నారని ఆమె చెప్పారు. 28 రూట్లు, 28 జోన్లు, 28 మంది సెక్టోరియల్ అధికారులు పర్యవేక్షణలో ఈ పోలింగ్ జరుగుతుందని, పోలింగ్కు సుమారు 1700 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని ఆమె చెప్పారు. ఆయా రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు ఏర్పాటు చేసుకునేందుకు మొదటి రోజు సాయంత్రం పిఓకు ధృవపత్రం అందజేయాలని తెలియజేయడం జరిగిందని అన్నారు. ఆ మేరకు ఎంపికైన ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలకు సోమవారం ఉదయం ఐదు గంటలకే చేరుకోవాలని సూచించారు. ఉదయం 7గం.ల నుంచి సాయంత్రం 6గం. వరకు ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు పోలింగ్ కొనసాగుతుందని, ఒకానొక పరిస్థితుల్లో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో సమయం ముగిసేసరికి ఓటర్లు బార్లు తీరు ఉంటే చివరి వ్యక్తికి టోక్నిచ్చి పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ సక్రమంగా జరిగేటట్లు ప్రజలు ఓటర్లు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. దివ్యాంగులకు సంబంధించి నియోజకవర్గంలో 174 వీల్ చైర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్ని పోలింగ్ కేంద్రాల్లో సిద్ధం చేశామని ఆమె చెప్పారు. ఈవీఎంల పంపిణీ కేంద్రానికి సంబంధించి జూనియర్ కళాశాలకు చేరుకున్న ఎన్నికల పరిశీలకులు రాకేష్ కుమార్ ఎన్నికలకు వచ్చే సిబ్బందితో ఏర్పాట్లు విషయమై మాట్లాడారు. ప్రధానంగా ఎండ అధికంగా ఉండటం వల్ల కొంత మేరకు ఎన్నికల సిబ్బంది ఉక్కిరిబిక్కినప్పటికీ మధ్యాహ్నానికి వాతావరణం చల్లబడడంతో ఊపిరి పీల్చుకున్నారు. నియోజవర్గ ఎన్నికల అబ్జర్వర్ రాకేష్ కుమార్ సకాలంలో పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది వారి వారి సామాగ్రితో బయలుదేరడం అందుకు సంబంధించిన ఏర్పాటు చేసిన ఆర్.ఓకే గీతాంజలి మిగతా ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందిని ఆయన అభినందించారు. రూట్లు వారిగా పంపిణీ కేంద్రం వద్ద పిఓ ఏపీఓ ఇతర సిబ్బందికి సమాచారం వారిద్రోపత్రాలు తీసుకునేటట్లు వారి సామాగ్రి తీసుకున్నట్లు ఎక్కడకక్కడ ఏర్పాటు చేయడం వారికి అవసరమైన మేరకు ఫర్నిచర్ ఉండడం వల్ల సిబ్బంది ఎక్కడ కూడా ఇబ్బంది పడకుండా వారి వారి ఈవీయంలో సంబంధించిన సామాగ్రిని పరిశీలించుకుని ఆయా పోలింగ్ కేంద్రాలకు సకాలంలో బయలుదేరి వెళ్లారు. ఆర్.ఓకే గీతాంజలి ఎప్పటికప్పుడు ఎన్నికలలో పాల్గొనే సిబ్బందికి పలు సూచనలు ఇస్తూ కొనసాగించగా కొంతమందికి వారికి వచ్చిన ఆర్డర్స్‌లో సక్రమమైన సమాచారం లేకపోవడంతో కొంత గందరగోళం నెలకొన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో తెలుసుకొని సమస్యను పరిష్కరించే విధంగా తహశీల్దార్లు ఇతర అధికారులు చర్యలు తీసుకున్నారు డిఎల్‌డిఓతో పాటు మిగతా ఎండిఓలు తహశీల్దార్లు, ఇతర సిబ్బంది ఎన్నికలు విధుల్లో ఉన్న సిబ్బందికి వారి వారి కేంద్రాలకు వెళ్ళేటట్లు పలు సూచనలు ఇస్తూ సకాలంలో పూర్తి చేశారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ సందర్భంగా నక్కపల్లి పాయకరావుపేట, ఎస్.రాయవరం, సిఐలు అప్పలరాజు, అప్పన్న, అంబటి విజయకుమార్ మాట్లాడుతూ ప్రధానంగా ఈ ఎన్నికలకు సంబంధించి పాయకరావుపేట నియోజక వర్గంలో సమస్యాత్మకమైన గ్రామాల పట్ల ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని చెప్పారు. పెద్ద ఎత్తున ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్లు దాటి ఎవరూ లోపలికి రావడానికి వీలులేదని వారు హెచ్చరించారు. ఇప్పటికే గ్రామాల్లో ఎన్నికల నియమ నిబంధనలకు సంబంధించి ఓటర్లు వ్యవహరించాల్సిన తీరు తెన్నులపై తెలియజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ, డిఎస్పి ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని చెప్పారు. ఆర్.ఓకే. గీతాంజలితోపాటు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కే.శ్రీకాంత్, తహశీల్దార్లు సూర్యనారాయణ, జానకి, రమణారావు, ఎలక్షన్ డిటి చైనలు, డిడి సత్యనారాయణ, ఆర్ఐ కన్నబాబు తదితరులు ఉన్నారు.

## ఆకర్షణగా కనిపిస్తున్న మోడల్ పోలింగ్ కేంద్రం.. అంతా పచ్చదనం..

నక్కపల్లి, మే 12, ప్రభాతవార్త



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో ఆర్వో కే.గీతాంజలి ఆధ్వర్యంలో పలు పోలింగ్ కేంద్రాల్లో గ్రీన్ పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న 292 పోలింగ్ కేంద్రాల్లో కొన్ని పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసి ఓటరును ఆహ్వానించే విధంగా పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక చదువు పందిళ్ళ ఏర్పాటు చేయడమే కాకుండా చుట్టూ గ్రీనిష్‌గా కనిపించినట్లు ఏర్పాటు చేశారు.నక్కపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రం 189 రాజయ్యపేట, 209 నక్కపల్లి, 217. పెద్ద దొడ్డి గళ్ళు, 191 పెద తీనార్ల, 206 కాగిత, మహిళ మోడల్ పిఎస్‌లు.. 170 బంగారమ్మపేట, దివ్యంగుల మోడల్ పీఎస్ 210 నక్కపల్లి.. గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలుగా కనిపిస్తున్నాయి. ఈ విధంగా ఏర్పాటు చేసిన విఆర్వో, పంచాయితీ సిబ్బంది, ఇతర పోలింగ్ సిబ్బందిని, సచివాలయ సిబ్బందిని ఆర్ఓకే. గీతాంజలి అభినందించారు.

## ఎన్నికల సిబ్బందికి వారి పోలింగ్ కేంద్రాలను తెలియజేస్తున్న అధికారులు..

నక్కపల్లి, మే 12, ప్రభాతవార్త



పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన విధులు కాదని పోలింగ్ సిబ్బందికి వారి వారి పోలింగ్ కేంద్రాల సమాచారం ఏ ప్రాంతానికి వెళ్లాలి ఏ జోన్‌లో ఉన్నారు. ఏ రూట్‌లో ఉన్నారు. అనేది వారికి మండల స్థాయి అధికారులు పలువురు సిబ్బంది క్షేమంగా తెలిపారు. ఎప్పటికప్పుడు వారి పోలింగ్ కేంద్రాల వివరాలను వారికి తెలియజేసే పనులు పూర్తిస్థాయిలో నిమగ్నమయ్యారు. ఆర్.ఓకే.గీతాంజలి ఎప్పటికప్పుడు వారికి పలు సూచనలు ఇస్తూ సిబ్బంది గందరగోళానికి గురి కాకుండా చర్యలు చేపట్టారు.



**పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సిబ్బందికి జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాన్ని సందర్శించి అనంతరం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు రాకేష్ కుమార్ ఏర్పాట్లపై ఉద్యోగులతో మాట్లాడుతున్న దృశ్యం. (నక్కపల్లి- ప్రభాతవార్త)**



శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ విశ్వేశ్వర దేవాలయం , మాతృశ్రీ నగర్ కూర్మన్నపాలెంలో ఐదో వార్షికోత్సవ సందర్భంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న దామా సుబ్బారావు , దమయంతి దంపతులు.

-విశాఖపట్నం, ప్రభాతవార్త



వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి అనుబంధ ఆలయం గంగధార సమీపంలోని రామాలయంలో సోమవారం శ్రీరాముని జన్మనక్షత్రం పునర్వసు పూజలు జరగనున్నాయి. దీనిలో భాగంగా వేదపండితులు, అర్చక స్వాములు ఏర్పాట్లు చేశారు.

- ప్రభాతవార్త, విశాఖపట్నం

# ఘనంగా పల్లా జన్మదిన వేడుకలు

సందడిగా మారిన గాజువాక టిడిపి కార్యాలయం... శుభాకాంక్షల వెల్లువ



4లో

# ఎన్నికలకు సర్వం సిద్ధం

పోలింగ్ కేంద్రాలకు సామగ్రి తరలింపు - ఇతర ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి మల్లికార్జున



**విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త:**
ఏయూ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాల వద్ద తరలింపు, ఇతర ప్రక్రియను పరిశీలిస్తూ అధికారులకు తగిన సూచనలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా. ఎ మల్లికార్జున, ఎంసిసి నోడల్ అధికారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఏడీసీ కెఎస్ విశ్వనాథన్ , వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు వున్నారు.

## అనకాపల్లి ఎంపిగా..

# విజయం సాధిస్తా



6లో

- అనకాపల్లిని ఐటి హబ్‌గా మారుస్తా
- విశాఖకు జంట నగరంగా అభివృద్ధికి బాటలు వేస్తాం
- కూటమి పార్లమెంట్ అభ్యర్థి సిఎం రమేష్

## చెరగని సిరా వినియోగంపై

# వదంతులను నమ్మొద్దు



- జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

చెరగని సిరా ద్వారా ఓటర్ల వేళ్లపై వారి ఇంటి వద్దే మార్కు చేస్తూ ఓటు హక్కును వినియోగించుకోకుండా చూడాలనే కుట్ర జరుగుతుందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. ఆ సిరాను ప్రభుత్వం మాత్రమే - మిగతా 6లో

## ఓటు వేసేందుకు..

# సొంతూరుకు పయనం

- జనంతో కిటకిటలాడిన ద్వారకా బస్‌స్టేషన్ , రైల్వేస్టేషన్
- అధిక చార్జీలు వసూలు
- దోచుకుంటున్న ప్రైవేటు వాహనదారులు



6లో



రైల్వే న్యూకాలనీలో బ్రహ్మకుమారీలు మదర్స్ డే సందర్భంగా కేకు కట్ చేశారు. సెంటర్ సభ్యురాలు రాజయోగిని సోదరి బికె శశికళకు మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. గౌరవ అతిథులుగా సిహెచ్ దేవయాని, (అసిస్టెంట్ కమిషనర్), డాక్టర్ జి, నాగ సుధా లక్ష్మి (గైనకాలజిస్ట్), కె.భారతి (క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ), తదితరులు పాల్గొన్నారు.

- ప్రభాతవార్త, విశాఖపట్నం

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి

నగర పోలీస్ కమిషనర్ రవిశంక్ అయ్యన్నార్



6లో


## విశాఖలో

# భారీగా నగదు పట్టివేత

రూ. కోటిన్నర స్వాధీనం చేసుకున్న ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్.. నిందితులు పరారీ.. దర్యాప్తు చేస్తున్న త్రీ టౌన్ పోలీసులు



6లో

## పోలింగ్ కేంద్రాలకు బస్సులో బయలుదేరిన సిబ్బంది..

నక్కపల్లి, మే12, ప్రభాతవార్త



పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 292 పోలింగ్ కేంద్రాలకు వెళ్లి సిబ్బంది వారి వారి రూట్లు వారిగా ప్రత్యేక బస్సు ల్లో వారికి కేటగించిన కేంద్రా లకు బయలుదేరారు. స్థానిక జూనియర్ కళాశాల పంపిణీ కేంద్రం వద్ద పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సిబ్బందికి కేటాయించిన వాహనాలతో నిండిపోయింది. ఆర్.ఓకే. గీతాంజలి ఆధ్వర్యంలో సకాలంలో పోలింగ్ కేంద్రాలకు వారి సామాగ్రితో బయలుదేరి వెళ్లారు.

## కిట కిటలాడిన శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం

అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేలుపు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్‌లో ఉన్న భక్తులకు త్రాగునీరు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త



సీనియర్ జర్నలిస్ట్ నూతపల్లి సత్యనారాయణ సేవాదృక్పథం గల వ్యక్తి అని ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ (యూజేఎఫ్) అధ్యక్షులు డా.ఎం.ఆర్.ఎన్.వర్మ అన్నారు. ఆదివారం నూతపల్లి సత్యనారాయణ జయంతి సందర్భంగా ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో నరవలోని ఆరాధన చిల్డ్రన్ హోమ్‌లో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా డా.ఎం.ఆర్.ఎన్. వర్మ మాట్లాడుతూ యూజేఎఫ్ కార్యక్రమాల నిర్వహణలో సత్యనారాయణ కీలకంగా వ్యవహరించే వారని గుర్తు చేసుకున్నారు. జర్నలిస్ట్‌గా రాణించిన సత్యనారాయణ సామాజిక సేవల పట్ల ఆసక్తి చూపేవారన్నారు. ఆరాధన చిల్డ్రన్ హోమ్ వ్యవస్థాపకులు విశ్వ సాయి గురుజీ, ప్రియ బాంధవి మాట్లాడుతూ సత్యనారాయణ స్ఫూర్తి ని విద్యార్థులు అర్థం చేసుకొని సామాజిక సేవలు అందించే స్థాయికి ఎదగాలన్నారు. యుజేఎఫ్ విశాఖపట్నం యూనిట్ అధ్యక్షులు కే.రాము మాట్లాడుతూ జర్నలిస్ట్ సంఘాల్లో చురుకుగా పాల్గొనే సత్యనారాయణ కీలక పదవుల్లో పనిచేశారన్నారు. సీనియర్ జర్నలిస్ట్ హరనాథ్ మాట్లాడుతూ విలువలు గల జర్నలిస్ట్ సత్యనారాయణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్‌లు ఎస్.కనకారావు, ఎస్.అరుణ్ కుమార్, జే.రవికిరణ్, కే.ఫణి కుమార్, ఏ.శివ, విజ్జు భాను కుమార్, విజ్జు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డీఐజీ విశాల్ గున్ని

అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త



పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్నీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అనకాపల్లి జిల్లాలో పోలీస్ శాఖ అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉన్నదని, ఈవీఎం రవాణా కొరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనకాపల్లి పట్టణంలోని జీవీఎంసీ మెయిన్ స్కూల్ ఉన్న పోలింగ్ కేంద్రాన్ని, అనకాపల్లి మండలంలోని రేబాక పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. అక్కడ తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లను, పోలింగ్ బూత్‌లో వెబ్ కాస్టింగ్ ఎలా జరుగుతుంది, లైటింగ్ ఎలా ఉన్నది, లైన్‌లు ఎలా ఏర్పాటు చేస్తున్నారు అనే విషయాలు పరిశీలించి స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈవీఎంలు రవాణా చేసే సమయంలో గాని, పోలింగ్ సిబ్బంది మీద గాని, పోలింగ్ సమయంలో గానీ ఎవరైనా గొడవలు చేస్తే వారి మీద తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని డీఐజీ హెచ్చరించారు. జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉండటం వలన ఐదుగురుకు మించి ఎవరు గుంపులుగా తిరగరాదన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఓటర్లు మినహా ఇంకెవరూ ఉండకుండా చూడాలని, 200 మీటర్ల దూరంలోనే ఓటర్ల వాహనాలు నిలిపి వేయాలని, ఓటు హక్కు వినియోగించుకునే వారు మాత్రమే ఉండాలన్నారు. ఇతరులను, వాహనాలను అనుమతించబడవన్నారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థి వాహనాలను మాత్రమే అనుమతించబడతాయన్నారు. అవి కూడా ఆర్వో అనుమతి పొందిన మూడు వాహనాలు మాత్రమే అనుమతిస్తారని, వాహనాలలో ఐదుగురకు మించి ఉండరాదన్నారు. ఓటింగ్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించేందుకు అభ్యర్థిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయన్నారు. ఇప్పటికే రూట్ మొబైల్, టీమ్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లను ఏర్పాటు చేశామని వీరి సమన్వయంతో పనిచేస్తూ అన్ని ప్రాంతాలను కవర్ చేసేలాగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మద్యం, నగదు, ఇతర ఆకర్షకాలను పంపిణీ చేస్తుంటే సీ విజిల్ యాప్ ద్వారా గాని లేదా నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు గాని తెలియ చేయడం వలన వెంటనే చర్య తీసుకుంటామని డీఐజీ తెలిపారు. డీఐజీ వెంట జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ అప్పలరాజు, అనకాపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ శంకర్రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

రాంబిల్లి (అనకాపల్లి), మే 12, ప్రభాతవార్త



ఎన్నికల నియమావళి నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ లక్ష్మణరావు పేర్కొన్నారు. మండలంలోని అప్పన్నపాలెం గ్రామంలో పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ఓటర్లను ఇబ్బంది పెట్టే చర్యలను ఏ రాజకీయ పార్టీ చేపట్టినా ఉపేక్షించేది లేదని అన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. 144 సెక్షన్ ఉన్నందున ఐదుగురుకు మించి గుంపు ఉండకూడదని అన్నారు. అనంతరం సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు.

## ఓటు వేసేందుకు సొంతూరుకు పయనం

విశాఖపట్నం,మే 12 ప్రభాతవార్త



ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు చేరుకున్న ప్రయాణికులతో విశాఖ ద్వారకా ఆర్టీసీ బస్టాండ్, మద్దిలపాలెం బస్టాండ్ కిటకిటలాడాయి. విశాఖ నుండి విశాఖపట్నం, విజయనగరం, కాకినాడ, రాజమహేంద్రవరంతోపాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ఉదయం 5 గంటల నుంచి బస్టాండ్‌ల్లోనే పడిగాపులు కాశారు. ప్రత్యేక బస్సులు అందుబాటులో లేవని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రిజర్వేషన్ కేంద్రాల వద్ద భారీ క్యూలు ఏర్పడటంతో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రయివేటు వాహనాలు ఫుల్‌గా నడుస్తున్నాయి. ప్రయివేటు వాహనాలు టికెట్ల ధరలు రెండు రెట్లు పెంచి భారీగా వసూలు చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలు పై కూడా కుటుంబంతో ఊరికి బయలుదేరి వెళ్ళుతున్నారు. వరుసగా మూడు రోజుల సెలవు రావడంతో మరెంతమంది బయలుదేరి వెళ్ళుతున్నారు. ఉన్న బస్సులు కూడా ద్వారకా బస్‌స్టేషన్‌లో, మద్దిలపాలెం బస్సు స్టేషన్‌లో నిండిపోవడంతో మధురవాడ, ఎండాడ వద్ద ప్రయాణికులు మరెంత ఇబ్బందులు పడ్డారు. ఇటు రైళ్లుకూడా పూర్తిగా రద్దీగా వెళ్ళుతున్నాయి కనీసం జనరల్ బోగీలో నిలబడి వెళ్ళేందుకు కూడా ఖాళీ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్రవాహనాలు,కారులు ఉన్నావారు వారి వాహనాలతో రోడ్డుమార్గాన వెళిపోతున్నా రు. దీంతో టోల్‌గేట్ వద్ద రద్దీకూడా ఎక్కువ అవడం, ఈ రద్దీలో చాలా వాహనాలకు ఫాస్ట్‌టేగ్‌లు రీఛార్జీ విషయంలో కొంత జాప్యం జరగడంతో మరెంత ఇబ్బందులు పడ్డారు. ఏది ఏమైనా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని వెళుతున్నారు.

## విశాఖలో భారీగా డబ్బు పట్టివేత

### ఆర్కే బీచ్ పాండురంగపురంలో నోట్ల కట్టల కలకలం -రంగంలోకి దిగిన జిల్లా ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ -కారులో కోటిన్నర వదిలేసి పరారైన నిందితులు -దర్యాప్తు చేస్తున్న త్రీ టౌన్ పోలీసులు

***ఓట్ల పండుగకు మరికొన్ని గంటలే సమయం ఉంది. సోమవారం ఉదయం ఏడు గంటలకు 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆఖరి నిమిషంలో ఓటర్లపై వలవిసిరేందుకు పార్టీలు సిద్ధం అయ్యాయి. నగదు, మద్యం, బహుమతులు ఇతర తాయిలాలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాయి. ఈ నేపథ్యంలోనే ఎన్నికల సంఘం, పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరంలో కోటిన్నరకు పైగా డబ్బును పట్టుకున్నారు.***

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పోలింగ్ సమయం దగ్గర పడుతున్న వేళ.. గుట్టుగా నోట్ల కట్టలు తరలుతున్నాయి. అయితే ఎన్నికల్లో గదు, మద్యం పంపిణీని అడ్డుకునేందుకు ఎన్నికల సంఘంతో పాటుగా స్థానిక పోలీసులు చర్యలు చేపడుతున్నారు. రేపు ఉదయం పోలింగ్ ప్రారంభం కానుండటంతో రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు, సోదాలు ముమ్మురం చేశారు. ఎక్కడిక్కడ తనిఖీలు నిర్వహిస్తూ ధన ప్రవాహాన్ని అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే విశాఖఫట్నంలో ఎన్నికల సంఘం ఫ్లయింగ్ స్క్వాడ్ జరిపిన తనిఖీల్లో కోటిన్నర రూపాయల నగదు పట్టుబడింది.వివరాల్లోకి వెళ్తే.. కారులో అక్రమంగా నగదు తరలిస్తున్నా రంటూ సీవిజిల్ యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి సమాచారం అందింది. దీంతో వెంటనే రంగంలోకి దిగిన ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ విశాఖ ఆర్కే బీచ్ సమీపంలోని పాండురంగాపురం వద్ద తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీల్లో భాగంగా ఓ కారును ఆపిన అధికారులు.. అందులో భారీగా నగదు ఉన్నట్లు గుర్తించారు. అయితే తమ గుట్టు ఫ్లయింగ్ స్క్వాడ్‌కు తెలియగానే.. కారులోని వ్యక్తులు కారును అక్కడే వదిలేసి పరారయ్యారు. కారులోని డబ్బును సీజ్ చేసిన ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్.. మొత్తం రూ.1.54 కోట్లు ఉన్నట్లు గుర్తించింది. త్రీటౌన్ సీఐ పార్థసారథి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారైన నిందితులకోసం గాలింపు చేపట్టారు. మరోవైపు సోమవారం ఉదయం పోలింగ్ జరగనుం డటంతో.. ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాల్లో రాజకీయపార్టీలు ఉన్నాయి. ఆఖరి అస్త్రంగా డబ్బు, మద్యం, గిఫ్టులతో వారిపై వల విసురుతున్నాయి. ఈ క్రమంలోనే పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. దీంతో పలుచోట్ల భారీగా డబ్బు కట్టలు బయటపడుతున్నాయి. విశాఖలో దొరికిన కోటిన్నర సొమ్ము ఎవరిదనేదీ తెలియాల్సి ఉంది.

## స్వేచ్ఛగా ఓటహక్కును వినియోగించుకోండి

### ఎన్నికల నేపథ్యంలో విశాఖలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు -ఎగైల్ యాప్ ద్వారా అవసరమైన పోలీసింగ్ -క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా -కమాండ్ కంట్రోల్ రూం నుండి పర్యవేక్షణ :నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ పిలుపునిచ్చారు. నేడు జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే ఎన్నికలను నిరంతరం మానిటరింగ్ చేయడానికి అత్యాధునిక సాంకేతికతను నగర పోలీసు కంట్రోల్ రూంలో వినియోగిస్తున్నట్టు ప్రభాతవార్తకు తెలిపారు. పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆధ్వర్యంలో నూతన సాంకేతికతో ఎగైల్ ఆప్‌ను ఏర్పాటు చేశారు. ఈ యాప్‌ను నగర పోలీసు సిబ్బంది తమ మొబైల్‌లో యాక్టీవ్‌గా ఉంచి, నగర పరిధిలో ఏ ప్రాంతంలోనైనా ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు, తక్షణం సంఘటన జరిగిన ప్రాంతంలో ఎగైల్ యాప్ ద్వారా అందుబాటులో ఉండే పోలీసులకు వెంటనే నోటిఫికేషన్ ద్వారా వివరాలు తెలియజేస్తారు. దీంతో సదరు ప్రాంతానికి సత్వరం చేరుకుని, అవసరమైన పోలీసింగ్ చేస్తారు. నేడు పోలింగ్ నేపథ్యంలో ఈ ఎగైల్ యాప్ ను వినియోగిస్తూ నగర వ్యాప్తంగా ఏ ప్రాంతంలో సమస్య ఉన్నా, అక్కడ అందుబాటులో ఉన్న పోలీసులు అచ్చటకు చేరుకొని సమస్యను పరిష్కరించడం జరుగుతుందని సీపీ తెలిపారు. అలాగే బాడీ వార్న్ కెమెరాల ద్వారా వీడియో, ఆడియోలతో కంట్రోల్ రూంకు అనుసంధానమై ఉంటునే, పరిస్థితుల ఆధారాలు వీడియో రూపంలో సేకరించడం జరుగు తుందన్నారు. ఎలక్షన్లలో బాడీ వార్న్ కెమెరాల వినియోగిస్తూ స్వయముగా కంట్రోల్ రూం నుండి పోలింగ్ కేంద్రాలు ఇతర ప్రాంతాల వద్దా బాడీ కెమెరాలు రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తూ ఎవరైన అల్లర్లు లేదా సమస్యలు సృష్టిస్తే కంట్రోల్ రూంకు రియల్ టైమ్‌లో సమాచారం తెలియడంతో పాటుగా తదుపరి విచారణకు కావాల్సిన ఆధారాలను సైతం ఈ బాడీవార్న్ కెమెరాల సేకరించి, అలర్లను సృష్టించిన వ్యక్తులను సులభంగా గుర్తించడంలో సహాయపడతాయన్నారు. అలాగే దివ్యాంగుల కోసం ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన డి.డి.ఎస్(దిశా దివ్యాంగ్ సురక్ష) హెల్ప్ లైన్ దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తూనే ఎలక్షన్ల సమయంలో దివ్యాంగులు తమ ఓటహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడంలో ఎటువంటి సమస్యలు ఏర్పడినా ఈ హెల్ప్ లైన్‌కు కాల్ చేసిన ఎడల కంట్రోల్ రూం నందు దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సైన్ లాంగ్వేజ్ అనువాదరాలు ద్వారా వారి సమస్య తెలుసు కొని, సంబంధిత పరిధిలో గల పోలీసులకు తెలియజేసి వారి సమస్య తక్షణం పరిష్కరించడం జరుగుతుంద న్నారు. నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసిన సీసీటివి కెమెరాలతో నిరంతరం అనుసంధానమై ఉన్న కమాండ్ కంట్రోల్ రూం నుండి ఎన్నికల బందోబస్తు నిర్వహిస్తున్న తీరును పర్యవేక్షిస్తూ, క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలు, ఆయా బూత్‌లకు వెళ్ళే రహదారుల వద్దా పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా, స్వేచ్ఛగా తమ ఓటహక్కును వినియోగించుకోవాల న్నారు. ఎక్కడైనా ఎటువంటి చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు జరుగుతున్న ఎడలా డయల్ 112 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చున్నారు. అలాగే సిపి వాట్సాప్ ద్వారా ఫొటోస్, వీడియోస్‌తో కూడిన ఫిర్యాధులు 9493336633 నంబరుకు ఇవ్వవచ్చు, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## అనకాపల్లి ఎంపీగా విజయం సాధిస్తా

అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త

విజన్ ఉన్నవాడే నిజమైన నాయకుడంటారు....అందులోనూ కీలకమైన ఎన్నికల లో ప్రతిష్టాత్మకంగా పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేస్తున్న నాయకునికి మరింత విజన్ ఉండాలి ఎన్నికలలో పోటీ ప్రచారం ప్రజలకు హామీలు ఇవన్నీ షరా మామూలే గెలిచిన తరువాత అన్నీ చూసుకుందాం లే...అనుకునే రాజకీయ నాయకులే ఎక్కువ కానీ వీటన్నింటికీ భిన్నంగా ఎన్నికల ప్రచారం లోనే కొత్త ఒరవడి సృష్టిస్తూ...ఒకవైపు పార్టీ శ్రేణులను సమైక్య పరుస్తూ ఉత్సాహంగా నడిపిస్తూ.. మరోవైపు తాను పోటీ చేస్తున్న ప్రాంత సమస్యలను ప్రజల బాధలను అవగాహన చేసుకుని, వాటి పరిష్కారానికి గెలుపుకు ముందే ప్రణాళికలురచించడం అంటే ఆ నాయకుడికి తన పార్టీ పట్ల తన విజయం పట్ల ఎంతో ఆత్మ విశ్వాసం వుంటే గానీ అది సాధ్యపడదు... అయనే సీఎం రమేష్ అనకాపల్లి పార్లమెంట్ స్థానం ఉమ్మడి బిజెపీ అభ్యర్థిగా రంగంలోకి దిగడంతోనే సంప్రదాయ ప్రచారానికి భిన్నంగా ప్రచారంలో కొత్త ఒరవడి సృష్టించారు సీఎం రమేష్ అనకాపలి పార్లమెంట్ స్థానం తోబాటు... ఈపార్లమెంట్ స్థానం పరిధిలో ఉన్న 7శాసనసభ నియోజకవర్గాల సమస్యలను అక్కడి ప్రజల ఆకాంక్షలను ముందే సమాచారాన్ని సేకరించి ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్ది పార్టీల అభ్యర్ది సైతం అందుకోనంత వేగంగా తమ కుటుంబ సభ్యులను సైతం ప్రజల్లోకి పంపించి తక్కువ సమయంలోనే సీఎం రమేష్ ప్రజల నాయకుడు అనేలా ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో ప్రధాని స్దాయిలో పలుకుబడి కల్గిన వ్యక్తిగా కూఆ సీఎం రమేష్ కు కలిసోచ్చిన అంశంగానే పరిగణించాలి నేడు పోలింగ్ సందర్భంగా సీఎంరమేష్ కు ప్రజల నాయకుడు అనేలా ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో ప్రధాని స్దాయి పలుకుబడి కల్గిన వ్యక్తిగా కూడా సీఎం రమేష్ అనకాపల్లి పార్లమెంట్ ప్రాంతంతోబాటు పరిదిలోని 7నియోజకవర్గాల అభివృద్ధికి తాను విజయం సాధించిన తరువాత ఏమి చెయ్యబోతున్నారో అనే విషయాలను మీడియాతో పంచుకున్నారు.అనకాపల్లి పార్లమెంటు ఉమ్మడి బిజెపీ అభ్యర్దిగా ప్రచారంలో తనను తన కుటుంబ సభ్యులను పార్టీ నాయకులను కార్యకర్తలను స్వంత మనుషులుగా ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అనకాపల్లి పార్లమెంట్ స్దానంతో బాటు...పరిధిలోగల 7శాసనసభ నియోజకవర్గం లోనూ ఉమ్మడి కూటమి అభ్యర్ధులే విజయం సాధిస్తారని తేలింది 6సర్వేల్లోనూ ఇదే ఫలితం వచ్చింది. అందుకే...నేటి పోలింగ్ లో ప్రజలు ప్రతీఒక్కరూ పోలింగ్ బూత్ కు వెళ్లి ఉమ్మడి కూటమి అభ్యర్థుల కు ఓటు వేయ్యండి, గెలిపించండి తద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధిచేసే అవకాశాన్ని కల్పించండి అని విజ్ఞప్తి చేశారు. తాను విజయంసాదించిన వెంటనే ఈ ప్రాంత అభివృద్దికి అమలు చేయబోయే ప్రణాళికలను ఆయన వివరించారు. అనకాపల్లిని ఐటి హబ్‌గా ఏర్పాటుచేయడం ద్వారా విశాఖపట్నానికి జంటనగరంగా అనకాపల్లిని కూడా అభివృద్ధి చేస్తాం భాజపా సీనియర్ నాయకులందరితో నాకు ఉన్న సాన్నిహిత్యాన్ని దృష్టిలో ఉంచుకుని నా నియోజకవర్గంలోని ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తా ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారం యొక్క అభివృద్ధి కి కట్టుబడివున్నా అనకాపల్లి ని పారిశ్రామికంగా అభివృద్ది చేయడానికి గాను వివిద కంపెనీలతో పరిశ్రమల ప్రతినిధులతో ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కు కర్మాగారం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను. నానివాసాన్ని అనకాపల్లిలోనే ఏర్పారుచుకుని ఈ ప్రాంతం అభివృద్దికి అహర్నిశలు కృషి చేస్తాను అనకాపల్లి వాసులకు సేవ చేయాలనే నా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాను. ఈ కార్యక్రమాలను ఆశయాలను నెరవేర్చడానికి మీ అందరి అశీస్సులు, మద్దతు కోరుతున్నానని తెలిపారు.

## చెరగని సిరా వినియోగంపై వదంతులను నమ్మొద్దు

5వ పేజీ తరువాయి..

తయారు చేస్తుందని భారత ఎన్నికల సంఘం వద్ద మాత్రమే అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. ప్రయివేటు వ్యక్తులు సేకరించడానికి గానీ వినియోగించుడానికి గానీ వీలులేదని అన్నారు. కేవలం ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే అధికారుల సిబబ ంది వద్ద పోలింగ్ సమయంలో మాత్రమే అందుబాటులో ఉంటుందని ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే ఓటర్లకు గుర్తు పెట్టడానికి మాత్రమే ఉపయోగిస్తారని పేర్కొన్నారు. ఎవరైనా ఇతర సిరాల ద్వారా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఓటర్లు అపోహలకు గురికాకుండా నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాని శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.

## ఓటు హక్కు వినియోగం ప్రజా స్వామ్యానికి గర్వకారణం

### ఎన్ని పనులున్నా ఓటు వేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి - రాష్ట్రం,దేశ ప్రగతిలో భాగం కావాలి - తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖపట్నం,మే 12 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సద్వినియోగించుకోవాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి చేశారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏరాట్లు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఓటు హక్కు రాజ్యాంగం ప్రసాదించిన తిరుగు లేని ఆయుధం అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఓటు వేయడాన్ని ఒక గర్వకారణంగా భావించాలని రాష్ట్ర ప్రగతిలోనూ దేశ ప్రగతిలోనూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 13వ తేదీ అంటే సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ప్రారంభమై సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగుతుంన్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంతో వీలైనంతవరకు పోలింగ ప్రారంభమైన తొలి గంటలోనే ఓటు వేసేందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ని పనులున్నప్పటికీ మొదటి ప్రధాన్యత ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఇవ్వాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ప్రత్యేకంగా సెలవు కూడా కేటాయించడంతో ఇక ఏమాత్రం కూడా అలసత్వం లేకుండా ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ఇతర రాష్ట్రాలనుంచి విదేశాల నుంచి అనేక మంది ఇప్పటికే సొంత ప్రాంతాలకు చేరుకున్నారన్నారు. ఓటు ప్రాధాన్యతను గుర్తించి సుదూర ప్రాంతాల నుంచి కూడా తరలి వచ్చిన ప్రతి ఒక్కరూ అభినందనీయులు అన్నారు. పోలింగ్ అధిక శాతం జరిగితే ప్రజల మెజారిటీ అభిప్రాయం స్పష్టంగా తెలుస్తుంది అన్నారు. కనీసం 90 శాతం వరకు పోలింగ్ జరిగితే ప్రజాస్వామ్య వ్యవస్థ ఘనవిజయం సాధించినట్టేనని బి.వి.రామ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

**మీ ఓటు ఎవరికి వేశారో మీకు తప్ప ఎవరికీ తెలియదు...**

ఓటు వేసి ముందు ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఆలోచించుకోవాలని అందుబాటులో ఉన్న అభ్యర్థులలో మంచి గుణగుణాల కలిగిన వారు ప్రజలకు అందుబాటులో ఉండే వారికి ఓటు వేయాలన్నారు. ప్రజాస్వామ్య విలువలను రక్షించలేని అభ్యర్థికి ప్రజలకు అందుబాటులో ఉండని అభ్యర్థికి ఓటు వేస్తే మరో ఐదేళ్లపాటు మంచి పరిపాలన కోసం ఎదురుచూడాల్సి వస్తుందన్నారు. మనలో చాలామందికి అవినీతి అక్రమార్కులను వేస్తేమరో ఐదేళ్లపాటు మంచి పరిపాలన కోసం ఎదురుచూడాల్సి వస్తుందన్నారు. మనలో చాలామందికి అవినీతి, అక్రమార్కులను ప్రశ్నించాలని ఉంటుందన్నారు. అయితే వివిధ కారణాలవల్ల ప్రశ్నించలేని వారు తమ ఓటునే ఆయుధంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. మనం ఎవరికి ఓటు వేసామో మనకి తప్ప ఎవరికీ తెలియదన్నారు. అందుకే ఎన్నికల ప్రక్రియను రహస్య ఓటింగ్ అంటారని తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ఒక వేళ అభ్యర్థులు ఎవరూ నచ్చలేదని అభిప్రాయాన్ని తెలియజేయాలని ఓటర్లును అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో అలూరి విష్ణువర్ధన్, జి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అరకు-కొత్తవలస విభాన్ని తనిఖీ చేసిన డీఆర్ఎం

విశాఖపట్నం,మే 12 ప్రభాతవార్త



మౌలిక సదుపాయాల అభివృద్ధికోసం రైల్వే డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ అరకు-కొత్తవలస విభాగాన్ని తనిఖీ చేసారు. ఏడీఆర్ఎం(ఇన్‌ఫ్రా) సుధీర్‌కు మార్ గుప్తా ఏడీఆర్ఎం (ఆపరేషన్స్) మనోజ్‌కుమార్ సాహూ, సివిల్ ఇంజ నీరింగ్, ఆపరేషన్స్, ఎలక్ట్రికల్, సిగ్నల్ అండ్ టెలికాం, సేఫ్టీ ఇతర విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు, కొనసా గుతున్న అభివృద్ధి ప్రాజెక్టులు వ్యూహాత్మక ప్రణాళిక కార్యక్రమాల పురోగతిని నిశితంగా విశ్లేషించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం డబ్లింగ్ పనులు, సొరంగాలు, పాయింట్లు ,క్రాసింగ్‌ల పురోగతి, వంతెన నిర్వహణ కార్యకలా పాలు, ట్రాక్షన్ సబ్-స్టేషన్, సొకర్యాలు సైడ్‌వాల్ రక్షణ నీటి పరివాహక ప్రాంతాల వంటి ప్రాంతాల వంటి భద్రతా చర్యలను స్వయంగా పరిశీలించారు. ప్రయాణీకుల భద్రత రైల్వే మౌలిక సదుపాయాలను నిర్ధారించడానికి టెన్నెల్ ప్రాంతాలకు సమీపంలో నీటి ప్రవాహం బురద ప్రవహించి ప్రమాదాలను తగ్గించడానికి ప్రత్యేక శ్రద్ధ ఇవ్వబడింది. వీటితోపాటు శివలింగపురం త్యాడ స్టేషన్‌లో భద్రతా తనిఖీలు నిర్వహించారు. కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లు ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకున్నారు. కొత్తవలస వరకు ఉన్న సెక్షన్‌లో సమగ్ర విండో ట్రయిలింగ్ తనిఖీకూడా నిర్వహించారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌ను పెంపొందించడం ప్రయాణీకుల అవసరాలను తీర్చడం భద్రత విశ్వసనీయమైన రవాణా విధానాన్ని నిర్ధారించడం పై ఈ తనిఖీ దృష్టి సారించింది.


## ఎన్నికల సామగ్రి పంపిణీ పూర్తి

### ఏర్పాట్లును పర్యవేక్షించన జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లికార్జున

విశాఖపట్నం,మే 12 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా విశాఖపట్నం పార్లమెంటు ఏడు అసెంబ్లీ నియో జకర్గాల పరిధిలో వినియోగించనున్న పోలి ంగ్ మెటిరియల్ పంపిణీ పూర్తి అయ్యింది. అదివారం ఉదయం ఏడు గంటలకు మొదలైన ప్రక్రియ సాయంత్రంతో ముగిసిపోయింది. మొత్తం 207 రూట్లు ఉండగా వాటికి 152 మంది సెక్టోరల్ అధికారులను నియమిమమంచారు. పార్లమెంటు నియోజవర్గ పరిధిలోని మొత్తం 9,627 బ్యాలెట్ యూనిట్లను 4,681 కంట్రోల్ యూనిట్లు, 5040 వీవీప్యాట్లను



నియమిత అధికారులకు ఏయూలో ఏర్పాటు చేసిన ఏడు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా అందజేశారు. 207 రూట్లకు గాను సుమారు 707 వాహనాలు కేటాయించి వాటి ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని గట్టి బందోబస్తు మధ్య తరలించారు. పోలింగ్ ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే పీవోలు, ఏపీవోలు ఓపీవోలు సుమారు 12 వేల మంది బస్సులు ద్వారా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ ప్రక్రియ ను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.ఎ.మల్లి కార్జున దగ్గరుండి పర్యవేక్షించారు. ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రతి నియోజవర్గ కౌంటర్ దగ్గరకు వెళ్లి అక్కడ పరిస్థితిని గమనించారు. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన అన్నిరకాల సామాగ్రిని అందిస్తున్నారా లేదా అనే అంశా లపై అక్కడి అధికారులను ఆరా తీసిపలు సూచనలు చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ తూర్పు నియోజ వర్గ ఆర్వో కె.మయూర్‌అశోక్, ఎంసీపీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, ఏడీసీ కె.ఎస్ విశ్వనా ధన్ ఆయా నియోజవర్గాల ఆర్వోలు, సెక్టోరల్ అధికారులు ఈ ప్రక్రియలో భాగస్వామ్యమయ్యారు.



## వరాహ లక్ష్మి నరసింహస్వామి నిత్య అన్నప్రాసాదమునకు వితరణ

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

అన్నదాన ప్రసాదం కొరకు శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాదంనకు శ్రీకాకుళం పెర్లవారి వీధికి చెందిన బుర్ర తారక రామారావు స్వామి వారి నిత్య అన్న ప్రసాదము జూన్ 10న బుర్ర రామ్ బాబు తరపున అన్న ప్రసాదం జరిపించా లని ఒకలక్షఐదు రూపాయలు పి.ఆర్.ఓ ఆఫీసు నందు నగదు చెల్లించి రసీదు పొందారు వారికి ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి వారిని అభినందిస్తూ బాండ్ అందజేశారు తదుపరి వారికి స్వామి వారి దర్మనము అనంత రము వేద పండితులచే వేద ఆశీర్వచనము ఇచ్చి స్వామి వారి శేష వస్త్రంలో సత్కరించి ఆలయ పర్యవేక్షణ అధికారి పిల్లా శ్రీను ప్రసాదాలను అందజేశారు.



emtpy file:Layout 1 1/1/02 5:55 AM Page 1



# పంపిణీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసిన పోలింగ్ సిబ్బంది

శ్రీకాకుళం, మే 12, ప్రభాతవార్త



జిల్లాలో ఈవీఎంలు, ఇతర ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను (డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్) జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదివారం పరిశీలించారు. శ్రీకాకుళం నియోజకవర్గంకు సంబంధించిన ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, నరసన్నపేట నియోజకవర్గం నరసన్నపేట జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. కౌంటర్లను పరిశీలించి కేంద్రాల్లోని సిబ్బంది పనితీరు, వసతులపై ఆరా తీశారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారికి ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అన్ని విధాలా వారికి పూర్తి సహకారాన్ని అందించాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు సిహెచ్.రంగయ్య, మోహన్ రావులను కలెక్టర్ సూచించారు. సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి పంపిణీ కేంద్రంలో పక్కా ఏర్పాట్లు చేశారు. ముందుగా రిజిస్ట్రేషన్ కౌంటర్లలో సిబ్బంది హాజరును తీసుకున్నారు. వారికి డ్యూటీ ఆర్డర్లను అందజేశారు. ఈవిఎంలు, ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయడానికి ఒక్కో చోట పదికి పైగా కౌంటర్లను ఏర్పాటు చేశారు. వచ్చిన వారికి వచ్చినట్లే ఎటువంటి క్యాలైన్లు లేకుండా వెంట వెంటనే ఎన్నికల సామాగ్రిని అందజేశారు. ఎన్నికల సిబ్బందికి సహాయం కోసం హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేశారు. మైకుల ద్వారా నిరంతరం పలు సూచనలు చేశారు. అలాగే మైక్రో అబ్జర్వర్లు, వెబ్ కాస్టింగ్, వీడియో గ్రాఫర్స్, ట్రెనింగ్ సెంటర్, రిజర్వ్ స్టాఫ్ కౌంటర్, వాహనాల కేటాయింపు కోసం కూడా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ప్రతి పంపిణీ కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన వారికి వైద్య సేవలను అందించారు. ప్రతి చోట త్రాగునీరు, అల్పాహారం, టీ సరఫరా చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఏర్పాట్లు పకడ్బందీగా ఉండడంతో పోలింగ్ సిబ్బంది సంతృప్తిని వ్యక్తం చేశారు. పోలింగ్ సిబ్బంది తమకు ఇచ్చిన ఈవిఎంలు, ఇతర ఎన్నికల సామాగ్రితో బృందాలుగా తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు పయనమయ్యారు.

# బిర్లంగి చెరువులో పడి ఇద్దరు మృత్యువాత

ఇచ్ఛాపురం మే 12, ప్రభాతవార్త



మండలం బిర్లంగి అమ్మోరు చెరువులో స్నానానికి వెళ్లిన ఇద్దరు మృత్యువాత పడ్డారు. సబిత రౌళో (49) అనే మహిళ తన తొమ్మిదేళ్ల మనవడు ఆయుష్మాన్ రౌళోతో చెరువులో స్నానానికి వెళ్లింది. స్నానం చేస్తుండగా చెరువులో ఉన్న గుంతలో సబిత రౌళో మునిగిపోతుండడంతో అక్కడే స్నానానికి వచ్చిన దూపాన బైరి (75) అనే వ్యక్తి ఆమెను గమనించి కాపాడేందుకు చెరువులో దిగాడు. ఇలా ఉండగా మనవడు ఆయుష్మాన్ రౌళోకూడా చెరువులోకి దిగిపోతుండడంతో గ్రామానికి చెందిన జయదేవ్, పరశురాం అనే ఇద్దరు వ్యక్తులు హుటాహుటిన దిగి మొదట మనవడిని కాపాడి ఒడ్డుకు చేర్చారు. తర్వాత సబిత రౌళో, బైరిలను కూడా కాపాడి ఒడ్డుకు చేర్చారు. అప్పటికే పూర్తిగా నీరు తాగి ఉండడంతో కొన ఊపిరితో ఉన్న వీరిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసును రూరల్ హెచ్‌సి డిఎస్ రవికుమార్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారు. సబిత రౌళో భర్త రఘునాథ్ రౌళో ఇద్దరు కుమారులున్నారు.

# చిన్న శిర్లాంలో విశ్రాంతి ఉద్యోగిపై రాజకీయ హత్య

## అర్ధరాత్రి కత్తితో పొడిచిన దుండగులు -క్లూస్ టీంతో హుటాహుటిన సంఘటన స్థలాలకు చేరుకున్న పోలీసులు -డీఎస్పీ ఆధ్వర్యంలో విచారణ



రేగిడి, మే 12, ప్రభాతవార్త

మండలంలోని చిన్న శిర్లాం గ్రామంలో శనివారం అర్ధరాత్రి దళిత కాలనీలో నివాసం ఉంటున్న టీడీపీ నేత, విశ్రాంత కోర్టు ఉద్యోగి ఉత్తరావిల్లి సంగం తీవ్ర రక్తస్రావంతో పడి ఉండడంతో కుటుంబ సభ్యులు నిద్రలో నుంచి లేచి చూసేసరికి మెడపై కత్తిపోట్లు ఉండడంతో భయభ్రాంతులకు గురయ్యారు. తక్షణమే రాజాం కేర్ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎప్పటిలాగే శనివారం బయట వరండాలో పడుకున్న సంగంకు గుర్తు తెలియని దుండగులు బైక్‌పై నుంచి వచ్చి కత్తితో గొంతు కోసి ప్రాణాలు తీసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటన ఆదివారం సంచలనం రేగింది. మృతుడి భార్య నక్షత్రమ్మ ఫిర్యాదు మేరకు చీపురుపల్లి డిఎస్పీ మహేంద్ర, రాజాం రూరల్ సీఐ శ్రీనివాసరావు క్లూస్ టీంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. 13న సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ముందు రోజే హత్యకు గురి కావడంతో రాజకీయ హత్యేనని కుటుంబ సభ్యులు, మృతుడి మేనకోడలు, మాజీ జెడ్పీటీసీ మంతెన ఉషారాణి ఆరోపించారు. 2019లో మృతుడు సంగం తెలుగుదేశం పార్టీలో చురుకైన పాత్ర వహించి, పార్టీకి క్రియాశీలకంగా సేవలందించారు. తన మేనకోడలు మంతెన ఉషారాణి రాజకీయంగా చేదోడు వాదోడుగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు.





రాజకీయంగా ఎదుర్కొనలేకే హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. పలువురుపై అనుమానాలు ఉన్నప్పటికీ పోలీసులు చూసుకుంటారని భావించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మా కుటుంబ పెద్ద హత్యకు గురవ్వడంతో పెద్దదిక్కు కోల్పోయామని వారి రోధన వర్ణణాతీతం. హత్య చేసిన వారిని పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేసి ఉరి తీసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హత్యకు గురైన సంగం కుటుంబ సభ్యులకు, మాజీ జెడ్పీటీసీ మంతిన ఉషారాణి, సుధాను రాజాం ఏరియా ఆసుపత్రిలో మాజీ మంత్రి, రాజాం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండ్రు మురళిమోహన్ వారిని ఓదార్చారు. మృతుడు సంగంకు పంచనామా నిర్వహించి రాజాం ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

**అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం : డిఎస్పీ మహేంద్ర**




రిటైర్డ్ ఉద్యోగి ఉత్తరావల్లి సంగం అనుమానాస్పద మృతి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని కేసును వేగవంతంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేస్తామని ఇప్పటికే క్లూస్‌టీం రంగంలోకి దింపామని చీపురుపల్లి డిఎస్పీ మహేంద్ర స్థానిక విలేకర్లకు తెలిపారు. చిన్న శిర్లాం గ్రామంలో దళితవాడలో హత్యకు గురైన ఉత్తరావిల్లి సంగం కుటుంబానికి న్యాయం చేసి బాధ్యులైన వారిపై పోలీసులు శిక్షించాలని రాజాం నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండ్రు మురళీమోహన్ అన్నారు. చట్టం ఎవరికి చుట్టం కాదని బాధ్యులను ఉరి తీయాలని పోలీసులు కోరారు. మృతుడి సంగం బంధువులు ఆరోపణ ప్రకారం రాజకీయ కుట్ర లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనేది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

# వంశధార నది తీరంలో భారీగా మద్యం నిల్వలు పట్టివేత

కొత్తూరు, మే 12, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామ శివారున గల వంశధార నదీ తీరంలో భూమిలో రహస్యంగా నిల్వం చేసిన 40 బాక్స్‌ల్లో 1920 మద్యం సీసాలను ఆదివారం స్థానిక సెబ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జయరాంరెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రావణిలు తమ సిబ్బంది సాయంతో పట్టుకున్నారు. వీటి విలువ 3.45 లక్షల రూపాయలు ఉంటుందని ఈ సందర్భంగా స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఈ మద్యం ఒడిశా నుంచి తీసుకుని వచ్చి నిల్వ చేసినట్లు వెల్లడించారు. మద్యం దాడుల్లో కొత్తూరు సెబ్ సిఐ, ఎస్సై జయరాంరెడ్డి, శ్రావణిలతో పాటు సిబ్బంది శ్రీనివాస్, సంతోష్‌లు పాల్గొన్నారు.



# పోలింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధం

## ప్రత్యేక బస్సుల్లో తరలిన పోలింగ్ సిబ్బంది



నియోజక వర్గంలో ఈ నెల 3వ తేదీ సోమవారం జరుగునున్న సాధారణ ఎన్నికలు 2024 పోలింగ్ ప్రక్రియకు సంబంధించి రిటర్నింగ్ అధికారి ఎం.నూకరాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయి. నియోజక వర్గంలోని నెల్లిమర్ల, డెంకాడ, భోగాపురం, పూసపాటిరేగ మండలాల్లోని 248 పోలింగ్ స్టేషన్‌లలో విధులు నిర్వహించేందుకు అవసరమైన సిబ్బందిని నియమించి వారికందిరికీ గతంలో పలు దఫాలుగా శిక్షణ ఇచ్చారు. స్థానిక ఎంజెపిఎం బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో అధికారులు వారికి ఎన్నికల పోలింగ్ సామగ్రి అందజేశారు. పోలింగ్ స్టేషన్‌లకు చేరేందుకు వారికి ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేశారు. అలాగే మండల స్థాయి అధికారులను సెక్టోరియల్ అధికారులుగా రూట్ అధికారులుగా నియమించారు.



పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయనగరం డిఎస్‌పి ఆర్.గోవిందరావు పర్యవేక్షణలో భోగాపురం సిఐ ఎ.రవికుమార్,భోగాపురం రూరల్ సిఐ బివి వెంకటేశ్వరరావు, దిశ పోలిస్ స్టేషన్ సిఐ బి.నాగేశ్వరరావు లతో పాటు పలువురు ఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లతో గట్టి పోలిస్ బందోబస్తు ఏర్పాటయింది.నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,13,551 మంది కాగా, వారిలో పురుషులు 1.05,613 మంది, స్త్రీలు 1,07,935 మంది, ట్రాన్స్‌జెండర్‌లు ముగ్గురు ఉన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు సాఫీగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

విజయనగరం, మే 12, ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లాలో సోమవారం జరగనున్న లోక్‌సభ, అసెంబ్లీ సాధారణ ఎన్నికల పోలింగ్ సాఫీగా జరిగేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చెప్పారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది ఆదివారం చేరుకున్నారు. భోజన విరామం అనంతరం వారంతా ఎన్నికల మెటీరియల్‌తో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని వెల్లడించారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలన్నింటిలో నీడ, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి కనీస వసతులను కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదివారం ఎన్నికల సామాగ్రి పంపిణీని పరిశీలించే నిమిత్తం చీపురుపల్లి, రాజాం, బొబ్బిలి, గజపతినగరం, విజయనగరంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో సామాగ్రి అందిస్తున్న తీరును తెలుసుకున్నారు. ఆయా సిబ్బందితో మాట్లాడి పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామాగ్రి అంతా స్వీకరించింది లేనిదీ ఆరా తీశారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తనిఖీ చేసిన తరువాతే తీసుకెళ్ళాలని సూచించారు. సిబ్బంది తమకు కేటాయించిన వాహనాల్లో జాప్యం చేయకుండా ఆయా పోలింగ్ కేంద్రాలకు త్వరగా చేరుకుని పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో చేస్తున్న ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారి, జె.సి కార్తీక్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా విజయనగరంలోని పోలీస్ శిక్షణ కళాశాలలో మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో 362 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించి ఆయా కేంద్రాల్లో వీడియోగ్రఫీ, వెబ్‌క్లాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల నియామకం వంటి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. జిల్లాలో ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందని, జిల్లాలోని ఓటర్లు వద్ద ఎత్తున తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.సహదత్ వెంకట్ త్రివినాగ్ ఉన్నారు.

# ఎన్నికలు నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాం : విశాఖ రేంజ్ డిఐజి



విజయనగరం, మే 12, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖరేంజ్ పరిధిలో విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో సార్వత్రిక ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు భద్రతపరమైన అన్ని చర్యలు చేపట్టామని విశాఖ రేంజ్ డిఐజి శ్రీ విశాల్ గున్ని ఆదివారం పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో మీడియా సభ్యులకు తెలిపారు. ఎన్నికల భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు జిల్లాకు వచ్చిన ఆయన



మాట్లాడుతూ గత రెండు నెలల్లో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందకు విస్తృతంగా చర్యలు చేపట్టి, ఎన్ఫోర్స్మెంటు కేసులు ఎక్కువగా నమోదు చేశామన్నారు. విశాఖపట్నం రేంజ్ పరిధిలో 47 లీడర్ల ఐడి లిక్కర్, రూ.4.5 కోట్ల నగదు, 16 కిలోల బంగారం, 113 కిలోల వెండి, రూ.11.5 కోట్ల విలువైన ఫ్రీబీస్ (గిఫ్ట్స్)ను స్వాధీనం చేసుకున్నామన్నారు. రేంజ్ పరిధిలో ఎన్నికల్లో సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్లను ముందుగా గుర్తించి, 18 వేలు మందిని బైండోవర్ చేశామన్నారు. విశాఖపట్నం రేంజ్ పరిధిలో 1250 లోకేషన్స్‌ను క్రిటికల్‌గా పరగణించి, ఎన్నికల కమీషను ఇచ్చిన ఆదేశాలు ప్రకారం కేంద్ర బలగాలు, ఇతర భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్, కేంద్ర బలగాలు, హోంగార్డును బందోబస్తు, రూట్ మొబైల్స్‌లో వినియోగిస్తున్నామన్నారు. వీరితో పాటు ఎన్‌సిసి, ఎక్స్ఆర్మీ, ఎస్.ఎస్.ఎస్., ఉద్యోగ విరమణ చేసిన యూనిఫాం ఉద్యోగుల సేవలను వాలంటీరగా వినియోగిస్తునా మన్నారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు గత మూడు మాసాలుగా పోలీస్‌శాఖ చేస్తున్న కృషి చర్యలు, సత్ఫలితాలిస్తాయన్న నమ్మకం తమకు ఉందన్నారు. ఎటువంటి ప్రలోభాలకు, భయాలకు లొంగాల్సిన అవసరం లేదని, స్వేచ్ఛగా ఓటు వేసేందుకు వచ్చిన వారికి పోలీస్‌శాఖ అండగా ఉంటుందన్న భరోసాను కల్పిస్తునా మన్నారు. ఎన్నికలను సజావుగా, శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు జరగకుండా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్, రెవెన్యూ, పోలీస్‌శాఖ సమన్వయంతో పని చేస్తుందని ఆయన అన్నారు.

**పోలింగ్ కేంద్రాలు పరిశీలన :**

అనంతరం విజయనగరం పట్టణంలోని కనపాక యూత్ హాస్టల్ లోని పోలింగ్ కేంద్రాన్ని, బాష్యం స్కూల్ దరిలో వినాయకనగర్ మున్సిపల్ హై స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను విశాఖ రేంజ్ డిఐజి శ్రీ విశాల్ గున్నీ, జిల్లా ఎస్పీ ఎం.దీపిక సందర్శించి భద్ర ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ట్రాఫిక్ డిఎస్పీ విశ్వనాద్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, స్పెషల్ బ్రాంచ్ సిఐలు కె.కె.వి. విజయనాద్, ఇ.నర్సింహమూర్తి, వన్ టౌన్ సి.ఐ వెంకటరావు, టూటౌన్ సి.ఐ కె.రామారావు, రూరల్ సి.ఐ ఎం.శ్రీనివాసరావు, డిఐజి లైజన్ ఆఫీసర్ పి.రమణమ్మ, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్కడ ఏవిధమైన అసౌర్యం కలగకూడదు : కలెక్టర్

బొబ్బిలి, మే 12, ప్రభాతవార్త

ఎన్నికల సిబ్బందికి ఎక్కడ ఏవిధమైన అసౌకర్యం కలగకూడదని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశించారు. ఆదివారం బొబ్బిలి ఎన్నిలక రిటర్నింగ్ ఆఫీసర్ సాయిశ్రీ బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో ఎన్నికల సామాగ్రి సిబ్బందికి ఎన్నికలకు కావలసిన కిట్లు అందజేశారు. వీటిని జిల్లా కలెక్టర్ పరిశీలన చేసి రిటర్నింగ్ అధికారికి తగు సూచనలు చేశారు. 2,500 మంది సిబ్బంది పాల్గొనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలో పోలింగ్‌కేంద్రాలకు నీడ,తాగునీరు మరుగుదొడ్లు విద్యుత్ దీపాలు సౌకర్యాలు కల్పించాలని అన్నారు.జిల్లాలో ఎన్నికలసామాగ్రీ డిస్ట్రిభ్యూషన్ కేంద్రాలను పరిశీలించారని బొబ్బిలి సామాగ్రి పంపిణీ చేసే తీరు కలెక్టర్ పరిశీలించారు.ఈమెకు రిటర్నింగ్ అధికారి, జెసి కార్తీక్,బొబ్బిలి రిటర్నింగ్ అధికారిసాయిశ్రీ అన్నివివరాలు వివరించారు.

శ్రీకాకుళం వార్త



# ఎస్.కోట నియోజకవర్గంలో 2,22,475 ఓటర్లు



శృంగవరపుకోట, మే 12, ప్రభాతవార్త

ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గంలో మొత్తం 2,22,475 లక్షలు మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పురుషుల ఓటర్లు 1,8,227 లక్షలు మహిళల ఓటర్లు 1,14,246 లక్షలు ఇతరు ఇద్దరు ఉన్నారు. ఇక నియోజకవర్గంలో మొత్తం 270 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాటు చేశారు. ఎస్.కోట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా పి.మురళికృష్ణ వ్యవహరిస్తున్నారు.

# ఎన్నికల నిర్వహణకు సిద్ధం



పార్వతీపురం, మే 12, ప్రభాతవార్త

సోమవారం జరగనున్న ఎన్నికల నిర్వహణకు సామాగ్రి తరలింపు పూర్తయింది. ఆదివారం ఉదయం నుంచి ఎన్నికల విధులలో ఉన్న అధికారులు, సిబ్బంది ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలకు చేరుకున్నారు. తమకు ఎక్కడ నియామకం జరిగిందో తెలుసుకుని నియామక పత్రాలు అందుకోవడం అనంతరం తమ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సామాగ్రిని స్వీకరించారు. పార్వతీపురంలో 33 సెక్టార్‌లు, పాల్గొండలో 35 సెక్టార్‌లు, కురుపాంలో 44 సెక్టార్‌లు, సాలూరులో 32 సెక్టార్‌లు ఏర్పాటు చేశారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ పార్వతీపురం, పాలకొండ, కురుపాం నియోజకవర్గ కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోను, సాలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోను పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల వద్ద ఇవీఎంల పంపిణీ ప్ర క్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఉదయం 6.30 గంటలకు ఎన్నికల పరిశీలకుల సమక్షంలో రిటర్నింగ్ అధికారులు స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ ఈవీఎంల పంపిణీ ప్రారంభించారు. ఇవిఎం పంపిణీ ప్రక్రయిను నిర్విఘ్నంగా పూర్తి చేశారు. సిబ్బంది సెక్టార్ రూపల్ వారీగా బస్సులు ఏర్పాటు చేసి బందోబస్తుతో పోలింగ్ కేంద్రాకు పంపిణీ చేశారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అరుకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్‌కుమార్ జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణ చేశారు. జాయింట్ కలెక్టర్ అరుకు పార్లమెంటు నియోజకవర్గ సహయ రిటర్నింగ్ అధికారి ఎం.ఎస.శోబిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, సాలూరు శాసన సభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.విష్ణుచరణ్, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, పాలకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్, పార్వతీపురం రెవెన్యూ డివిజనల్ అధికారి, పార్వతీపురం శాసన సభ నియోజకవర్గం రిటరినంగ్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవెన్యూ డివిజన్ అధికారి, కురుపాం శాసన సభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వి.వెంకటరమణ పర్యవేక్షణ చేసి అన్ని సజావుగా ఏర్పాటు చేశారు. సిబ్బందికి అల్పాహారం, మధ్యాహ్న భోజన ఏరాపట్లను చేశారు. పోలింగ్ కేంద్రాల్లో సైతం ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆహార, వసతి సౌకర్యాలతో సహా అనిన ఏర్పాట్లు చేశారు. సోమవారం జరగనున్న పోలింగ్ రోజు ఉదయం ఏజెంట్ల సమక్షంలో నమూనా ఓటింగ్ నిర్వహించి ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభిస్తారు. 1150 మంది పోలీసులు, ఆరు కంపెనీల కేంద్ర పోలీసు బలగాలు ఎన్నికల నిర్వహణలో బాగస్వాములు అయ్యారు.

# నేడే పోలింగ్ !

విజయనగరం, మే 12, ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లాలో సాధారణ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. సోమవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం ఆరు గంటలకు జరుగుతుంది. దీనికోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి పోలింగ్ ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఆమె గత కొన్ని రోజులుగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల శిక్షణా కార్యక్రమాలకు సైతం హాజరై, పలు అంశాలపట్ల పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. సున్నిత ప్రాంతాల్లో ఓటర్లలో స్థైర్యాన్ని నింపేందుకు అవగాహన సదస్సులు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలకు తనిఖీ చేసి, అన్ని చోట్ల కనీస మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పోలింగ్ అనంతరం ఇవిఎంలను, పోలింగ్ సామాగ్రిని తీసుకునేందుకు విజయనగంలోని జిఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయం నుంచి ఇంజనీరింగ్ కళాశాలల్లో రిసిప్షన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. పోలింగ్ అనంతరం ఆయా నియోజకవర్గాల ఇవిఎంలను ఇక్కడే స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరుస్తారు. జూన్ 4వ తేదీన ఓట్ల లేక్కింపు కూడా ఇక్కడే జరుగుతుంది. పోలింగ్ ముసిని తరువాత ఇవిఎంలు, పోలింగ్ సామాగ్రిని తీసుకుని, సిబ్బంది అంతా సోమవారం సాయంత్రం రిసెప్షన్ సెంటర్లకు చేరుకుంటారు. జిల్లాలో ప్రశాంతంగా ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి ఎస్పీ దీపిక శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నారు. 11 మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఓటర్లలో అవగాహన కల్పించారు. పూసపాటిరేగ మండలం కొత్త కొప్పెర్ల విజయనగరం పట్టణంలోని ప్లేవారివీధి, పోలింగ్ కేంద్రాలను యువత కోసం, రాజాంలోని మాదవ బజార్, బొబ్బిలి మహరాణిపేట, చీపురుపల్లిలో మెట్టపల్లి, గంట్యాడ మండలం కరకవలస, డెంకాడ మండలం పెదతాడివాడ, విజయనగరంలోని వైఎస్సార్ నగర్, కొత్తవలస మండలం చింతలపాలెం పోలింగ్ కేంద్రాలను మహిళల కోసం నెల్లిమర్ల మండల పూతికపేట, విజయనగరం కొత్త అగ్రహారంలోని బెస్ట్ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రాన్ని విభిన్న ప్రతిభావంతుల కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దారు. జిల్లా కేంద్రంలోని మహరాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని యూనిక్ కేంద్రంగా రూపొందించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించి విధంగా జిల్లాలో 1847 పోలింగ్ కేంద్రాల్లోనూ ఆరు మౌలిక సదుపాలు కల్పించారన్నారు. జిల్లాలోని 15,62,921 మంది ఓటర్లకు సరిపడా ఓటరు స్లిప్పులను ప్రచురించారు. బిఎల్‌ఒల ద్వాఅర ఇప్పటికే దాదాపు 99 శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేశారు. మిగిలిన వారికి సహకారం అందిచేందుకు ప్రతి పోలింగ్ కేంద్ర వద్ద టర్నుల్ల సహాయ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దృఢమైన ప్రజాస్వామ్యం కోసం ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలో వినియోగించుకుని తనవంతు నైతిక బాధ్యతను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర నాగలక్ష్మి విజ్ఞప్తి చేశారు. మొదటిసారిగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న యువత అంతా తప్పనిసరిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. వీడియో గ్రాపర్లను నియమించి ఈ ప్రక్రియను సాఫీగా పూర్తి చేసేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు

13-5pg-II-8exHMNWJQEK.qxd:13-5pg-II-8exHMNWJQEK.qxd 1/1/02 7:30 AM Page 1





# దేశవాళీ క్రికెట్‌లో ప్రక్షాళన

## ఇక రెండు దశలుగా రంజీ ట్రోఫీ

## సీకే నాయుడు ట్రోఫీలో టాస్ పద్ధతి రద్దు

## ప్రతిపాదనలు చేసిన వర్కింగ్ గ్రూప్

**ఢిల్లీ:** ఈ ఏడాది నుండి దేశవాళీ క్రికెట్‌లో మార్పులు చోటు చేసుకోనున్నాయి. దేశవాళీ క్రికెట్‌లో ప్రతిష్టాత్మక రంజీ సీజన్‌ను ఇక ఉండి రెండు దశలుగా నిర్వహించనుంది. ఇందులో భాగంగా సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్, జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) అధిపతి వీవీఎస్ లక్ష్మణ్, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు జీఎం అభయ్ కురువిల్లా నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్ తమ ప్రతిపాదనలను బీసీసీఐకు సమర్పించింది.

ఈ మేరకు దేశవాళీ క్రికెట్ క్యాలెండర్‌ను పునర్వ్యవస్థీకరించడం కోసం ముసాయిదా ప్రతిపాదనలను బోర్డు అపెక్స్ కౌన్సిల్‌కు పంపించారు. ఈ వర్కింగ్ గ్రూప్ ప్రతిపాదించిన సిఫారసుల మేరకు 2024-25 సీజనుకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా విడుదలకానప్పటికీ రంజీ ట్రోఫీని ఒకే సారి కాకుండా రెండు దశల్లో జరపాలని క్రికెట్ నియంత్రణ బోర్డు ప్రతిపాదించింది. అక్టోబరు రెండో వారం నుండి ముందుగా ఐదు లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. అంతేకాకుండా మ్యాచ్‌ల మధ్య నాలుగు రోజుల పాటు విరామం ఉంటుంది. గత సీజనులో మ్యాచ్ మధ్య మూడు రోజుల విరామం మాత్రమే ఉండటంతో ఆటగాళ్లకు తగినంత విశ్రాంతి లభించలేదు. ఈ పరిస్థితుల్లో మ్యాచ్‌ల మధ్య విరామం పెంచితే ప్లేయర్లు కోలుకోవడానికి, సీజన్ ఆసాంతం అత్యుత్తమ ప్రదర్శనను కొనసాగించడానికి ఆటగాళ్లకు ఇది ఉపయోగపడుతుందని భావిస్తోంది. దులీప్ ట్రోఫీతో సీజన్ మొదలవుతుందని తెలిపింది. ఆ తర్వాత ఇరానీ కప్ జరగనుంది. అనంతరం రంజీ ట్రోఫీలో భాగంగా ప్రతి జట్టు తమ తొలి ఐదు లీగ్ గేములను ఆడతాయి. అవి ముగిశాక సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే టోర్నీ ఉంటుంది. చివర్లో మళ్లీ రంజీ రెండో దశను నిర్వహించేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో నవంబరు మధ్య నుండి జనవరి ఆరంభం వరకూ సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజరే ట్రోఫీ పరిమితి ఓవర్ల మ్యాచ్‌లు జరుగుతాయి. ఇవి ముగిసిన తదుపరి రంజీ ట్రోఫీ చివరి రెండు లీగ్ రౌండ్లతో పాటు, నాకౌట్ మ్యాచ్‌లు కూడా మార్చి తొలి వారం వరకూ జరుగుతాయి. ఉత్తర భారతదేశంలో శీతాకాలంలో ప్రతికూల వాతావరణం వల్ల ఇబ్బందులు ఎదురవుతుండటం ఈ మార్పులకు ప్రధాన కారణం. ఇది ఇలా ఉండగా, సీకే నాయుడు ట్రోఫీలో ప్రయోగాత్మకంగా టాస్ పద్ధతిని ఎత్తివేయనున్నారు. దీంతో పర్యాటక జట్టుకు తమ ఇష్ట ప్రకారం బ్యాటింగ్ లేదా బౌలింగ్ తీసుకునే అవకాశం ఉంటుంది. ఇది విజయవంతం అయితే రంజీల్లోనూ ఈ విధానాన్ని అమలు చేస్తారు. ఈ సందర్భంగా బోర్డు కార్యదర్శి జై షా ఒక ప్రకటనలో ఈ ప్రతిపాదనలకు భారత్ క్రికెట్ బోర్డు అపెక్స్ కౌన్సిల్ ఆమోద ముద్ర వేయాల్సి ఉందన్నారు. సీకే నాయుడు ట్రోఫీలో టాస్‌ను ఉపయోగించకుండా పర్యాటక జట్టు అభీష్టం మేరకు మ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు ప్రతిపాదించడం జరిగిందని వెల్లడించారు.



# ఒలింపిక్స్ క్వాలిఫయర్స్‌లో సత్తా చాటిన భారత్

**ఢిల్లీ:** వరల్డ్ ఒలింపిక్స్ గేమ్స్ క్వాలిఫయర్స్ టోర్నమెంట్‌లో భారత్ తన సత్తా చాటింది. టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా భారత్ యువ మహిళా రెజ్లర్ నిషా దహియా 68 కిలోల విభాగంలో తన ప్రతిభను చాటింది. ఈ విభాగంలో ఫైనల్స్‌కు దూసుకెళ్లి భారత్‌కు పారిస్ ఒలింపిక్స్‌లో బెర్త్ అందించింది. సెమీ ఫైనల్లో నిషా 8-4తో రొమేనియాకు చెందిన అలెగ్జాండ్రా ఏంజెల్‌ను చిత్తు చేసింది. అంతకు ముందు క్వార్టర్స్‌లో నిషా 7-4తో చెక్‌కు చెందిన అడెలా హాన్‌జికోవాపై గెలిచింది. మహిళల రెజ్లింగ్‌లో భారత్‌కు ఇది ఐదో ఒలింపిక్ కోటా కావడం విశేషం. ఇప్పటికే 50 కిలోల విభాగంలో వినేశ్ ఫోగట్, 53 కిలోల విభాగంలో అంతిమ్ పంగల్, 57 కిలోల విభాగంలో అన్షు మాలిక్, 76 కిలోల విభాగంలో రితికా హుడా పారిస్ విశ్వ క్రీడలకు బెర్త్ సాధించారు. మరోపక్క వరల్డ్ క్వాలిఫయింగ్ టోర్నీకి భారత్ తరపున తొలి పురుష రెజ్లర్‌కు అవకాశం దక్కింది. వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో భాగంగా ఇస్తాంబుల్‌లో జరుగుతున్న ఫ్రీ స్టయిల్ విభాగంలో భారత్ యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ అదరగొట్టాడు. ఈ టోర్నీలో అమన్ 57 కిలోల విభాగం సెమీస్‌లో 12-2 తేడాతో ఉత్తర కొరియాకు చెందిన చోంగ్‌సంగ్ హ్యాన్‌ను ఓడించి ఫైనల్‌కు అర్హత సాధించాడు. దీంతో ఒలింపిక్స్ రెజ్లింగ్ పురుషుల కేటగిరిలో భారత్‌కు తొలి బెర్తు ఖాయమైంది. 65 కిలోల విభాగంలో సుజీత్ కల్కల్ సెమీస్‌లో 16తో మంగోలియాకు చెందిన ఒచిర్ చేతిలో ఓడాడు. దీపక్ పునియా 86 కేజీల విభాగంలోను, సమిత్ మాలిక్ 125 కేజీల విభాగంలో తొలి రౌండ్‌లోనే ఓడిపోయి ఇంటిముఖం పట్టారు. ఇక జైదీప్ అహ్లావత్ 74 కిలోల విభాగంలో క్వార్టర్స్‌లో పరాభవం పాలయ్యాడు.

# రాజస్థాన్‌పై చెన్నై కింగ్స్ ఘన విజయం


## స్వల్ప లక్ష్యాన్ని 18.2 ఓవర్లలో ఛేదించిన కింగ్స్



**ఢిల్లీ:** ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే గెలవక తప్పని పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ పంజా విసిరింది. లో స్కోర్ మ్యాచ్‌లో టేబుల్ టాపర్ రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తుగా ఓడించింది. రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 141 పరుగుల లక్ష్యాన్ని 5 వికెట్ల తేడాతో 18.2 ఓవర్లలో 145 పరుగులు చేసి విజయం సాధించింది. ఓవైపు వికెట్లు పడుతున్నా రుతురాజ్ గైక్వాడ్ 41 బంతుల్లో 42 పరుగులు, ఒక ఫోరు, 2 సిక్స్‌లతో నాటౌట్‌గా కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. కీలక ఆటగాళ్లు విఫలమైనా డారిల్ మిచెల్ 13 బంతుల్లో 22 పరుగులు, 4 ఫోర్లు, రచిన్ రవీంద్ర 18 బంతుల్లో 27 పరుగులు, ఒక ఫోర్లు, 2 సిక్స్‌ల మెరుపులతో చెన్నై 5 వికెట్ల తేడాతో గెలిచి 14 పాయింట్లు సాధించింది. ఇక శివం దూబే 11 బంతుల్లో 18 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్, రవీంద్ర జడేజా 6 బంతుల్లో 5 పరుగులు, సమీర్ రిజ్వీ 8 బంతుల్లో 15 పరుగులు, 3 ఫోర్లు, మోయిన్ అలీ 13 బంతుల్లో 10 పరుగులతో తలా ఓ చేయి వేసి జట్టును విజయ తీరాలకు చేర్చారు. ఇక బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న రాజస్థాన్ రాయల్స్‌ను ఓ అన్ క్యాప్‌డ్ ప్లేయర్ వణికించాడు. ఢిల్లీ పేసర్ సిమర్‌జిత్ సింగ్ తన సత్తా ఏంటో చూపెట్టాడు. యశస్వి, బట్లర్, శాంసన్ ఇలా ముగ్గురు టాపార్డర్ బ్యాటర్లను ఔట్ చేసి రాజస్థాన్ రాయల్స్‌ను చావు దెబ్బ కొట్టాడు దీంతో రాజస్థాన్ రాయల్స్ 141 పరుగుల తక్కువ స్కోరుకే పరిమితమైంది. రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్లలో పరాగ్ 47 పరుగలతో నాటౌట్‌గా ఒక్కడే పర్వాలేదనిపించాడు. చెన్నై చెపాక్ వేదికగా ఆదివారం టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. సంజు 19 బంతుల్లో 15 పరుగులతో స్కోరు బోర్డును నడిపించాడు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ 21 బంతుల్లో 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టగా, జోస్ బట్లర్ 25 బంతుల్లో 21 పరుగులు, రెండు ఫోర్లతో ఇన్నింగ్స్‌ను నెమ్మదిగా ఆరంభించారు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో వేగంగా పరుగులు రాబట్టలేకపోయారు. పవర్ ప్లేలో రాజస్థాన్ రాయల్స్ 42 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం బాల్ చేతికందుకున్న సిమర్‌జిత్ వరుస ఓవర్లలో యశస్వి జైస్వాల్, జోస్ బట్లర్‌ను పెవిలియన్ చేర్చాడు. దీంతో 100 లోపే మూడు వికెట్లు కోల్పోయింది. అనంతరం క్రీజులోకి వచ్చిన రియన్ పరాగ్ 35 బంతుల్లోన 47 పరుగులు, ఒక ఫోరు, 3 సిక్స్‌లతో నాటౌట్‌గా ఉండగా, ధ్రువ్ జురెల్ 18 బంతుల్లో 28 పరుగులు, ఒక ఫోరు, రెండు సిక్స్‌లతో అద్భుతంగా పోరాడారు. దాంతో నిర్ణీ ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 141 పరుగులు కొట్టిన సంజూ సేన చెన్నై సూపర్ కింగ్స్‌కు ఒక మోస్తరు లక్ష్యాన్ని నిర్ధేశించింది.

## మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసు:

# బ్రిజ్‌భూషణ్‌కు ఎదురుదెబ్బ!




**ఢిల్లీ:** మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసులో భారత్ రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్‌కు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. అతడిపై మహిళా రెజ్లర్ల లైకింగ్ వేధింపులకు సంబంధించి నేరాభియోగాలు నమోదు చేయాలని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు పోలీసులను ఆదేశించింది. అందుకు తగినన్ని సాక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. సెక్షన్ 354 (మహిళల నిరాడంబరతకు భంగం కలిగించడం), సెక్షన్ 354 ఎ (లైంగిక వేధింపులు), సెక్షన్ 506 (నేరపూరిత బెదిరింపు) కింద అభియోగాలను నమోదు చేయాలని కోర్టు సూచించింది. అలాగే భారత్ రెజ్లింగ్ సమాఖ్య మాజీ సహాయ కార్యదర్శి వినోద్ టోమర్‌పైనా అభియోగాలు నమోదు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది. కాగా రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాల నేపథ్యంలో మాజీ ఎంపి కూడా అయిన బ్రిజ్ భూషణ్‌పై త్వరలో విచారణ ప్రారంభం కానుంది. బ్రిజ్ భూషణ్ వేధింపులకు వ్యతిరేకంగా స్టార్ రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, బజరంగ్ పూనియాతో సహా పలువురు ఏడాది పాటు ఢిల్లీలో ఆందోళనలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కాగా రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలపై సాక్షి మాలిక్, బజరంగ్ స్పందిస్తూ ఇది మహిళా రెజ్లర్ల విజయమన్నారు. ఈ దేశ కుమార్తెలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కోర్టు నిర్ణయం వారికి ఊరట నిస్తుందని అభివర్ణించారు. మహిళా రెజ్లర్లను ట్రోల్ చేసినందుకు సిద్ధపడాలని, సత్యమేవ జయతే అని వ్యాఖ్యానించారు.

# ఆర్థిక లోపాలకూ ట్రీట్‌మెంట్ ఉంది..

## ఒకేసారి మీ క్రెడిట్ స్కోర్ పెరిగే ఏకైక మార్గం..

**న్యూఢిల్లీ, మే 12:** వ్యాపారంలో రాణించడానికి స్థిరాస్తిని కొనుగోలు చేయడానికి మనం సాధారణంగా రుణాలపై ఆధారపడతాం. ఆ రుణాలను పెట్టుబడిగా మార్చి జీవితంలో ముందుకు సాగుతాం. ముఖ్యంగా వివిధ బ్యాంకులను సంప్రదించి, వాటి వడ్డీరేట్లను పరిశీలించి రుణాలు తీసుకుంటాం. మీ దగ్గర ఉన్న అన్ని పత్రాలతో పాటు సిబిల్ స్కోర్ కూడా ఉండాలి. ఇది మీ ఆర్థిక క్రమశిక్షణను సూచిస్తుంది. మీరు రుణాన్ని తిరిగి సక్రమంగా చెల్లించగలిగే స్థాయిని తెలియ చేస్తుంది. గతంలో తీసుకున్న రుణాలను, ఇతర ఆర్థిక సంబంధ వ్యవహారాలను చక్కగా చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ బాగుంటుంది. లేకపోతే తక్కువగా ఉంటుం




ది. స్కోర్ తక్కువగా ఉంటే మీకు రుణాలు మంజూరు కావు. కాబట్టి దానిని పెంచుకునేందుకు ప్రయత్నించాలి. కొందరికి ఆర్థిక చెల్లింపుల విషయాలపై సరైన అవగాహన ఉండదు. సిబిల్ స్కోర్‌ను పెంచుకోవడానికి చాలా ఇబ్బందిపడతారు. అలాంటి వారికి క్రెడిట్ కౌన్సెలింగ్ చాలా ఉపయోగంగా ఉంటుంది. క్రెడిట్ కౌన్సెలింగ్ అనేక సెషన్ల లో ఉంటుంది. దీని ద్వారా మీరు ఆర్థిక నిర్వహణ, బడ్జెట్‌ను రూపొందించడం, రుణాన్ని తిరిగి చెల్లించడం తదితర వాటికి సంబంధించి సలహాలు పొందుతారు. వాటిని ఆచరణలో పెడితే ఆర్థిక క్రమశిక్షణ ఏర్పడి, మీ క్రెడిట్ స్కోర్ కూడా పెరిగే అవకాశం ఉంటుంది. ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచుకోవడానికి ఆసక్తి ఉన్న రుణగ్రహీతలకు క్రెడిట్ కౌన్సెలింగ్ చాలా ఉపయోగపడుతుంది. అందుకు ఉత్తమమైన క్రెడిట్ కౌన్సెలింగ్ ఏజెన్సీని ఎంచుకోవడంతోపాటు వారు ఇచ్చేసలహాలు, సూచనలు జాగ్రత్తగా పాటిం చడం చాలా ముఖ్యం. క్రెడిట్ కౌన్సెలింగ్ ఏజెన్సీ మిమ్మల్ని డెట్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌లో నమోదు కావాలని కోరే అవకాశం ఉంటుంది. దాని ప్రకారం మీరు క్రెడిట్ కౌన్సెలింగ్ ఏజెన్సీకి నెలవారీ చెల్లింపులు చేస్తారు. అంగీకరించిన ప్లాన్ ప్రకారం ఏజెన్సీ మీ రుణదాతలకు నిధులను పంపిణీ చేస్తుంది. డిఎంపిలో నమోదవ్వడం వల్ల మీ క్రెడిట్ స్కోర్‌పై కొద్దిగా ప్రతికూల ప్రభావం చూపవచ్చు. కానీ డిఎంపి ద్వారా స్థిరమైన చెల్లింపులు జరిగి తే మీ క్రెడిట్ స్కోర్ క్రమంగా మెరుగుపడుతుంది. క్రెడిట్ కౌన్సెలింగ్ వివిధ సెషన్ల లో ఉంటుంది. మీకు ఆర్థిక నిర్వహణ, బడ్జెట్ రూపొందించడం,రుణాన్ని తిరిగి చెల్లించడం తదితర వాటిపై సూచనలు అందిస్తారు. మీరు బడ్జెట్ ఎలా ప్లాన్ చేసుకోవాలో, సకాలంలో చెల్లింపులను ఎలా చేయాలో నేర్చుకుంటే, అది మీ క్రెడిట్‌యోగ్యతను మంచిగా ప్రభావితం చేస్తుంది. మీరు క్రెడిట్ కౌన్సెలింగ్‌కు వెళ్లినప్పుడు ఏజెన్సీ మీ క్రెడిట్ నివేదికను సమీక్షించవచ్చు. దీనినే సాఫ్ట్ ఎంక్వైరీ అని కూడా పిలుస్తారు. సాధారణంగా మీ క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేయదు. అయితే మీరు రుణ నిర్వహణ ప్రణాళిక, క్రెడిట్ కౌన్సెలర్ సిఫార్సు చేసిన ఇతర ఆర్థిక ఉత్పత్తుల కోసం దరఖాస్తు చేస్తే కొంచెం హార్డ్ ఎంక్వైరీలకు దారి తీయవచ్చు. అప్పుడు మీ క్రెడిట్ స్కోర్‌పై స్వల్ప, తాత్కాలిక ప్రభావం పడుతుంది. మీ క్రెడిట్ రిపోర్ట్‌లో ఆలస్యమైనచెల్లింపులు, సేకరణఖాతాల వంటి ప్రతికూల అంశాలను పరిష్కరించడంలో కౌన్సెలింగ్ మీకు సహాయపడుతుంది. ప్రతికూల సమాచారాన్ని తీసివేయడానికి, రుణదాతలతో వివాదాస్పద లోపాలు,చర్చలు చేయడానికి దారి చూపుతుంది.

# ఇన్విట్ లాట్ సైజ్‌ను తగ్గించేందుకు సిద్ధమైన సెబి!

**ముంబై, మే 12:** రిట్, ఇన్విట్ వంటి ఎంపికలలో పెట్టుబడి అవకాశాల కోసం చూస్తున్న పెట్టుబడిదారులు త్వరలో కొన్ని శుభవార్తలను అందుకోవచ్చు. ఈ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లలో పెట్టుబడిని సులభతరం చేయడానికి, లిక్విడిటీని ప్రోత్సహించడానికి నిబంధనలలో కొన్ని మార్పులు తీసుకురావడానికి సెబి సిద్ధమైంది. సెబి ముఖ్యమైన ప్రతిపాదన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ అంటే ఇన్విట్. ప్రైవేట్‌గా ఉంచిన ఇన్విట్ లాట్ పరిమాణాన్ని రూ.25 లక్షలకు తగ్గించాలని రెగ్యులేటర్ ప్రతిపాదించింది. ప్రస్తుతం అటువంటి ఇన్విట్ పరిమాణం రూ.కోటిగా ఉంది. లాట్ పరిమాణం తగ్గినట్లయితే ప్రైవేట్ ఇన్విట్‌లో పెట్టుబడిదారుల పరిధి పెరుగుతుంది. ఇది చివరికి లిక్విడిటీనిపెంచడంలో సహాయకరంగా ఉంటుంది. లాట్ పరిమాణాన్ని తగ్గించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని సెబి అభిప్రాయపడింది. దీంతో ఎక్కువ మంది పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడానికి అవకాశం పొందుతారు. ఇది పెట్టుబడిదారులకు మెరుగైన రిస్క్ మేనేజ్‌మెంట్‌లో సహాయపడే అవకాశం ఉంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ అంటే ఇన్విట్, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ అంటే రిట్ స్టాక్స్ లాంటివి. వారి ఇష్యూని తీసుకురావడం ద్వారా పబ్లిక్ ఇన్వెస్టర్ల నుంచి డబ్బుసేకరిస్తారు. వారి యూనిట్లు స్టాక్స్ లాగా వర్తకం అవుతాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంబంధిత ప్రాజెక్ట్‌లలో పెట్టుబడి పెట్టే ట్రస్టులను ఇన్విట్‌లు అంటారు. అయితే రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టే ట్రస్టులను రిట్స్ అంటారు. ఈ ఎంపికలలో పెట్టుబడిని సులభతరం చేయడానికి అనేక మార్పులను ప్రతిపాదిస్తూ సెబి ఒక కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేసింది. దీనిపై ప్రజలు మే 30, 2024 వరకు ప్రతిపాదనలపై తమ అభిప్రాయాలను తెలియ చేయవచ్చు. పరిమాణాన్ని తగ్గించడం ద్వారా కనీస అవసరమైన పెట్టుబడి మొత్తం తగ్గుతుంది. ఇది కొత్త పెట్టుబడి దారులకు అవకాశాలను మెరుగు పరుస్తుందని సెబి అభిప్రాయపడింది.



# వాణిజ్యం

# 50% రిటైల్ సంస్థలు ఫ్రెషర్స్‌పై ఫోకస్

**ముంబై, మే 12:** దేశంలో 50శాతానికి పైగా రిటైల్ సంస్థలు ఈ యేడాది గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఫ్రెషర్లను నియమించుకోవడానికి ఆసక్తి కలిగి ఉన్నాయని ఒక నివేదిక వెల్లడిం చింది. అలాగే ప్రతి ఐదుగురిలో ఇద్దరు అను భవజ్ఞులైన నిపుణులను రిక్రూట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాయని పేర్కొంది. 2023లో రిటైల్ పరిశ్రమ కొత్త ఉద్యోగ దరఖాస్తుల్లో 8శాతం గణనీయమైన పెరుగుదలను చవిచూసింది. డిమాండ్ దాదాపు 18శాతం పెరిగింది. ఈ రంగంలో ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉండడం వల్ల దరఖాస్తులు క్రమంగా పెరుగుతున్నాయని నివేదిక తెలిపింది. ముఖ్యంగా 86.86 శాతం మంది దరఖాస్తుదారులు 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు. రిటైల్‌లో కెరీర్‌ల పట్ల యువతలో బలమైన ఆసక్తి ఉందని ఈ లెక్కలను చూస్తే అర్థం అవుతుందని నివేదిక పేర్కొంది. దేశంలోని టైర్-1నగరాలు ఉద్యోగార్థులకు కేంద్రాలుగా ఉద్భవించాయి. మొత్తందరఖాస్తుదారుల్లో ఈ నగరాల వాటా 58.49శాతంగా ఉంది. తర్వాత టైర్-2, టైర్-3 పట్టణాలున్నాయి. రిటైల్‌లో ఎక్కువ ఉద్యోగాలు ఫ్రంట్‌లైన్ సేల్స్ లేదా కస్టమర్ సపోర్ట్ విభాగాల్లో ఉన్నాయి. ఈ ఉద్యోగాల్లో చేరడం ద్వారా తర్వాత సాధారణ వ్యాపార కార్యకలాపాల పర్యవేక్షణ వంటి పెద్ద స్థాయి వైపు వెళ్లడానికి అవకాశం ఉంటుందని కూడా ఆ నివేదిక అభిప్రాయపడింది. రిటైల్, ఇ-కామర్స్ రంగాలలో వృద్ధి, సామర్థ్యాన్ని పెంచడంలో టెక్ అడాప్షన్ కీలకమైన అంశంగా ఉద్భవించింది. అధికవృద్ధితో ఉన్న వ్యాపారాలు అధిక స్థాయి సాంకేతికత




ను స్వీకరిస్తున్నాయని, ఖర్చులను తగ్గించడంలో, జాబితాను నిర్వహించడంలో, వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడంలో కొత్త సాంకేతికతను రిటైల్ సంస్థలు అందిపుచ్చుకున్నాయని నివేదిక పేర్కొంది.


# దేశీయ బొమ్మల ఎగుమతుల్లో మందగమనం

**న్యూఢిల్లీ, మే 12:** దేశీయ బొమ్మల పరిశ్రమ ఒకప్పుడు చైనా బొమ్మలతో నిండిపోయేవి. అయితే స్థానిక బొమ్మల తయారీ ప్రోత్సాహానికి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో పరిశ్రమ క్రమంగా వృద్ధి చెందుతోంది. అయితే తాజా నివేదిక ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత బొమ్మల ఎగుమతులు స్వల్పంగా తగ్గాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో 153.89 మిలియన్ డాలర్లనుంచి 2023-24లో 152.34 మిలియన్ డాలర్లకు స్వల్పంగా తగ్గాయి. పరిశ్రమలో తప్పనిసరి నాణ్యతా నియంత్రణ ఉత్తర్వులు అమల్లోకి వచ్చినప్పటికీ భారత బొమ్మల పరిశ్రమ పెద్దగా ప్రయోజనం పొందలేదని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) అభిప్రాయపడింది. ప్రధానంగా స్థానిక పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు, భద్రతను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికీ దేశీయ ఎగుమతులు భారీ స్థాయిలో పెంచలేకపోయాయని పేర్కొంది. ఇదే సమయంలో దిగుమతులు 2022-23లో 62.37 మిలియన్ డాలర్ల నుంచి 2023-24లో 64.92 మిలియన్ డాలర్లకు పెరిగాయి. భారత్ చైనా నుంచి వచ్చే నాసిరకం దిగుమతులను నియంత్రించగలిగినప్పటికీ దేశం నుంచి ఎక్కువ ఎగుమతులను సాధించలేకపోయిందని వ్యవస్థాపకుడు తెలిపారు. ముఖ్యంగా చైనా నుంచి వచ్చే నాసిరకం బొమ్మల దిగుమతులను అరికట్టేందుకు, దేశీయ పరిశ్రమ బలోపేతానికి ప్రభుత్వం 2020లో కీలక చర్యలు తీసుకుంది. అయితే పరిశ్రమ అభివృద్ధికి మరింత సమగ్రమైన విధానం అమలు చేయాల్సి ఉందని పేర్కొన్నారు.



# ఐటి పోర్టల్‌లో కొత్త ఇ-ప్రొసీడింగ్స్..

**న్యూఢిల్లీ, మే 12:** ఆదాయ పన్నువిభాగం నుంచి పన్ను చెల్లింపుదారులకు అప్పుడప్పుడు నోటీసులు అందుతుంటాయి. ఐటి పత్రాల్లో సమస్య ఉందనో, బకాయిలు చెల్లించాలనో నోటీసులు అందుతుంటాయి. కొన్నిసార్లు ఇలాంటి నోటీసులకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. కొన్నిసార్లు ఐటి శాఖ నుంచి సమాచారం కూడా అందుతుంటుంది. తాజాగా ఈ నోటీసులకు సంబంధించి ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో ఆదాయపు పన్ను శాఖ కొత్త సదుపాయం తీసుకొచ్చింది. ఆ శాఖ పంపే నోటీసులు, లెటర్లు, ఇంటిమేషన్లు అన్నింటినీ ఒకేచోట చూసుకునేలా, ఇ-ప్రొసీడింగ్స్ అనే ట్యాబ్‌ను తీసుకొచ్చింది. ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో రిజిస్టరయిన యూజర్లు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఆదాయపు పన్ను శాఖ అధికారులు కానీ, అసెసింగ్ ఆఫీసర్లు గానీ పంపించిన నోటీసులు, సమాచారం ఇందులో కనిపిస్తుంది. సాధారణంగా ఐటి రిటర్నుల్లో తప్పుడు సమాచారం ఇచ్చినట్లు గుర్తిస్తే సెక్షన్ 139 (9) సెక్షన్ కింద నోటీసు జారీ చేస్తారు. క్రితం యేడాది పన్ను చెల్లింపు డిమాండ్‌లు ఏమైనా బకాయి ఉంటే సెక్షన్ 245 కింద నోటీసులు ఇస్తారు. వీటితో పాటు సెక్షన్ 143(1), సెక్షన్ 154 కింద ఏవైనా నోటీసులు అందినా ఇ-ప్రొసీడింగ్స్ ట్యాబ్‌లో కనిపిస్తాయి. ఈ నోటీసులను చూడాలంటే తొలుత ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో లాగిన్ అవ్వాలి. డ్యాష్‌బోర్డులో పెండింగ్ సెక్షన్‌లోకి వెళ్లి అందులో ఇ-ప్రొసీడింగ్స్ అనే ఆప్షన్ ఎంచుకోవాలి. ఒకవేళ ఎలాంటి ఇ-ప్రొసీడింగ్స్ లేకపోతే పేజీ ఖాళీగా కనిపిస్తుంది. ఒకవేళ ఏమైనా ఉంటే పెండింగ్ ఉంటే లిస్ట్‌లో కనిపిస్తుంది. అందులో మీరు దేనికి రెస్పాండ్ కావాలో దాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది.




# 1.2 ఎకరాలు కొనుగోలు చేసిన దమానీ!

**ముంబై, మే 12:** దేశంలోని ప్రముఖ రిటైల్ చైన్ స్టోర్లను దమానీ కంపెనీ అవెన్యూ సూపర్ మార్ట్స్ లిమిటెడ్ డీమార్ట్ పేరుతో నిర్వహిస్తున్న విషయం విదితమే. అయితే ఈ కంపెనీ తాజాగా దేశ ఆర్థిక రాజధాని ముంబై యూనిట్‌ను కొనుగోలు చేసింది. సుమారు 1.2ఎకరాల విస్తీర్ణంలోని ఈప్లాట్ ముంబైలోని చండీవాలిలోఉంది. ఇండస్ట్రియల్‌ఏరియా కింద వచ్చే దీనికి దమానీ ఏకంగా రూ.117కోట్లు వెచ్చించి కొనుగోలు చేశారు. రానున్న కాలంలో ఇక్కడ రిటైల్ షాపింగ్ సెంటర్ లేదా కమర్షియల్ బిల్డింగ్ నిర్మించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. రియల్ ఎస్టేట్ డేటా విశ్లేషణ ప్లాట్‌ఫామ్ నివేదికప్రకారం అవెన్యూసూపర్ మార్ట్స్ లిమిటెడ్ కంపెనీ దీనికోసం మే 6న ఒప్పందంపై సంతకం చేసిందని వెల్లడైంది. ఈ డీల్ కోసం దమానీ స్టాంప్‌డ్యూటీ రూపంలో రూ.7.03 కోట్లు చెల్లించారు. అయితే దీనిపై ఇప్పటి వరకు అటు కంపెనీ నుంచి కాగా ఇటు బిలియనీర్ వ్యాపారవేత్త, ఇన్వెస్టర్ రాధాకిషన్ దమానీ నుంచి కానీ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.